ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 26.12.2025 | సంపుటి :12 | సంచిక : 157 | పేజీలు :12 | వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




## క్రీస్తు బోధనలు శాంతి, సామరస్యానికి ప్రతీకలు

### క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ (జనంసాక్షి):** దిల్లీలోని కెథెడ్రల్ చర్చ్ ఆఫ్ రిడెంప్షన్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు ఈ సందర్భంగా కొందరు క్రైస్తవులతో కలిసి ఆయన ప్రార్థనలు చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలను మోదీ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. దీనికి ముందు ఆయన ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు బోధనలు సమాజంలో సామరస్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఇక, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు సందేశం బలమైన సమాజాన్ని నిర్మిస్తోందన్నారు. యేసుక్రీస్తు బోధనలు శాశ్వత శాంతిని నెలకొల్పడంతో పాటు మానవుల మధ్య బంధాలను బలోపేతం చేస్తాయన్నారు.

## 12 జోన్లు.. 60 సర్కిళ్లు

### జీహెచ్ఎంసీపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



**హైదరాబాద్(జనంసాక్షి):** జీహెచ్ఎంసీపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీ పరిధిని ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరించడంతో పాటు, జోన్లు సర్కిల్స్ సంఖ్యను పెంచుతూ అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇప్పటి వరకు ఉన్న 6 జోన్లను 12కు పెంచుతూ, మిగతా 2లో..

## ఒడిషాలో ఎన్‌కౌంటర్





గణేశ్ ఉయికే (ఫైల్)

ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు

### మృతుల్లో కేంద్రకమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణేశ్ ఉయికే




- ఆయనతోపాటు మరో ముగ్గురు మావోయిస్టులు మృతి
- హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామం

**భువనేశ్వర్,చండూరు (జనంసాక్షి):** ఒడిశాలోని కందమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పు లు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణేశ్ ఉయికే ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆయనపై రూ. 1.10 కోట్ల రివార్డు కూడా ఉందని తెలిపారు.హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం మిగతా 2లో..

### ఇది చారిత్రాత్మక విజయం

మార్చి 31 నాటికి నక్సలిజం అంతం చేస్తాం

ఎన్ కౌంటర్‌పై స్పందించిన అమిత్‌షా



2లో..

## బతుకులు బుగ్గిపాలు





### కర్నాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

### టూరిస్ట్ బస్సును ఢీకొన్న డీజిల్ ట్యాంకర్

### మంటలు చెలరేగడంతో 17 మంది ప్రయాణికులు సజీవ దహనం

- క్షతగాత్రులకు పలు ఆస్పత్రుల్లో చికిత్స
- రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ సంతాపం

**బెంగళూరు(జనంసాక్షి):** కర్నాటకలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీ కొట్టడంతో బస్సులలో మంటలు చెలరేగి 17 మంది సజీవ దహనమయ్యారు. మరో మరో 13 మంది గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన చిత్రదుర్గ జిల్లా జవరగుండనహళ్లి శివారులో తెల్లవారు 3 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. బెంగళూరు నుంచి గోకర్ణం వెళ్తున్న బస్సును లారీ ఢీ కొట్టింది. లారీ డ్రైవర్ సహా 17 మంది మృత్యువాత పడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 29 మంది ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. బెంగళూరు నుంచి గోకర్ణ వెళ్తున్న సీబర్డ్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును కంటెయినర్ మిగతా 2లో..

### తృటిలో తప్పిన మరో పెను ప్రమాదం

ప్రమాద బస్సును స్వల్పంగా ఢీకొని పక్కకు జరిగిన స్కూల్ బస్సు

ప్రాణాపాయం నుంచి బయటపడ్డ విద్యార్థులు

2లో..

### బోల్తాపడ్డ స్కూల్ బస్సు

స్వల్ప గాయాలతో బయటపడ్డ విద్యార్థులు

మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ వద్ద ఘటన

విహారయాత్రకు వెళ్తుతుండగా ప్రమాదం

2లో..

### మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

ఘటనలో నలుగురు మహిళల మృతి

మృతులు కాగజ్‌నగర్ వాసులుగా గుర్తింపు

## సీఎం భాష మార్చుకోవాలి

### రేవంత్ వాఖ్యలపై జగదీష్ రెడ్డి మండిపాటు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక బూతులు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.



12లో..

## కేసీఆర్‌కు తగ్గ భాషే వాడుతున్నారు

- తిట్ల పురాణం మొదలుపెట్టిందే కేసీఆర్
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్



**హైదరాబాద్(జనంసాక్షి):** బీఆర్ఎస్ నేత హరీష్ రావుకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. గురువారం చామల మీడియాతో మాట్లాడుతూ.. దయ్యాలు వేదాలు వల్లించినట్లు హరీష్ రావు వ్యవహార శైలి ఉందని విమర్శించారు. నీతులు ఎదుటి వారికి మాకు కాదు అన్నట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ తిట్ల పురాణం, బూతులు ఒకసారి చూడాలని హరీష్ రావుకు సూచించారు. ఉద్యమం సమయంలో నోటికి వచ్చిట్లు కేసీఆర్ మాట్లాడారు. రాజకీయాల్లో తిట్ల పురాణం మొదలుపెట్టిందే కేసీఆర్.. కేసీఆర్ రాజకీయంగా మాట్లాడితే రేవంత్ రెడ్డి రాజకీయాలు మాట్లాడతారు.. కేసీఆర్ తిట్ల పురాణం మాట్లాడితే రేవంత్ రెడ్డి మీకంటే మిగతా 2లో..

## అర్హులైన పేదలందరికీ త్వరలో ఇందిరమ్మ ఇళ్లు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్(జనంసాక్షి):** పేదోడి సొంతింటి కల త్వరలో నెరవేరబోతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీనగర్ చర్చి, తిలక్ నగర్ చర్చి, మేళ్లచెరువు రోడ్ లో చర్చి, గోవిందపురం చర్చి, సాయిబాబా థియేటర్ వెనకవైపునున్న చర్చి, మిర్యాలగూడ రోడ్డు చర్చి, దద్దనాల చెరువు కాలనీ చర్చి, శ్రీలక్ష్మి నరసింహ పంక్షన్ హాల్ లలో నిర్వహించిన ప్రార్థనలో మంత్రి ఉత్తమ్ పాల్గొని కేకే కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా దైవ సన్నిధిలో మిమ్మల్ని కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రేమ, త్యాగం, మానవత్వానికి ప్రతీక అయిన క్రిస్ మస్ పండుగ మీ జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యలతో వెలుగులు నింపాలని ఏసు క్రీస్తును కోరుకుంటునట్లు ప్రజలందరికీ హృదయపూర్వక క్రిస్ మస్ శుభాకాంక్షలు తెలిపారు.హుజూర్ నగర్ పట్టణంలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు త్వరలో నిర్మాణం పూర్తవుతాయని, త్వరలో అధికారులు దరఖాస్తులు స్వీకరించి, పరిశీలించి అర్హుల జాబితా తయారు చేస్తారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిబంధనల మేరకే సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు కేటాయింపు జరుగుతుందని అర్హులైన పేదలందరకి ఇల్లులు మంజూరు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇల్లులు ఇంటి స్థలం ఉన్న వారికి మాత్రమే కేటాయించడం జరుగుతుంది కానీ సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు ఇంటి స్థలం ఉన్న, లేకపోయినా అర్హులైన అందరికీ మంజూరు చేస్తామన్నారు. రామస్వామి మిగతా 2లో..

## టీజీపీఎస్సీ సెక్రటరీగా కలెక్టర్ హరిత



- జయేష్ రంజన్‌కు స్పెషల్ చీఫ్ సెక్రటరీ
- అదనంగా మెట్రోపాలిటన్ ఏరియా & అర్బన్ డెవలప్‌మెంట్ బాధ్యతలు
- పరిపాలనలో కీలక మార్పులు చేసిన పభుత్వం

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం పరిపాలనలో కీలక మార్పులు చేసింది. ఐఏఎస్ అధికారుల బదిలీలు, కొత్త నియామకాలు, అలాగే జీఎహెచ్ఎంసీ జోనల్ కమిషనర్లను నియమిస్తూ నోటిఫికేషన్ విడుదలైంది. గురువారం ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో జయేష్ రంజన్‌ను స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమిస్తూ, మెట్రోపాలిటన్ ఏరియా & అర్బన్ డెవలప్‌మెంట్ బాధ్యతలు అప్పగించారు. ఆయనకు యూత్ అడ్వాన్స్‌మెంట్, టూరిజం అండ్ కల్చర్, స్పోర్ట్స్, అలాగే ఆర్కియాలజీ డైరెక్టర్ పదవుల అదనపు బాధ్యతలు కొనసాగుతాయి. అదే సమయంలో, జీహెచ్ఎంసీ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన జోన్లకు కమిషనర్లను నియమించారు. సిరిలింగంపల్లి, మిగతా 2లో..

## టీజీఎస్ఆర్‌టీసీ తీపికబురు

### సంస్థలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిరుద్యోగులకు తీపి కబురు అందించింది. సంస్థలో ఖాళీగా ఉన్న 198 సూపర్ వైజర్ ట్రైనీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో భాగంగా 84 ట్రాఫిక్ సూపర్ వైజర్ ట్రైనీ పోస్టులను, 114 మెకానికల్ సూపర్ వైజర్ ట్రైనీ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ నియామక ప్రక్రియ బాధ్యతను తెలంగాణ రాష్ట్ర పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు తీసుకుంది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఈ నెల (డిసెంబరు) 30వ తేదీ నుంచి 2026 జనవరి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించే ముందు అధికారిక వెబ్‌సైట్ లో అర్హతలు, వయోపరిమితి, ఇతర నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులు సూచించారు. జీతభత్యాల మిగతా 2లో..

## బీజేపీ ప్రాజెక్టుల బాట

- నీటి ప్రాజెక్టులపై అధ్యయనం కోసం ప్రత్యేక కమిటీ
- ప్రాజెక్టులను సందర్శించనున్న కమిటీ సభ్యులు
- అసెంబ్లీలో నీటి కేటాయింపులపై చర్చకు సిద్ధమని ప్రకటన

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ బీజేపీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో నీటి ప్రాజెక్టులపై అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక కమిటీ వేసి ప్రాజెక్టులను సందర్శించనున్నారు టీబీజేపీ నేతలు.



తెలంగాణ అసెంబ్లీలో నీటి కేటాయింపులపై చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కేంద్ర ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై కమలం పార్టీ నేతలు షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారని కాషాయ పార్టీ నేతలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటీపీ రాజాకీయాలు తెలంగాణలో చెల్లదంటూ స్పష్టం చేశారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వంపై మిగతా 2లో..

## జనగణన తొలి విడతకు రంగం సిద్ధం




### 2026 ఏప్రిల్ నుంచి దేశంలోని ఇళ్ల వివరాల సేకరణ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** తొలి విడత జనగణనపై కేంద్రం ఫోకస్- 'గృహాల లిస్టింగ్, గణన'పై ముగిసిన ప్రీ-టెస్ట్- రాష్ట్రాలు, జిల్లాల స్థాయిలో సమీక్షలు- ఫీడ్‌బ్యాక్ ఆధారంగా 'రిజిస్ట్రార్ జనరల్' కార్యాచరణ ప్రణాళిక దేశంలోనే తొలిసారిగా డిజిటల్‌గా జరగనున్న జనగణన- 2027కు రంగం సిద్ధమైంది. జనాభా లెక్కింపునకు సంబంధించిన ప్రీ- టెస్ట్ ప్రక్రియ ముగిసింది. జనగణన తొలి విడతలో భాగంగా 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు దేశంలోని ఇళ్ల వివరాలను సేకరించనున్నారు. దీన్నే 'గృహాల లిస్టింగ్, గణన' ప్రక్రియ అంటారు. యావత్ దేశంలోని ఇళ్ల వివరాలను ఎలా సేకరించాలి ? ఇందుకోసం ఏ విధమైన మార్గదర్శకాలను అనుసరించాలి? మానవ వనరులను ఎలా మోహరించాలి? అనే దానిపై ప్రీ- టెస్ట్‌లో ముమ్మర కసరత్తు చేశారు. పారదర్శకంగా ఇళ్ల వివరాల సేకరణకు అనుసరించాల్సిన మార్గాలపై అన్ని రాష్ట్రాలు, జిల్లాలు, ఉప జిల్లాల స్థాయిలోని అధికార వర్గాలతో లోతుగా చర్చించారు. ఇళ్ల సమాచారాన్ని సేకరించడానికి మిగతా 2లో..



## బంగ్లాదేశ్ కోసం నా దగ్గర కొత్తప్లాన్

### తారిక్ రహమాన్ తొలి ప్రసంగం

**ఢాకా(జనంసాక్షి):** బంగ్లాదేశ్‌లో కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. హింస, నిరసనలతో అస్థిరంగా మారిన ఆ దేశానికి 17 ఏళ్ల తర్వాత తిరిగొచ్చిన బీఎన్‌పీ నేత తారిక్ రహమాన్ పార్టీ మద్దతుదారుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. మెరుగైన మిగతా 9లో..

### హసీనాకు యూనస్ సర్కార్ బిగ్‌షాక్


- అవామీలీగ్ పార్టీపై నిషేధం
- బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం సంచలన నిర్ణయం

వార్త 2లో

## కేవలం సమాచార సేకరణ కోసమే..

### సైనికులు ఇన్‌స్టాగ్రామ్ వాడొచ్చు • ఆర్మీ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సైనికులు సామాజిక మాధ్యమాలను వినియోగించడంపై కఠిన వైఖరి అవలంబిస్తూ వచ్చిన భారత రక్షణశాఖ.. తాజాగా ఈ నిబంధనలను కాస్త సడలించింది. జవాన్లు, సైనికాధికారులు ఇన్‌స్టాగ్రామ్‌ను వీక్షించేందుకు అనుమతి కల్పించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రక్షణశాఖ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఇందుకు కొన్ని షరతులు కూడా విధించినట్లు సమాచారం. తాజా సవరణలకు సంబంధించి అన్ని



సైనిక యూనిట్లకు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ మార్గదర్శకాలు పంపించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. కేవలం సమాచారం తెలుసుకునేందుకు మాత్రమే సైనికులు ఇన్‌స్టాగ్రామ్‌ను ఉపయోగించాలని అందులో స్పష్టంగా వెల్లడించారు. పోస్టులు చేయడం, కామెంట్లు పెట్టడం, షేరింగ్, మెసేజ్‌లకు రియాక్ట్ అవడం వంటివి చేయకుండా కఠిన ఆంక్షలు అమల్లో ఉంటాయని ఆ మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. అంటే.. సైనికులు కేవలం ఇన్‌స్టాగ్రామ్‌ను వీక్షించొచ్చు కానీ.. అందులో ప్రతిస్పందించేందుకు అనుమతి ఉండదన్నమాట. ఇవే నిబంధనలు ఫేస్‌బుక్, మిగతా 9లో..

## 12 జోన్లు.. 60 సర్కిళ్లు

30 సర్కిల్స్‌ను 60కు పెంచినట్లు ప్రభుత్వం ప్రకటించింది. కొత్తగా ఏర్పాటైన జోన్లలో ఉప్పల్, కుత్బుల్లాపూర్, మల్కాజ్‌గిరి, శంషాబాద్, గోల్కొండ, రాజేంద్రనగర్ ఉన్నాయి. ఈ కొత్త జోన్లలో ప్రత్యేక జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు. అలాగే, వార్డు ఆఫీసుల్లో కొత్త సర్కిల్ కార్యాలయాలు ఏర్పాటవుతాయి. త్వరలోనే ఈ కొత్త జోనల్, సర్కిల్ కార్యాలయాల ద్వారా పరిపాలన కొనసాగనుంది.జీహెచ్‌ఎంసీ వార్డుల డీ లిమిటేషన్‌పై కూడా ప్రభుత్వం ఫైనల్ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 300 వార్డులు ఖరారు చేశారు. ఈ నెల 9న ప్రిలిమినరీ నోటిఫికేషన్ విడుదల చేసిన అధికారులు, పదిరోజుల పాటు ప్రజల అభ్యంతరాలను స్వీకరించారు. ఈ సమయంలో 6 వేలకు పైగా అభ్యంతరాలు అందాయి. వాటిలో సహేతుకమైన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని, ఈరోజు ఫైనల్ నోటిఫికేషన్ విడుదల చేశారు.ఈ నిర్ణయంతో ఉఊఓఅ పరిధిలో పరిపాలన మరింత విస్తృతమవుతుంది. ప్రజలకు సమీపంలోనే జోనల్, సర్కిల్ కార్యాలయాలు ఉండటం వల్ల స్థానిక సమస్యలు త్వరగా పరిష్కారం కానున్నాయి. కొత్త వార్డుల ఏర్పాటుతో ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## టీజీపీఎస్సీ సెక్రటరీగా కలెక్టర్ హరిత

కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, రాజేంద్ర నగర్, సికింద్రాబాద్, శంషాబాద్, ఎల్.బి.నగర్, మల్కాజ్‌గిరి, ఉప్పల్ జోన్లకు కొత్త ఐఏఎస్ అధికారులు, అదనపు కలెక్టర్లు నియమితులయ్యారు. వీరిలో భోర్కాడే హేమంత్ సహదేవరావు, అపూర్వ్ చౌహాన్, సందీప్ కుమార్ ఝా, ప్రియాంకా అలా, అనురాగ్ జయంతి, సచిత్ గంగ్వార్, రాధికా గుప్తా వంటి అధికారులు ఉన్నారు.ఇక, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ హరితను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీగా బదిలీ చేశారు. ఆమె స్థానంలో గరిమా అగర్వాల్ తాత్కాలికంగా కలెక్టర్ బాధ్యతలు చేపడతారు. అదేవిధంగా, ఈ.వి. నరసింహా రెడ్డిను మూసి రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. అదనంగా, పలు కీలక విభాగాల్లో తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించింది. భవేష్ మిశ్రాకు ఇండస్ట్రీ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ సెల్ అదనపు సీఈవో బాధ్యతలు అప్పగించగా, నిర్మల కన్తి వెస్లీను డైరెక్టర్, ఎంప్లాయ్‌మెంట్ అండ ట్రైనింగ్ ఎఫ్ఏసీఎస్‌గా నియమించారు.

## కుప్పకూలిన హెలికాప్టర్..

ఐదుగురు మృతి

**డొడోమా(జనంసాక్షి):**టాంజానియాలోని కిలిమంజారో పర్వతంపై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది ఓ హెలికాప్టర్ కుప్పకూలిపోవడంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.కిలిమంజారో పర్వతంపై ఉన్న బరాఫు క్యాంపు సమీపంలో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుందని టాంజానియా పౌర విమానయానశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. పర్వతంపై ఉన్నవారిని వైద్యచికిత్స కోసం తరలించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు పేర్కొంది. మృతుల్లో ఇద్దరు విదేశీ పర్యాటకులతో పాటు డాక్టర్, టూరిస్ట్ గైడ్, పైలట్ ఉన్నట్లు వెల్లడించింది. అయితే, ఆ పర్యాటకులు ఏ దేశానికి చెందినవారనే వివరాలను మాత్రం తెలపలేదు. ప్రమాదానికి కారణం తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు స్థానిక పోలీసు అధికారి తెలిపారు.

## పెళ్లైన వ్యక్తిని ప్రేమించిందని.. కన్నకూతురుని కడతేర్చారు

- బలవంతంగా పురుగుల మందు తాగించి, ఆపై గొంతు నులిమి హత్య చేసిన తల్లిదండ్రులు
- సైదాపూర్ మండలం శివరాంపల్లిలో పరువు హత్య వెలుగులోకి..
- వివరాలు వెల్లడించిన హుజూరాబాద్ ఏసీపీ మాధవి



**కరీంనగర్(జనంసాక్షి):**సైదాపూర్ మండలం శివరాంపల్లిలో పరువు హత్య వెలుగులోకి వచ్చింది. పెళ్లై ఇద్దరు పిల్లలున్న.. అదే గ్రామానికి చెందిన ఓ యువకుడిని ప్రేమించిందని, పదవ తరగతి చదివే విద్యార్థినిని బలవంతంగా పురుగుల మందు తాగించి గొంతు నులిమి తల్లిదండ్రులే హత్య చేశారు. ఆ తరువాత కడుపునొప్పితో ఆత్మహత్య చేసుకుందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన గత నెల 14న జరిగింది. పోలీసుల విచారణ అనంతరం తల్లిదండ్రులే హత్య చేశారని నిర్థారించారు. వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు హుజూరాబాద్ ఏసీపీ మాధవి వెల్లడించారు.

## ప్రభాకర్‌రావు కుమారుడి ఆర్థిక లావాదేవీలపై సిట్ ఆరా

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకపరిణామం

**హైదరాబాద్(జనంసాక్షి):**ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. రాధాకిషన్‌రావు, తిరుపతన్న, శ్రవణ్‌రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. రెండ్రోజుల క్రితమే ప్రణీత్‌రావు, ప్రభాకర్‌రావును కలిపి విచారించిన అధికారులు.. ప్రభాకర్‌రావు కుమారుడు నిశాంత్‌రావు ఆర్థిక లావాదేవీలపై కూడా ప్రశ్నించారు. ఇవాళ్టితో ప్రభాకర్‌రావు కస్టోడియల్ విచారణ ముగియనుండటంతో ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేశారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో దక్కన్ కిచెన్ యజమాని నందకుమార్‌ను కూడా సిట్ విచారించింది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో నందకుమార్ గతంలో అరెస్టయ్యారు. ఫోన్‌ట్యాపింగ్ కారణంగా ఎమ్మెల్యేల కొనుగోలు అంశం తెరపైకి వచ్చింది. దీంతో నందకుమార్ వాంగ్మూలాన్ని సిట్ రికార్డు చేసింది.

## హసీనాకు యూనస్ సర్కార్ బిగ్‌షాక్

ఢాకా(జనంసాక్షి): బంగ్లాదేశ్ రాజకీయాల్లో సంచలనాలు నమోదవుతున్నాయి. మాజీ ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీపై ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం నిషేధం విధించింది. దీంతో 2026 ఫిబ్రవరిలో జరగనున్న జాతీయ పార్లమెంటరీ ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఆ పార్టీకి లేదని యూనస్ సర్కార్ స్పష్టం చేసింది. పార్టీ కార్యకలాపాలపై ఉన్న నిషేధం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు యూనుస్ మీడియా కార్యదర్శి షఫీకుల్ ఆలం ఈ మేరకు ఓ ప్రకటన చేశారు.అవామీ లీగ్ పార్టీ ప్రస్తుతం న్యాయపరమైన చిక్కుల్లో ఉంది. పార్టీ రిజిస్ట్రేషన్‌ను ఇప్పటికే సస్పెండ్ చేశారు. ఆ పార్టీ అగ్రనేతలు, మాజీ మంత్రులు ప్రస్తుతం 'అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్' ఎదుట విచారణ ఎదుర్కొంటున్నారు. గత మే నెలలోనే తాత్కాలిక ప్రభుత్వం ఒక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దాని ప్రకారం, బంగ్లాదేశ్ అవామీ లీగ్, దాని అనుబంధ సంఘాలు, సోదర సంస్థల కార్యకలాపాలన్నింటినీ నిషేధించారు. ఉగ్రవాద వ్యతిరేక (సవరణ) ఆర్డినెన్స్ కింద ఈ చర్యలు తీసుకున్నారు. ట్రిబ్యునల్‌లో విచారణ పూర్తయ్యే వరకు ఈ నిషేధం అమలులో ఉంటుందని హోం మంత్రిత్వ శాఖ అప్పట్లో స్పష్టం చేసింది.అవామీ లీగ్‌పై ఆంక్షలు విధించటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ అమెరికాకు చెందిన పార్లమెంటు సభ్యులు బంగ్లా ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆ లేఖపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు షఫీకుల్ ఆలం సమాధానం ఇచ్చారు. తాను ఆ లేఖ చూడలేదని, ఆ విషయం తనకు తెలియదని షఫీకుల్ ఆలం చెప్పారు. అవామీలీగ్ కార్యకలాపాలపై నిషేధం విధించటంతోపాటు ఎన్నికల సంఘం ఆ పార్టీ గుర్తింపును రద్దు చేసినందున వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీ పోటీ చేయలేదని ఆయన స్పష్టం చేశారు.అయితే తన పార్టీపై ఆంక్షలు విధించిన సందర్భంలో గతంలో మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్రంగా మండిపడ్డారు. ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. "అవామీ లీగ్ లేకుండా జరిగేది ఎన్నిక కాదు. అది కేవలం పట్టాభిషేకం మాత్రమే అని విమర్శించారు.

# ఒడిషాలో ఎన్‌కౌంటర్

పుల్లెంల గ్రామం అని అధికారులు తెలిపారు. మరోవైపు ఘటనాస్థలిలో ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టుల కోసం గాలింపు కొనసాగుతోంది.

**గణేశ్ నేపథ్యం ఇదీ..**

పాక చంద్రయ్య, పాపమ్మ దంపతుల ఆరుగురు సంతానంలో గణేష్ మొదటివారు. ఆయన 1961లో జన్మించారు. హనుమంతుకు ముగ్గురు చెల్లెళ్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. చండూరులో పదోతరగతి, ఇంటర్, డిగ్రీ నల్గొండలో చేస్తూ రాడికల్ యూనియన్‌లో పనిచేశారు. 45 ఏళ్ల క్రితం ఏచూరి శ్రీనివాస్ హత్యలో ఆయన కీలకపాత్ర పోషించారు. అనంతరం అజ్ఞాతంలోకి వెళ్లి నక్సలైట్ ఉద్యమంలో చేరారు. అప్పటినుంచి ఆయన ఇంటివైపు చూడలేదు. ఆయన అమ్మ, నాన్న చనిపోయినప్పుడు కూడా రాలేదు. మండల కమిటీ నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి నేతగా ఎదిగి మూడు రాష్ట్రాలకు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ఇటీవలి కాలంగా ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్నారని సమాచారం.పాక హనుమంతు చిన్నప్పటినుంచే కమ్యూనిస్టు భావజాలం కలిగి ఉన్నారని ఆయన సోదరుడు తెలిపారు. హనుమంతు తండ్రి సీపీఎం పార్టీలో పనిచేశారు. దీంతో చదువుకునే రోజుల్లోనే ఉద్యమం వైపు వెళ్లారు.

## ఇది చారిత్రాత్మక విజయం

### మార్చి 31 నాటికి నక్సలిజం అంతం చేస్తాం

### ఎన్ కౌంటర్‌పై స్పందించిన అమిత్‌షా

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**నిషేధిత మావోయిస్ట్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఒడిశాలోని కంధమాల్ జిల్లాలో జరిగిన భారీ ఎన్ కౌంటర్‌లో ఒడిశా ఇన్‌ఛార్జ్ గణేష్ ఉయికే (69) సహా ఆరుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు.గురువారం ఉదయం కంధమాల్-గంజాం జిల్లా సరిహద్దులోని దట్టమైన రాంపా అటవీ ప్రాంతంలో ఒడిశా పోలీసుల స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్ఓజి), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) మరియు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్)లతో కూడిన ఉమ్మడి భద్రతా దళంతో జరిగిన ఎన్‌కౌంటర్‌గణేష్ ఉయికేతో పాటు ఇద్దరు మహిళా మావోయిస్టులు సహా మొత్తం నలుగురి మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.మరోవైపు ఈ ఎన్‌కౌంటర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పందించారు. గణేష్ ఉయికే మృతిని ధృవీకరించిరిన అమిత్‌షా 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తాం అంటూ హోం మంత్రి ట్వీట్ చేశారు. "నక్సల్ రహిత భారత్ దిశగా ఒక ముఖ్యమైన మైలురాయి"గా హోంమంత్రి అభివర్ణించారు. అటు ఇది మన దళాలకు చారిత్రాత్మక విజయం. రూ. 1.1 కోట్ల రివార్డు ఉన్న నాయకుడి నిర్మూలనతో ఈ ప్రాంతంలోని మావోయిస్టుల నడ్డి విరిచినట్టేనని ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్న ఒక సీనియర్ అధికారి తెలిపారు. కాగా ఈ ఆపరేషన్ భారత ప్రభుత్వాన్ని మార్చి 2026 నాటికి మావోయిస్టు రహిత దేశాన్ని చేయాలనే తన లక్ష్యానికి దగ్గరి చేస్తోంది. ఈ ఏడాది మే నెలలో జనరల్ సెక్రటరీ బసవరాజ్,నవంబర్‌లో కమాండర్ హిడ్మాలను మట్టు బెట్టడంతో కేంద్ర కమిటీ కుప్పకూలింది. అటు అగ్ర మావోయిస్టు నాయకులతోపాటు లొంగిపోతున్నవారి సంఖ్య కూడా పెరుగుతోంది.

**జిరామ్ ఘాటి మాస్టర్ మైండ్**

2013లో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన జిరామ్ ఘాటి మారణకాండ వెనుక గణేష్ ఉయికే ప్రధాన సూత్రధారి. ఈ ఘటనలో అనేక మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరణించారు. అంతేకాదు అనేక హై ప్రొఫైల్ మావోయిస్టు దాడులలో ఆయనదే కీలక పాత్రం నమ్ముతారు. గతమూడేళ్లుగా గణేష్ ఒడిశాలోని కంధమాల్ ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తూ, గెరిల్లా కార్యకలాపాలను సమన్వయం చేస్తూ, మావోయిస్టు నెట్‌వర్క్‌లను బలోపేతం చేస్తున్నాడు.

## అర్హులైన పేదలందరికీ త్వరలో ఇందిరమ్మ ఇళ్లు

గుట్ట వద్ద ఒకే చోట 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇల్లుల నిర్మాణం పూర్తవటంతో మంత్రి ఉత్తమ్ 13 సంవత్సరాల కృషి ఫలించి అందుబాటులోకి రాబోతున్నాయని అన్నారు. ఈ సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణిలో ఎవరికి ఒక్క పైసా కూడా ఇవ్వకుండా, అవినీతికి ఆస్కారం లేకుండా అర్హత మేరకే పారదర్శకంగా పంపిణీ చేస్తారన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కు చర్చి పెద్దలు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తన్నీరు మల్లికార్జునరావు, ఎండి. అజీజ్ పాషా, యరగాని నాగన్న గౌడ్, కోతి సంపత్ రెడ్డి, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కోల్లపూడి యోహాన్, కోల్లపూడి దయాకర్, దగ్గుబాటి బాబురావు, కోల్లపూడి చంటి, వివిధ చర్చిల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు తగ్గ భాషే వాడుతున్నారు

ఎక్కువ తిట్లు తిట్టగలరని కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ ఓడిపోయిన తర్వాత రెండు ఏళ్ల తర్వాత బయటకు వచ్చి తోలు తీస్తామంటే చూస్తూ ఊరుకోవాలా...? అని ప్రశ్నించారు. సీఎం స్థాయి వ్యక్తిని తోలు తీస్తామంటే మర్యాదగా మాట్లాడాలా...? అని అడిగారు. నీళ్లు, నిజాలపై అసెంబ్లీలో చర్చ చేద్దాము రండి అని సవాల్ చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవకతవకలు, అవినీతిపై చర్చ చేద్దామని చెప్పారు. మీరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మీకు రేవంత్ రెడ్డి అదే స్థాయిలో సమాధానం చెప్తారని అన్నారు. రేవంత్ రెడ్డి ఛాలెంజ్ చేసి మిమ్మల్ని 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించారు.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని రేవంత్ రెడ్డి ఇంటికి పంపిస్తారు.. మీరు మారండి ప్రతిపక్ష నాయకులుగా సలహాలు, సూచనలు ఇవ్వండని హితవు పలికారు. సీఎం, మాజీ సీఎం ఒకరిని ఒకరు గౌరవించుకోవాలని బండి సంజయ్ అన్నారు. బండి సంజయ్ భాష గురించి మాట్లాడుతున్నారు. మేము చెప్పే అంశాలను ఆ దద్దమ్మలకు చెప్పాలని బండి సంజయ్ కు విజ్ఞప్తి చేస్తున్నా అని విజ్ఞప్తి చేశారు.

## టీజీఎస్‌ఆర్‌టీసీ తీపికబురు

విషయానికి వస్తే, ఎంపికైన ట్రాఫిక్, మెకానికల్ సూపర్ వైజర్ ట్రైనీలకు నెలకు రూ. 27,080 నుంచి రూ. 81,400 వరకు పే స్కేల్ వర్తిస్తుంది. దరఖాస్తు రుసుముగా ఎస్సీ, ఎస్టీ, తెలంగాణ స్థానిక అభ్యర్థులు రూ. 400 చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన కేటగిరీల అభ్యర్థులందరికీ రూ. 800 ఫీజుగా నిర్ణయించారు. అర్హత గల అభ్యర్థులు గడువులోపు దరఖాస్తు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## జనగణన తొలి విడతకు రంగం సిద్ధం

లక్షలాది మానవ వనరులను మోహరించడంపైనా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేశామని అధికార వర్గాలు వెల్లడించాయి. డిసెంబరు నెల ప్రారంభంలోనే ప్రీ-టెస్ట్ ముగిసిందని తెలిపాయి. దీన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరిని భారతదేశ రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ అభినందించారని పేర్కొన్నాయి.

తొలి విడత జనగణనకు కార్యాచరణ ప్రణాళిక

'గృహాల లిస్టింగ్, గణన' కోసం 2026 ఏప్రిల్ నుంచి దేశంలోని ప్రతీ ఇంటిని క్షేత్రస్థాయి సిబ్బంది ఎలా చేరుకోవాలి ? ఈక్రమంలో ఇంటి యజమానులను ఏయే ప్రశ్నలు అడిగి, ఎలాంటి సమాచారాన్ని సేకరించాలి ? ఈక్రమంలో మొబైల్ యాప్‌ను ఎలా వాడాలి ? డిజిటల్‌గా సమాచారాన్ని నమోదు చేసే క్రమంలో దోహదపడే భద్రతా ఫీచర్లు ఏమిటి ? సిబ్బందిని రాష్ట్ర, జిల్లా, ఉప జిల్లా స్థాయుల్లో ఎలా వినియోగించాలి ? ఈక్రమంలో అధికారులు ఎలా సమన్వయం చేసుకోవాలి ? అనే అంశాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవడానికి ఇటీవలే జరిగిన ప్రీ- టెస్ట్ ప్రక్రియ దోహదపడిందని అధికార వర్గాలు తెలిపాయి.2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు ఇళ్ల వివరాల సేకరణకు జరగనున్న క్లిష్టమైన సుదీర్ఘ కసరత్తుపై క్లారిటీకి రావడానికి ఈ ప్రీ-టెస్ట్ ఉపకరించిందని పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు ప్రతీ ఇంటికి వెళ్లినప్పుడు భవనాల వివరాలు, ఇళ్ల సమాచారం, కనీస వసతుల (తాగునీరు, పారిశుద్యం, విద్యుత్ వంటివి) గురించి తెలుసుకొని ప్రత్యేక మొబైల్ యాప్‌లో నమోదు చేస్తారన్నారు.

ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఆర్‌జీఐ కీలక నిర్ణయాలు

'తొలివిడత జనగణనలోని 'గృహాల లిస్టింగ్, గణన'కు సంబంధించిన ప్రీ-టెస్ట్ సందర్భంగా చాలా అంశాలపై ఫీడ్‌బ్యాక్‌ను సేకరించారు. అన్ని స్థాయిల అధికారులు తమతమ ఫీడ్‌బ్యాక్‌ను ఇచ్చారు. వాటన్నింటిపై అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సెన్సస్ డైరెక్టర్ల సమక్షంలోనే సమీక్ష జరిగింది. ఈక్రమంలో అందరి నుంచి సలహాలు, సూచనలను స్వీకరించారు. తదుపరిగా డిసెంబరు 16న రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా(ఆర్‌జీఐ) మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ సారథ్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో వీటిపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు"ప్రీ-టెస్ట్ విజయవంతం కావడంపై ఆర్‌జీఐ హర్షం వెలిబుచ్చారు. దీనివల్ల 2026 ఏప్రిల్ నుంచి ఇళ్ల గణాంకాల సేకరణ ప్రక్రియను సమర్థంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించగలమనే విశ్వాసం అందరికీ వచ్చిందన్నారు.

### బీజేపీ ప్రాజెక్టుల బాట

నెపం పెడుతున్నారని ధ్వజమెత్తారు. గతంలో కృష్ణా జలాల్లో 299 టీఎంసీల నీటి కోసం ఒప్పందం చేసింది ఎవరనీ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు కమలం పార్టీ నేతలు. తెలంగాణకు నీటి వాటాలో అన్యాయం చేసింది కేసీఆరేనని ఆరోపిస్తున్నారు. ఇన్నాళ్లు ఫాంహౌస్‌లో ఉన్న కేసీఆర్ ఇప్పుడు బయటకు వచ్చి ఓటీపీ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఇప్పుడు తెలంగాణకు సరైన నీటి వాటా తీసుకురావడంలో విఫలం అవుతోందని మండిపడ్డారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా గతంలో కృష్ణా నీటిని తరలించుకు పోతుంటే కాంగ్రెస్ నేతలు ఎందుకు నోరు మెదపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఇదే అంశంపై తమ వాదనను బలంగా వినిపిస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. ఇప్పటికే నీటి వాటాలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని బీజేపీ నేతలు ప్రస్తావించారు. రాబోయే రోజుల్లో తెలంగాణకు బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అన్యాయంపై సమగ్ర సమాచారం అందిస్తామని బీజేపీ నేతలు హెచ్చరించారు.

## పదవుల కంటే పార్టీయే ముఖ్యం

అధికారం కంటే.. కాంగ్రెస్ కార్యకర్తగా ఉండటమే ఇష్టం: డీకే శివకుమార్

**బెంగళూరు(జనంసాక్షి):**కర్ణాటక రాజకీయాలు ఇటీవల దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారం, పదవుల కంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఉండటమే తనకు ఇష్టమని వ్యాఖ్యానించారు. బుధవారం ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో డీకే విలేకరులతో మాట్లాడారు. 1980 నుంచి పార్టీ కోసం అవిశ్రాంతంగా పనిచేశానని, ఇప్పటికీ పార్టీ వర్కర్‌గా ఉండేందుకే తాను ఇష్టపడతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకత్వ మార్పు గురించి ఇటీవల వెల్లువెత్తిన ఊహాగానాలపై ఆయన మాట్లాడుతూ.. 'మా మధ్య (సీఎం సిద్ధరామయ్యను ఉద్దేశిస్తూ) ఏం జరిగిందో నేను వెల్లడించలేను. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు కలిసి పనిచేశాం. పార్టీ కోసం ప్రతిఒక్క కార్యకర్త ఎంతో కష్టపడ్డాడు. హైకమాండ్ మాకు స్వేచ్ఛనిచ్చింది. కలిసి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాం. పార్టీ అధికారంలోకి రావడానికి నాతోపాటు సిద్ధరామయ్య, ఎమ్మెల్యేలు, పార్టీ కార్యకర్తలు కూడా ఎంతో కృషి చేశారు' అని అన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి తర్వాత నాయకత్వ మార్పునకు సంబంధించిన చర్చల గురించి విలేకరులు ప్రశ్నించారు. అలాంటి చర్చలు మీడియాలో మాత్రమే జరుగుతున్నాయని.. ప్రభుత్వం, పార్టీలో కాదని డీకే స్పష్టం చేశారు.



# బతుకులు బుగ్గిపాలు



లారీ ఢీకొట్టింది. లారీ.. డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 17 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. చిత్రదుర్గ జిల్లాలోని జాతీయ రహదారి-48పై గోర్లత్తు క్రాస్ వద్ద గురువారం వేకువజామున 2.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 32 మంది ప్రయాణికులు ఉన్నారు. చిత్రదుర్గ, తుమకూరు జిల్లాల పరిధిలోని అధికార యంత్రాంగం ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి అతివేగం, పొగమంచు కారణమని భావిస్తున్నారు. బస్సుతో పాటు కంటెయినర్ లారీకి కూడా మంటలు వ్యాపించాయి. ప్రమాదం జరిగిన వెంటనే బస్సు డ్రైవర్, కో డ్రైవర్ అందులోంచి దూకి తప్పించుకున్నారు. మరికొందరు ప్రయాణికులు అద్దాలను పగులగొట్టి ప్రాణాలు కాపాడుకున్నారు. వారిలో గగన, రక్షిత అనే యువతులు ఉన్నారు. తమ స్నేహితురాలు రశ్మి కనిపించడం లేదని వారు కన్నీరుమున్నీరయ్యారు. ప్రయాణికుల్లో కొంతమందికి గాయాలు కావడంతో వారిని సిరా, హిరాయూరు ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస _న్నారు. ప్రయాణికుల్లో కొందరి పేర్లను అధికారులు గుర్తించారు. ఆ వివరాల ప్రకారం.. బస్సులో మంజునాథ్, సంధ్య, శశాంక్, దిలీప్, ప్రీతీశ్వరన్, విబిందు, కె కవిత, అనిరుధ్ బెనర్జీ, అమృత, కల్పన, ప్రజాపతి, ఎం శశికాంత్, విజయ్ భండారీ, నవ్య, అబిషేక్, హెచ్.కిరణ్‌పాల్, ఎం.కీర్తన్ ఉన్నట్లు తెలుస్తోంది.ఈ బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి నరేం ద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పీఎం రిలీఫ్ ఫండ్ కింద మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున నష్టపరిహారం అందించనున్నట్లు పీఎంవో ప్రకటించింది.

## తృటిలో తప్పిన మరో పెనుప్రమాదం

బెంగుళూరు(జనంసాక్షి):కర్ణాటకలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పలు కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదం నుంచి 40 మందికి పైగా స్కూల్ విద్యార్థులు త్రుటిలో తప్పించు కున్నట్లు తాజాగా తెలిసింది. ఈ విషయాన్ని పోలీసు అధికారులు వెల్లడించారు. టి.దర్భహళ్లి నుంచి దండేలికి వెళ్తున్న ఓ టూర్ బస్సు.. ప్రమాదానికి గురైన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు సమాంతరంగా ప్రయాణించింది. ఈ టూర్ బస్సులో 42 మంది విద్యార్థులు ఉన్నారు. ట్రావెల్స్ బస్సును లారీ ఢీకొనడంతో ఆ ప్రమాద ధాటికి స్కూల్ బస్సు కూడా అదుపు తప్పింది. ఈక్రమంలో స్కూల్ బస్సు ప్రమాదానికి గురైన ప్రైవేట్ బస్సును వెనక నుంచి ఢీకొట్టి రోడ్డు పక్కకు జారింది. అయితే, పిల్లల బస్సుకు ఎలాంటి ప్రమాదం జరగలేదని ఐజీపీ రవికాంతేగౌడ వెల్లడించారు. విద్యార్థులను తీసుకెళ్తున్న బస్సు డ్రైవర్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసినట్లు తెలిపారు. ఘటనపై బస్సు డ్రైవర్ మాట్లాడుతూ.. 'డివైడర్‌కు మరోవైపున ప్రయాణిస్తున్న లారీ ఒక్కసారిగా తాను వెళ్తున్న రోడ్డు పైకి దూసుకొచ్చింది. లారీ ఢీకొట్టబోతోందని అర్థమై బస్సును కంట్రోల్ చేసేందుకు ప్రయత్నించా. కానీ అప్పటికే ప్రమాదం జరిగింది. ప్రమాదం ధాటికి మా బస్సు పక్కనే వెళ్తోన్న మరో వాహనాన్ని కూడా తాకింది. అయితే ఆ వాహనం ఏంటో నేను చూడలేకపోయా. అతివేగం కారణంగానే ఈ ఘటన చోటుచేసుకుంది' అని ట్రావెల్స్ బస్సు డ్రైవర్ వివరించారు. చిత్రదుర్గ జిల్లాలోని జాతీయరహదారి-48పై గోర్లత్తు క్రాస్ వద్ద గురువారం వేకువజామున 2.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బెంగళూరు నుంచి గోకర్ణ వెళ్తున్న సీబర్డ్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును కంటెయినర్ లారీ ఢీకొట్టింది. బస్సు డీజిల్ ట్యాంక్‌కు మంటలు అంటుకోవడంతో ప్రమాదం జరిగింది.



## బోల్తాపడ్డ స్కూల్ బస్సు

**జడ్చర్ల(జనంసాక్షి):**మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ వద్ద స్కూల్ బస్సు బోల్తా పడింది. పలువురు విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట జిల్లా మరికల్ లోని మణికంఠ జూనియర్ కాలేజీకి చెందిన బస్సు విహారయాత్రకు వెళుతుండగా బోల్తా పడింది. హైదరాబాద్‌లోని జలవిహార్‌కు వెళ్లేందుకు కాలేజీకి చెందిన బస్సులో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో బాలా నగర్ వద్ద హైదరాబాద్-బెంగళూరు హైవేపై ప్రమాదవశాత్తు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో విద్యార్థులకు స్వల్ప గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. త్రుటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

**కాగజ్‌నగర్(జనంసాక్షి):**క్రిస్మస్ పండగ పూట దేశంలో పెను విషాదలు చోటు చేసుకుంది. గురువారం తెల్లవారుజున కర్ణాటకలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 17 మంది మృతి చెందిన ఘటన జరిగి కొన్ని గంటలు కూడా గడవక ముందే... అటు మహారాష్ట్రలో మరో ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. వైద్యం కోసం వెళ్లి వస్తున్న వారిని మృత్యువు కబళించింది. వైద్యం నిమిత్తం మహారాష్ట్ర వెళ్లిన ఓ పేద కుటుంబం తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వీరంతా తెలంగాణ రాష్ట్రం కొమురం భీం జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. మహారాష్ట్ర లోని చంద్రాపూర్ జిల్లా దేవాడ దగ్గర ఓ కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ జాకీర్ కుటుంబ సభ్యులు, తమ బంధువులతో కలిసి వైద్యం కోసం మహారాష్ట్ర నాగపూర్‌లోని ఓ ఆస్పత్రికి వెళ్లారు. వైద్యం చేయించుకున్న అనంతరం తిరిగి సొంతూరుకు బయలుదేరిన సమయంలో అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. రేవాడ సమీపంలోని ఓ బ్రిడ్జ్ వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వారిలో నలుగురు మహిళలు మృతి చెందారు. మృతులు సల్మా బేగం, శబ్రీమ్, ఆఫ్జా బేగం, సహారగా గుర్తించారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో హుటాహుటిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ కుటుంబంలోని నలుగురు చనిపోవడంతో కాగజ్‌నగర్‌లో విషాదం నెలకొంది.



# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఉప్పల

హైదరాబాద్ (జనంసాక్షి) : నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో జై వాసవి అన్నపూర్ణ ఆర్యవైశ్య సంఘం జైపురి కాలనీ, బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్ వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ పేద ఆర్య వైశ్య కుటుంబాలకు అండగా ఉంటాను అని ఆయన అన్నారు అర్హులైన వారికి రేషన్ కార్డు మంజూరు చేయిస్తానని రాజకీయంగా ఆర్థికంగా ఆర్య వైశ్యులు ఎదగాలని ఆకాంక్షించారు.జై వాసవి అన్నపూర్ణ సంఘం వారికి శుభాకాంక్షలు



తెలిపారుఈ కార్యక్రమంలో శ్రీ జగిని అశోక్ ఫౌండర్, అధ్యక్షులు యస్. అనిల్ కుమార్, కో ఫౌండర్ ప్రధాన కార్యదర్శి కె. సాయి రమేష్, కో ఫౌండర్, కోశాధికారి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా బీజేపీలో భగ్గుమన్న విభేదాలు

- సర్పంచ్‌లకు సన్మానం విషయంలో వివాదం
- పరస్పరం దాడులకు తెగించిన ఇరు వర్గాలు



నల్గొండ, డిసెంబర్25 (జనంసాక్షి) : నల్గొండ జిల్లాలో బీజేపీ లో విభేదాలు భగ్గుమన్నాయి. రెండు వర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జిల్లాలో పార్టీ తరపున గెలిచిన 17 మంది సర్పంచ్‌లకు సన్మానం చేసే విషయంలో తలెత్తిన వివాదం ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో బీజేపీ నేత పిల్లి రామరాజుపై ఓ వర్గం దాడి చేసింది. దాంతో జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డిపై మరో వర్గం దాడికి పాల్పడింది. ఈ ఘర్షణ గురించి తెలిసి బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. అదేవిధంగా పోలీసులు కూడా అక్కడ భారీగా మోహరించారు. మరోవైపు ఈ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులు, ఫొటోగ్రాఫర్ల కెమెరాలను కొందరు నేతలు లాక్కుని డేటాను డిలీట్ చేశారు. అందుకు నిరసనగా జర్నలిస్టులు బీజేపీ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. ఈ క్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు క్షమాపణ చెప్పడంతో జర్నలిస్టులు ఆందోళన విరమించారు.

# కొల్లూరులో జంట హత్యల కలకలం

- హత్యచేసిన వ్యక్తి ఆత్మహత్యాయత్నం




సంగారెడ్డి, డిసెంబర్25 (జనంసాక్షి) : సంగారెడ్డి జిల్లాలో జంట హత్యలు కలకలం రేపాయి. ఓ మహిళ ఆమె కొడుకును హత్య చేసిన యువకుడు అనంతరం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల ప్రకారం.. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం కర్ని గ్రామానికి చెందిన శివ, మహబూబ్ నగర్ జిల్లా వనపర్తికి చెందిన చంద్రకళ గత కొంతకాలంగా కొల్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ జేపీ కాలనీలో లివ్ ఇన్ రిలేషన్ షిప్‌లో ఉంటున్నారు. చంద్రకళకు ఇప్పటికై పెళ్ళై ఒక కుమారుడు ఉన్నాడు. ఏమయ్యిందో తెలియదు కానీ బుధవారం రాత్రి చంద్రకళ, ఆమె కుమారుడు రేవంత్ (14)ను శివ హత్య చేశాడు. అనంతరం తాను గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని శివను చికిత్స కోసం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. హత్యలకు గల కారణాలు ఆరా తీస్తున్నారు. శివరాజ్, చంద్రకళ తమను తాము భార్యాభర్తలుగా పరిచేయం చేసుకున్నారని స్థానికులు తెలిపారు. జంట హత్యలతో స్థానిక కాలనీవాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# గ్రీన్ ఫీల్డ్ రెడీయల్ రోడ్ రైతులకు న్యాయం చేయాలి



- సీఎం రేవంత్ రెడ్డికి వినతి అందజేసిన ఎంపీ మల్లు రవి
- సానుకూలంగా స్పందించిన సీఎం
- భూములు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల హామీ

హైదరాబాద్ (జనంసాక్షి) : హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి గారి నివాసంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మర్యాదపూర్వకంగా కలసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రీన్ ఫీల్డ్ రెడీయల్ రోడ్ – ఫేజ్ 2 నిర్మాణంలో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్, అమంగల్ మండలాల్లో భూములు కోల్పోయిన రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని సీఎంకు వినతిపత్రం అందజేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ మల్లు రవి, భూములు కోల్పోయిన వారికి మార్కెట్ రేటుకు తగిన పరిహారం ఇవ్వాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, భూములు కోల్పోయిన అర్హులైన రైతులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సీఎం స్పందనపై ఎంపీ మల్లు రవి హర్షం వ్యక్తం చేస్తూ, రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# వేలకోట్లు సంపాదనలో ఇద్దరు మంత్రులు!

- ఆ ఇద్దరూ అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లక తప్పదు
- కొంతమంత్రి మంత్రులు భూ దందాలతో సంపాదన
- దీనిని తామే ఎప్పటికైనా బయటపెడతాం
- సిఎంగా రేవంత్ భాష పద్దతిగా లేదు
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



హైదరాబాద్, డిసెంబర్25 (జనంసాక్షి) : రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. వారిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు రాష్ట్రమంత్రులు జైలుకెళ్లడం ఖాయమని సంచలన కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం వద్ద అధారాలు ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొంతమంది మంత్రులు వేల కోట్ల భూములను అమ్ముకుంటున్నారని.. దీన్ని ఎప్పటికైనా బయటపెడతామని హెచ్చరించారు. ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని ఆయన చెప్పారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష సరైంది కాదన్నారు. ఇకపోతే ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు మాట్లాడే ముందు జాగ్రతగా ఉండాలని.. అంతేకానీ ఇలా దిగజారి మాట్లాడితే ఆ పదవికి ఉన్న గౌరవం తగ్గుతుందని బండి సంజయ్ హితవు పలికారు. మాజీ సీఎంపై రేవంత్ రెడ్డి వాడిన భాషమీదే తెలంగాణలో ప్రస్తుతం తీవ్ర చర్చ జరుగుతోందన్నారు. నీటి వాటాల అంశంలో తప్పు చేసిందే కేసీఆర్ అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి , మాజీ సీఎం కేసీఆర్ లపై కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగిందని.. నీటి పంపకాల అంశంలో అప్పట్లో తాను చేసిన వ్యాఖ్యలను ఓ ఐఏఎస్ అధికారి ట్వీట్ చేశారని గుర్తుచేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ తప్పుడు నిర్ణయాల వల్లే ఇందంతా జరిగిందని విమర్శించారు. అనేకసార్లు అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ తప్పించుకున్నారన్నారు. కేసీఆర్‌ను రేవంత్ తిట్టడం వెనక సింపతీ పెంచే కుట్ర దాగుందని.. కానీ ఇందుకోసం మరీ ఇంత జుగుప్సాకరమైన భాష అవసరం లేదన్నారు. తెలంగాణాకు పట్టిన పెద్ద శని కేసీఆర్ కుటుంబమని బండి ధ్వజమెత్తారు. కేసీఆర్ శని కాబట్టే ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారని కామెంట్స్ చేశారు. కాళేశ్వరం స్కామ్ నుంచి తప్పించుకోవడానికే కేసీఆర్ కృష్ణా జలాల అంశాన్ని కొత్తగా తెరమీదకు తెచ్చారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం లాగే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. అప్పుడు పథకాల అమలుపై ప్రజలు నిలదీస్తారని కేసీఆర్ కొత్త అంశాలను తెరపైకి తెచ్చేవారని.. ఇప్పుడు రేవంత్ సైతం అదే డ్రామా ఆడుతున్నారని కేంద్రమంత్రి విమర్శించారు. కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు మాజీ సీఎం కేసీఆర్‌కు లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు దృష్టి మళ్లించడానికి కృష్ణా జలాల అంశం కేసీఆర్ లేవనెత్తుతున్నారని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా తానే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించా అని చెప్పారు. ఇక కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేయడాన్ని బండి సంజయ్ తప్పుబట్టారు. కేసీఆర్‌పై సీఎం రేవంత్ మాట్లాడిని భాష సరికాదన్నారు. సీఎం తన భాషపై పునరాలోచన చేయాలి. ప్రతీ వ్యక్తి సుఖ సంతోషాలతో ఉండాలని హిందూ ధర్మం కోరుకుంటుంది. కేసీఆర్ కుమారుడు అహంకారం తలకెకినట్టు మాట్లాడుతారు. గతంలో కేసీఆర్ మాట్లాడితే మేము ఖండించాం. సీఎం రేవంత్ మాట్లాడిన తీరు ఆయనకే నష్టం' అని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 'తెలంగాణకు నంబర్ వన్ ద్రోహి కేసీఆర్. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ఏమీ చేశారో ఆధారాలతో సహా బయట పెట్టింది ముందు నేనే. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకున్నారు. ముదుపుల కోసం 575 టీఎంసీలు అడగలేదు. కేసీఆర్‌కు కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు లేదు. అప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా నేనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించాను. కాళేశ్వరం స్కాం నుంచి దృష్టి మరల్చేందుకు కేసీఆర్ కృష్ణ జలాలు ఇష్యూ తెరపైకి తెస్తున్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్, కేసీఆర్ మధ్య ఏం ఒప్పందం జరిగిందో చెప్పాలి. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు పెద్ద శని. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించొద్దు

- టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి డిమాండ్



హైదరాబాద్ (జనంసాక్షి) : జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించాలన్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టిందనీ, మహాత్మా గాంధీ పేరుతో ఉపాధి హామీ పథకం అమలు చేస్తే పేద ప్రజల గుండెల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందనే దురుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చాలని చూస్తోందన్నారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులు ఇచ్చేదన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ చట్ట సవరణతో కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులను కేటాయించాలన్న నిబంధనల కారణంగా ఇట్టి జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్రాలకు ఆర్థిక భారంగా మారి లక్ష్యం నీరుగారుతుందన్నారు. ఉపాధిహామీ పథకంలో మార్పులు చేసి పేద ప్రజల పొట్ట కొట్టాలని కేంద్రంలోని బిజెపి సర్కార్ చూస్తోందని, అలాగే రాష్ట్రాలపై అదనపు భారం వేస్తోందని శేర్ నర్సారెడ్డి ఆరోపించారు. గ్రామీణ నిరుపేదలకు వరమైన జాతీయ ఉపాధి హామీ పథకంలో నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామాలకు నేరుగా మంజూరు అవుతాయని, నిధుల కేటాయింపులో ఎవరి జోక్యం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పేర్లను మార్చడంతో పాటు గాంధీ పేరును తుడిచి పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తూ నిరంకుశ వైఖరిని అవలంబిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# శ్రీశైలం టోల్ గేటు వద్ద మద్యం, మాంసం పట్టివేత

శ్రీశైలం, డిసెంబర్25 (జనంసాక్షి) : కొంతమంది దుర్మార్గులు పరమ పవిత్రమైన శ్రీశైల పుణ్యక్షేత్ర పరిధిలో తప్పుడు పనులు చేయడానికి సిద్ధమయ్యారు. భారీగా మాంసం, మద్యాన్ని క్షేత్ర పరిధిలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. టోల్ గేట్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు పట్టుకున్నారు. శ్రీశైలం టోల్ గేట్ వద్ద చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు సిబ్బందితో కలిసి ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే రెండు వందల కేజీల మాంసాహారం పట్టుబడింది. చికెన్, మటన్‌తో పాటు మద్యం కూడా పట్టుబడింది. కొందరు స్థానికులు వీటిని క్షేత్ర పరిధిలోకి తీసుకెలుతుండగా సెక్యూరిటీ సిబ్బందికి పట్టుబడ్డారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మద్యం, మాంసంతో పట్టుబడిన బైకులను సెక్యూరిటీ అధికారులు స్టేషనుకు తరలించారు.

# పరిపాలనా దక్షత.. ఉన్నత విలువలు

- అవే వాజ్‌పేయ్ ఉన్నత భావాలున్న నేత
- 101 జయంతి సందర్భంగా కిషన్ రెడ్డి నివాళి



హైదరాబాద్, డిసెంబర్ 25 (జనంసాక్షి) : దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి మంచి వక్త, మంచి పరిపాలనా దక్షుడు, విలువలు కలిగిన మహా నేత అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనియాడారు.అటల్ జీ 101వ జన్మదినం సందర్భంగా దేశమంతా ఉత్సవాలు కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కేంద్రమంత్రి పూలమాల వేసి నివాళు లర్పించారు . అనంతరం మాట్లాడుతూ.. ఒక్క ఓటు తేడా ఉంటే నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేసి ప్రధాని పదవిని తృణ ప్రాయంగా వదులుకున్న మహోన్నతమైన నేత అటల్ జీ అని అన్నారు. భారతదేశ రక్షణ కోసం ఎంతో కృషి చేసి సుపరిపాలన అందించిన నేత అని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ పేరుతో విద్యాలయాల్లో మౌళిక వసతులు ఏర్పాటు చేశారని చెప్పారు.. పేద ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యుదయం కోసం అనేక సంస్కరణలు తీసుకోచ్చిన నేత అటల్ అని అన్నారు. ఆయన ప్రసంగాలు, వ్యక్తిత్వం దేశ యువతకు మార్గదర్శిగా నిలిచాయన్నారు. పాకిస్థాన్ వెన్నుపోటు పొడిస్తే తిరిగి పాక్‌కు మూడు చెరువుల నీళ్ళు తాగించి పాక్‌ను మట్టికరిపించిన ఘనత అటల్‌కు దక్కుతుందని చెప్పుకొచ్చారు. ఒక దేశం నుండి మరొక దేశానికి.. ఢిల్లీ నుంచి లాహోర్‌కు బస్‌లో వెళ్లిన మొదటి ప్రధాని మోదీ అని తెలిపారు. స్వర్ణ చతుర్భుజి పేరుతో దేశ వ్యాప్తంగా రోడ్ల విస్తరణ చేసిన ఘనత ఆయనది అని అన్నారు. దేశ ప్రగతిలో తనదైన ముద్ర వేసుకున్న మహానుభావుడన్నారు. దేశ యువతకు అటల్ జీ జీవితం ఒక స్ఫూర్తి అనితెలిపారు. నేడు వాజ్‌పేయికు యావత్ దేశం ఘనంగా నివాళి అర్పిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# సైదాపూర్ మండలంలో పరువు హత్య



కరీంనగర్, డిసెంబర్25 (జనంసాక్షి) : కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో పరువు హత్య కలకలం సృష్టించింది. కేసు వివరాలను హుజూరాబాద్ ఏసీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక ఇటీవల చనిపోయింది. కడుపునొప్పి తాళలేక బాలిక ఆత్మహత్య చేసుకుందని ఆమె తల్లిదండ్రులు ఈనెల 14న పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. ఇది పరువు హత్యగా తేల్చారు. బాలిక అదే గ్రామానికి చెందిన ఓ యువకుడిని ప్రేమించడాన్ని ఆమె తల్లిదండ్రులు తట్టుకోలేకపోయారు. బలవంతంగా పురుగుల మందు తాగించి, గొంతునులిమి హతమార్చారు. బాలిక తల్లిదండ్రులను అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

# నగరంలో విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్‌లు

- తాగి వాహనాలు నడపరాదని పోలీసుల హెచ్చరిక

హైదరాబాద్, డిసెంబర్ 25 (జనంసాక్షి) : నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు ప్రారంభించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. బుధవారం ప్రారంభమైన ఈ తనిఖీలు డిసెంబర్ 31వ తేదీ వరకు కొనసాగనున్నాయి. వరుసగా రెండోరోజూ తనిఖీలు చేపట్టారు. ఓఆర్ఆర్‌పైనా తనిఖీలకు సిద్ధమయ్యారు. నగరంలో 120 ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు ఉంటాయని హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. బుధవారమే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో 304 మందిని పట్టుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 304 మంది వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో నగర వాసులకు పలు సూచనలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, పది వేల రూపాయల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం పబ్‌లకు వెళ్లే వారు తమ డ్రైవర్లను వెంట తీసుకెళ్లాలని కమిషనర్ తెలిపారు. లేదంటే క్యాబ్ బుక్ చేసుకుని ప్రయాణించాలని సూచించారు. సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా సెలబ్రేషన్స్ చేసుకోవాలని పేర్కొన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# రోడ్డు ఉన్న ...బస్సు లేదు




సారంగాపూర్ డిసెంబర్ 25(జనం సాక్షి) : సారంగాపూర్ మండలంలోని కంకేట గ్రామానికి రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్సు లేకపోవడంతో గ్రామస్తులు ఆందోళన దిగారు. నిర్మల్ నుండి గొల్లమాడకు బస్సు వెళుతున్న తమ గ్రామానికి రాకపోవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై బైఠాయించి తమ నిరసనను తెలిపారు. వెంటనే ఆర్టీసీ అధికారులు స్పందించి మా కంకట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి ప్రయాణికులకు ఇబ్బంది పడకుండా చూడాలని వాపోయారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ సుకుమార్ రాహుల్ నవీన్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 3వ రోజుకు చేరిన జర్నలిస్టుల రిలేనిరహార దీక్ష



నిర్మల్ బ్యూరో, డిసెంబర్25 (జనంసాక్షి) : ఇళ్ల స్థలాల కోసం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్ డి ఓ కార్యాలయం ముందు చేపట్టిన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రిలేనిరహార దీక్ష గురువారం నాటికి 3వ రోజుకు చేరుకున్నాయి. ఈదీక్షలకు గురువారం పలుఉద్యోగ సంఘ నాయకులు మైనార్టీ ఎంప్లాయిస్ యూనియన్, డెమొక్రటిక్ టీచర్ల యూనియన్, సినీరంగ కళాకారుల సంఘం, బిసి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు డా,,కృష్ణంరాజు, డా,అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డా,రామకృష్ణ, బిజెపి నాయకులు అయ్యన్నగారి భూమయ్య, అడేపు సుధాకర్, తెలంగాణ ఏక్తాసొసైటీ అధ్యక్షుడు ముజాయిజ్ తదితరులు సంగీభావం తెలిపారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయ మైన డిమాండ్లు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, గత ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో,ఉండటానికి ఇళ్లు లేక అద్దె ఇళ్ళల్లో జీవనం కొనసాగిస్తున్నారని,వారికి వెంటనే ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వివిధ పత్రికలజర్నలిస్టులు, ప్రింట్, ఎలక్ట్రానిక్, ఉర్దూ పాత్రికేయులు పాల్గొన్నారు.

# 'ఈ-వేస్ట్' విషపూరితం



సాంకేతిక జాలంలో బ్రతుకుతున్న మనం ఈ యుగంలో, ప్రతి నవీకరణ మరి కొంత విషాన్ని సృష్టిస్తోంది. ఇది ఎలక్ట్రానిక్ వ్యర్థాలు లేదా 'ఈ-వేస్ట్' పిలవబడే విషం. ఈ-వేస్ట్ ఒక గందరగోళమైన విరోధ భాసాన్ని కలిగి ఉంది ప్రతిదానిలో బంగారం ఉంటుంది. కానీ. అదే సమయంలో విషం కూడా ఉంటుంది. విలువైన లోహాలు, దుర్లభ మూలకాలతో సహా, ఈ వస్తువులు విసిరివేయబడినప్పుడు వాటిలోని వ్యర్థాలలో దాగి ఉండే విషపూరిత పదార్థాల వల్ల మానవ ఆరోగ్యం అలాగే పర్యావరణానికి తీవ్రమైన ప్రమాదాన్ని కూడా కలిగిస్తున్నాయి. ఈ సమస్య యొక్క స్థాయిని అర్థం చేసుకోవడానికి, మనం ఒక్క క్షణం ఆగి, శాస్త్రీయ ఆధారాలతో కూడిన గణాంకాలు మనకు చెప్పే కథను వినాలి.

**పరిమాణం, వాస్తవం:** ఈ-వేస్ట్ ప్రపంచంలో వేగంగా పెరిగే ఘన వ్యర్థాల ప్రవాహాలలో ఒకటిగా గుర్తించబడింది. 2022లో, ఇది శ్రద్ధతో లెక్కించిన తర్వాత, అంతర్జాతీయ కమ్యూనిటీ 62 మిలియన్ టన్నుల ఈ-వేస్ట్ ను నమోదు చేసింది. మనం దీన్ని వ్యక్తిగత స్థాయికి తీసుకువస్తే, ప్రపంచంలోని ప్రతి మనిషి సగటున 7.8 కిలోల ఈ-వేస్ట్ ను ఉత్పత్తి చేస్తున్నారు. ప్రస్తుత పోకడల ప్రకారం, 2030 నాటికి ఈ-వేస్ట్ ఉత్పత్తి 82 మిలియన్ టన్నులకు చేరుకోవచ్చని అంచనా. ఇది 2010 తర్వాత 82 శాతం పెరుగుదలని సూచిస్తుంది. ఉత్పత్తి జీవిత కాలం. విడుదలైన ప్రతి కొత్త స్మార్ట్ ఫోన్ లేదా ల్యాప్టాప్ మోడల్, వేగంగా పాతబడే పాత మోడల్ యొక్క వినాశనానికి సంకేతం.

**నిర్వహణలోని విఫలత - నియంత్రణ లేని వ్యర్థాలు :** అత్యంత భీతిజనక గణాంకాలు ఈ పెరిగే సమస్యను నిర్వహించడంలో మన విఫలతను హైలైట్ చేస్తుంది. 2022లో ఉత్పత్తి చేయబడిన 62 మిలియన్ టన్నులలో, 22.3 శాతం మాత్రమే సరియైన పద్ధతిలో సేకరించ బడి, రీసైకిల్ చేయబడింది. అంటే, సుమారు 48 మిలియన్ టన్నుల ఈ-వేస్ట్, దాని గమ్యం గురించి అధికారికంగా నమోదు చేయబడలేదు. ఈ వ్యర్థాలలో చాలా వరకు చివరకు ల్యాండ్ బిల్లులో కనిపించవచ్చు, సాధారణ వ్యర్థాలతో కలిసి పోతాయి, లేదా తరచుగా అక్రమంగా దిగుమతి చేసుకోబడి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అనధికారికంగా ప్రాసెస్ చేయబడతాయి. ఈ-వేస్ట్‌లోని విషపూరిత పదార్థాలు కేవలం స్థానిక సమస్య కాదు. అవి వాయు, నీటి కాలుష్యం ద్వారా పర్యావరణంలోకి ప్రవేశిస్తాయి. ఒక మూల నుండి దూర ప్రాంతాల వరకు నిరాఘాటంగా ప్రయాణించ గలవు. ఆసియా అత్యధిక ఈ-వేస్ట్ ను ఉత్పత్తి చేస్తుంది (2022లో 30 మిలియన్ టన్నులు), అయితే యూరోప్ లో ప్రతి వ్యక్తికి అత్యధిక మొత్తాన్ని (17.6 కిలోలు) ఉత్పత్తి చేస్తుంది. ఈ మార్పిడి అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలోకి ఎలా జరుగుతుందో చూపిస్తుంది. ఇక్కడ అనుకూలమైన నియంత్రణలు లేవు. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్ఓ) అంచనా ప్రకారం, 2020లో 16.5 మిలియన్ల మంది పిల్లలు పారిశ్రామిక రంగంలో పని చేస్తున్నారు. వీటిలో వ్యర్థ ప్రాసెసింగ్ ఒక ఉపరంగం. ఈ-వేస్ట్ రీసైక్లింగ్ లో ఎంత మంది పాల్గొంటున్నారో తెలియదు, కానీ వారి చిన్న చేతులు చిన్న భాగాలను వేరు చేయడానికి సహాయపడతాయి, అయితే విషపూరిత పదార్థాలకు వారి ఎక్స్ పోజర్ ను పెంచుతాయి.

**ఆర్థిక వ్యవస్థకు నష్టం :** ఈ-వేస్ట్ పారిశ్రామిక వ్యవస్థ మరొక విరోధాభాసాన్ని కలిగి ఉంది. ఇది ఒక విలువైన వనరు. కానీ అది విపత్తుగా మారుతుంది. 2022లో ఉత్పత్తి చేయబడిన 62 మిలియన్ టన్నుల ఈ-వేస్ట్‌లో 91 బిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన ముడి పదార్థాలు ఉన్నాయి. ఈ విలువలో ఇత్తడి, బంగారం, వెండి పాలడియం వంటి లోహాలు ఉంటాయి. ఉదాహరణకు, స్మార్ట్ ఫోన్లు మరియు పర్సనల్ కంప్యూటర్లలో బంగారం గాఢత ఒక టన్ను ఈ-వేస్ట్ కు 140 గ్రాముల వరకు ఉంటుంది, ఇది చాలా సాధారణ బంగారం ఖనిజం కంటే చాలా ఎక్కువ. అయితే, పర్యావరణానికి అనుకూలమైన రీసైక్లింగ్ ద్వారా 19 బిలియన్ డాలర్లు మాత్రమే తిరిగి పొందడానికి అవకాశం ఉంది. అంటే, సుమారు 72 బిలియన్ డాలర్ల విలువైన పదార్థాలు నష్టపోయాయి. అసమర్థమైన రీసైక్లింగ్ ప్రక్రియ ద్వారా నాశనం చేయబడ్డాయి. బంగారం లేదా కోబాల్ట్ రీసైకిల్ చేయడం వాటిని ఖనిజం నుండి తీయడం కంటే శక్తి సమర్థతను 80 శాతం వరకు తగ్గిస్తుంది, కానీ సరైన సదుపాయాలు లేకపోవడం వల్ల ఈ అవకాశం వృథా అవుతోంది.

చివరగా, ఈ ఆధునిక సాంకేతిక వ్యర్థాలను విలువైన వనరులుగా మార్చడానికి మాత్రమే మార్గం ఉంది. మనం కొనుగోలు చేసే విధానం, మనం రూపొందించే విధానం మరియు మనం విసర్జించే విధానం అన్నింటినీ పునరాలోచన చేయాలి. భవిష్యత్తు తరాల ఆరోగ్యం, మన గ్రహం భద్రత ఆ పునరాలోచనపై ఆధారపడి ఉంటాయి.

**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

## ఆరావళి పర్వత శ్రేణి..

# భారతదేశ పర్యావరణానికి ప్రాణాధారం!

భారతదేశ భౌగోళిక చరిత్రలో అరావళి పర్వత శ్రేణికి ఉన్న ప్రాముఖ్యత అపారమైనది. గుజరాత్ నుంచి రాజస్థాన్, హర్యానా మీదుగా ఢిల్లీ వరకు సుమారు 800 కిలోమీటర్ల పొడవున విస్తరించిన అరావళి పర్వతాలు కేవలం కొండల శ్రేణి మాత్రమే కాకుండా, ఉత్తర భారతదేశ వాతావరణ సమతుల్యతకు, నీటి భద్రతకు, జీవ వైవిధ్యానికి, మానవ నాగరికత అభివృద్ధికి మూలస్తంభంగా నిలుస్తున్నాయి. భూగర్భ శాస్త్రవేత్తల అధ్యయనాల ప్రకారం అరావళి పర్వతాల వయస్సు సుమారు 1.5 నుంచి 2.5 బిలియన్ (150?250 కోట్ల) సంవత్సరాలు. ఇవి హిమాలయాల కంటే ఎంతో పురాతనమైనవి. హిమాలయాలు సుమారు 5 కోట్ల సంవత్సరాల క్రితం ఏర్పడితే, అరావళి పర్వతాలు భూమి మొదటి భూభాగాల నిర్మాణానికి సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. భారత భూభౌతిక సర్వే సంస్థ ప్రకారం అరావళి శ్రేణి ప్రీ కాంబ్రియన్ కాలానికి చెందినది.

అరావళి పర్వతాల ప్రధాన పాత్ర థార్ ఎడారి విస్తరణను అడ్డుకోవడంలో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ పర్వత శ్రేణి లేకపోతే రాజస్థాన్‌లోని ఎడారి ప్రభావం హర్యానా, ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ వరకు విస్తరించే ప్రమాదం ఉంది. ప్రస్తుతం అరావళి తూర్పు ప్రాంతాల్లో పశ్చిమ రాజస్థాన్‌తో పోలిస్తే 30 నుంచి 40 శాతం ఎక్కువ వర్షపాతం నమోదవుతోంది. పశ్చిమ రాజస్థాన్‌లో వార్షిక వర్షపాతం 200 మిల్లీమీటర్లకు తక్కువగా ఉండగా, తూర్పు రాజస్థాన్‌లో అది 500 నుంచి 700 మిల్లీమీటర్ల వరకు ఉంటుంది.

వాతావరణ నియంత్రణలో అరావళి కీలక పాత్ర పోషిస్తోంది. థార్ ఎడారి నుంచి వీచే వేడి గాలులను అడ్డుకోవడం ద్వారా ఢిల్లీ?ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతను సగటున 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గించడంలో ఈ పర్వతాలు సహాయపడుతున్నాయి. అరావళి అటవీ ప్రాంతాలు కార్బన్ డయాక్సైడ్‌ను అధికంగా శోషించి గాలి కాలుష్యాన్ని 15 నుంచి 25 శాతం వరకు తగ్గిస్తున్నాయని పర్యావరణ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

నీటి భద్రత పరంగా అరావళి ప్రాధాన్యం మరింత కీలకం. ఈ ప్రాంతంలోని రాళ్లు పగుళ్లతో ఉండటం వల్ల వర్షపు నీరు భూమిలోకి చొచ్చుకుపోయి భూగర్భ జలాలను పునఃభరణ చేస్తుంది. రాజస్థాన్‌లో భూగర్భ జలాల పునఃభరణలో సుమారు 70 శాతం వరకు అరావళి ప్రాంతాలే ఆధారంగా ఉన్నాయని నివేదికలు సూచిస్తున్నాయి. బనాస్, లూనీ, సాబర్మతి వంటి నదులు అరావళి నుంచే జన్మించాయి. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో అరావళి సమీపంలో ఉన్న ప్రాంతాల్లో భూగర్భ జల మట్టం ఇతర ప్రాంతాల కంటే 20 నుంచి 30 శాతం ఎక్కువగా ఉంది.

జీవ వైవిధ్య పరంగా అరావళి ఒక ముఖ్యమైన పర్యావరణ కేంద్రం. ఈ ప్రాంతంలో 300కు పైగా వృక్ష జాతులు, 200కు పైగా జంతు జాతులు ఉన్నాయి. చిరుతలు, హైనా, నీలగాయ్, నక్కలు, అరుదైన భారతీయ తోడేళ్లు వంటి జంతువులకు ఇది సహజ నివాసం. ఢిల్లీకి పచ్చి ఊపిరితిత్తులుగా అరావళి అటవీలు పనిచేస్తున్నాయి.

చరిత్రపరంగా కూడా అరావళి పర్వతాలకు గొప్ప ప్రాధాన్యం ఉంది. ఇండస్ లోయ నాగరికత కాలంలోనే అరావళి ప్రాంతాల్లో తామ్ర గనుల వినియోగం జరిగినట్లు ఆధారాలు లభించాయి. రాజస్థాన్‌లోని ఖేత్రీ తామ్ర గనులు సుమారు 4000 సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నాయి. ఈ పర్వతాలు సహజ రక్షణ కవచంగా, ఖనిజ సంపదగా, నీటి వనరుగా ప్రాచీన నాగరికతలకు ఆధారంగా నిలిచాయి.

ఖనిజ సంపద పరంగా అరావళి దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా ఉంది. భారతదేశంలో ఉత్పత్తయ్యే జింక్‌లో సుమారు 90 శాతం, మార్బుల్‌లో 95 శాతం రాజస్థాన్ నుంచే వస్తున్నాయి. అయితే ఇదే ఖనిజ సంపద కారణంగా అక్రమ గనుల తవ్వకం



పెరిగి పర్యావరణానికి తీవ్రమైన నష్టం జరుగుతోంది. గత 50 సంవత్సరాలలో అరావళి అటవీ కవచంలో సుమారు 30 శాతం నష్టం జరిగింది. హర్యానాలో అయితే దాదాపు 60 శాతం వరకు పచ్చదనం తగ్గిపోయింది. ఈ పరిస్థితి కొనసాగితే ఢిల్లీ ప్రాంతంలో గాలి కాలుష్యం 25 శాతం వరకు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే భారత సుప్రీంకోర్టు అరావళి పర్వతాలను పర్యావరణపరంగా సున్నితమైన ప్రాంతంగా ప్రకటించింది.

ఇటీవలి ఉపగ్రహ అధ్యయనాల ప్రకారం అరావళి పరిధిలో భూమి వినియోగంలో తీవ్ర మార్పులు చోటుచేసుకున్నాయి. గత రెండు దశాబ్దాలలో అరావళి ప్రాంతాల్లో నిర్మాణ కార్యకలాపాలు 40 శాతం కంటే ఎక్కువగా పెరిగాయి. దీని వల్ల సహజ నీటి ప్రవాహ మార్గాలు అడ్డంకులకు గురవుతున్నాయి. అరావళి అటవీ కవచం మరో 20 శాతం తగ్గితే ఢిల్లీ?ఎన్‌సీఆర్ ప్రాంతంలో హీట్ వేవ్ రోజులు సంవత్సరానికి 10 నుంచి 15 రోజులు పెరిగే ప్రమాదం ఉంది. ఒక హెక్టార్ అరావళి అడవి సంవత్సరానికి 6 నుంచి 8 టన్నుల కార్బన్ డయాక్సైడ్‌ను శోషించే సామర్థ్యం కలిగి ఉంది. ఇప్పటికే రాజస్థాన్‌లోని కొన్ని అరావళి ప్రాంతాలు డార్క్ జోన్లుగా ప్రకటించబడ్డాయి. ఇది భూగర్భ జల సంక్షోభ తీవ్రతను సూచిస్తోంది. ఈ పరిస్థితులు కొనసాగితే గ్రామీణ వలసలు పెరిగి పట్టణాలపై జనాభా ఒత్తిడి అధికమవుతుంది. అందువల్ల అరావళి పరిరక్షణ పర్యావరణ అంశం మాత్రమే కాకుండా సామాజిక, ఆర్థిక, జాతీయ భద్రతకు సంబంధించిన అంశంగా మారింది.

2. అరావళి పర్వతాల పరిరక్షణ అంటే కేవలం కొండలను కాపాడటం కాదు. అది వాతావరణాన్ని రక్షించడం, నీటి వనరులను కాపాడటం, భవిష్యత్ తరాల జీవన భద్రతను నిర్ధారించడం. కోట్ల సంవత్సరాలుగా భూమిని కాపాడుతున్న ఈ పర్వత శ్రేణిని నిర్లక్ష్యం చేస్తే దాని ప్రభావాలను దేశం తీవ్రమైన విధంగా ఎదుర్కోవాల్సి వస్తుంది. అరావళి ఉన్నంత కాలం ఉత్తర భారతదేశానికి జీవన రేఖ కొనసాగుతుందన్నది నిర్వివాద సత్యం.

అరావళి ప్రాంతంలో జరుగుతున్న మైనింగ్ కార్యకలాపాలు రోజురోజుకు పెరుగుతుండటం భారతదేశ పర్యావరణానికి తీవ్రమైన హెచ్చరికగా మారింది. అక్రమ, అశాస్త్రీయ గనుల తవ్వకాల వల్ల కొండల నిర్మాణం పూర్తిగా ధ్వంసమవుతోంది. దీని ప్రభావంగా భూగర్భ జలాల పునఃభరణ తగ్గిపోతోంది. నీటి కొరత కారణంగా గ్రామీణ ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. మైనింగ్ వల్ల ఉత్పత్తయ్యే ధూళి కణాలు గాలిలో కలసి శ్వాసకోశ వ్యాధులను పెంచుతున్నాయి. ఆస్థమా, ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మ సమస్యలు ప్రజల్లో పెరుగుతున్నాయి. గనుల తవ్వకాల కారణంగా అటవీ కవచం నశించిపోతూ జీవ వైవిధ్యం తగ్గిపోతోంది. అడవి జంతువులు తమ నివాసాలను కోల్పోయి మానవ నివాసాల వైపు రావడం వల్ల మానవ వన్యప్రాణి సంఘర్షణలు పెరుగుతున్నాయి. నేల సారవంతం తగ్గిపోవడంతో వ్యవసాయ దిగుబడులు పడిపోతున్నాయి. దీంతో రైతుల ఆదాయం తగ్గి ఆహార భద్రతకు ముప్పు ఏర్పడుతోంది. వర్షపు నీరు నేలలోకి చొచ్చుకుపోవడం తగ్గిపోవడం వల్ల వరదలు, ఎండలు రెండూ పెరుగుతున్నాయి. మైనింగ్ వల్ల విడుదలయ్యే విషపూరిత పదార్థాలు నీటిని కలుషితం చేస్తున్నాయి. ఇది దీర్ఘకాలంలో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అరావళి పర్వతాలు ధ్వంసమైతే థార్ ఎడారి విస్తరణ వేగవంతమవుతుంది. దీని వల్ల ఉత్తర భారతదేశంలో ఉష్ణోగ్రతలు పెరిగి వాతావరణ అసమతుల్యత ఏర్పడుతుంది. కాలుష్యం పెరగడం వల్ల నగరాల్లో జీవన నాణ్యత క్షీణిస్తుంది. భవిష్యత్ తరాలకు సహజ వనరులు అందకుండా పోయే ప్రమాదం ఉంది. అందువల్ల నియంత్రణ లేని మైనింగ్‌ను వెంటనే అడ్డుకోవడం అత్యవసరం. పర్యావరణ పరిరక్షణ లేకుండా జరిగే అభివృద్ధి భారతీయ సమాజానికి వినాశన మార్గమే అవుతుంది. అరావళి పరిరక్షణ అంటే భారతీయ ప్రజల ఆరోగ్యం, నీరు, భవిష్యత్తును కాపాడటమే.

**డా. రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
**కాకతీయ విశ్వవిద్యాలయం**

# ప్రజాస్వామ్య వికేంద్రీకరణ - పంచాయతీరాజ్ వ్యవస్థ

జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయపడినట్లు భారతదేశం గ్రామాల్లోనే నివసిస్తున్నది. కాబట్టి గ్రామ స్వరాజ్యం నెలకొనాలంటే అట్టడుగు స్థాయిలోని ప్రజాస్వామ్యంలో స్థానిక ప్రజలు భాగస్వామ్యం తప్పనిసరి. మన దేశంలో ప్రాచీన కాలం నుండే గ్రామ స్థాయిలో ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ కొనసాగుతున్నదని చెప్పవచ్చు. కౌటుల్యుని అర్థశాస్త్రంలో గ్రామాధికారుల గురించి, మెగస్తనీస్ ఇండికాలో పాటలీపుత్ర నగర పాలన గురించి పేర్కొన్నారు చోళులు స్థానిక స్వపరిపాలనకు పెద్దపీట వేశారు. బ్రిటిష్ వలస పాలన కాలంలో రిప్పన్ స్థానిక ప్రభుత్వాల ఏర్పాటుకు కృషి చేశాడు. అనంతరం భారత ప్రభుత్వం కూడా స్థానిక ప్రభుత్వాలకు సంబంధించి రాజ్యాంగంలో నిబంధన 40 ప్రకారం గ్రామ పంచాయితీల ఏర్పాటుకు అవకాశం కల్పించింది.

గ్రామీణాభివృద్ధి ద్వారానే భారతదేశం అభివృద్ధి సాధ్యమవుతుందన్న ఉద్దేశ్యంతో 1952లో సాముదాయక అభివృద్ధి కార్యక్రమాన్ని(సీడీపీ), 1953లో (ఎన్ఈఎస్) జాతీయ విస్తరణ కార్యక్రమాన్ని ప్రారంభించి వాటి అమలు తీరును పరిశీలించి స్థానిక ప్రభుత్వాల ఏర్పాటుకు సంబంధించిన సూచనలు చేయడానికి గాను బల్వంతరాయ్ మెహతా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటి సిఫార్సుల మేరకు దేశంలో మూడంచెల పంచాయితీ రాజ్ వ్యవస్థను నెలకొల్పడం జరిగింది. అనంతరం జనతా ప్రభుత్వం అశోక్ మెహతా కమిటీని ఏర్పాటుచేసి స్థానిక ప్రభుత్వాల ఏర్పాటుకు గల మరిన్ని సూచనలను తీసుకోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం 1980వ దశకంలో అనేక కమిటీలను, కమిషన్లను వేసి పంచాయితీ రాజ్ వ్యవస్థలోని లోపాలను తెలుసుకొని వాటిని పరిష్కరించే ప్రయత్నం చేసింది. చివరకు 1993లో 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పంచాయితీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ బద్ధతను కల్పించడం జరిగింది.

పంచాయతీరాజ్ వ్యవస్థ నిజమైన ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు ప్రతీక, ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు కాబట్టి భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజల వల్ల, ప్రజల కొరకు, ప్రజల చేత ఏర్పాటు చేయబడ్డ స్థానిక ప్రభుత్వాలు ప్రజా చైతన్యానికి నిదర్శనం అని చెప్పవచ్చు. అయితే వాస్తవంలో మాత్రం పంచాయితీరాజ్ వ్యవస్థలోని వివిధ స్థాయిలకు సమాంతరంగా మరికొన్ని సంస్థలు కొనసాగడం వల్ల పంచాయితీరాజ్ వ్యవస్థల యొక్క లక్ష్యాలు హరించి వేయబడుతున్నాయని ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల చేత ఎన్నికైన స్థానిక ప్రభుత్వాలు చేసే పనులను ఈ సమాంతర వ్యవస్థలు చేయడం వల్ల వాటి మధ్య అధికారం, నిధులు, ఆధిపత్యం వంటి అనేక అంశాలలో ఘర్షణ నెలకొని స్థానిక ప్రాంత అభివృద్ధికి విఘాతం కలిగే ప్రమాదముందని స్థానిక ప్రతినిధులు తరచూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థలో**

1. జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్తు,
2. మండల స్థాయిలో మండల పరిషత్,
3. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితీ వ్యవస్థలు ఏర్పాటు చేయబడ్డాయి.

ప్రతి స్థాయిలో అధికారాలు, విధుల పరంగా స్పష్టమైన విభజన ఉండటమే కాకుండా వాటి మధ్య సమన్వయ యంత్రాంగాన్ని కూడా 73 వ సవరణ చట్టంలో పేర్కొనబడటం వల్ల వీటి మధ్య ఎలాంటి ఘర్షణ లేదు.

నిజానికి మన దేశంలో 73వ రాజ్యాంగ సవరణ రావడానికి ముందు నుండే కొన్ని సమాంతర సంస్థలు కొనసాగుతున్నాయి. ఉదా.. ఉమ్మడి అటవీ యాజమాన్య సంస్థ, నీటి వినియోగదారుల సమూహం. అయితే ఈ సవరణ అనంతరం అనేక రాష్ట్రాలలో విభిన్న రకాల సమాంతర సంస్థలు ఏర్పాటు కాబడ్డాయి. ఉదా.. కేరళలో ఎక్స్పర్ట్ కమిటీలు, హిమాచల్ ప్రదేశ్లో విజిలెన్స్ కమిటీలు, హర్యానాలో గ్రామ వికాస సమితి, ఉత్తర ప్రదేశ్లో సైట్ ఇంప్లిమెంటేషన్ కమిటీలు, రాజస్థాన్లో వాటర్షెడ్ కమిటీలు, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణాలో జన్మభూమి, స్వయం సహాయక బృందాలు, వెలుగు కార్యక్రమం, మహిళా సమాఖ్యలు, సాగునీటి సంఘాలు, సహకార సంఘాలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు అనేకం ఏర్పడి పంచాయితీరాజ్ వ్యవస్థకు




సమాంతరంగా కొనసాగుతున్నాయి.

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 73 వ రాజ్యాంగ సవరణ చట్టంలో పంచాయితీలకు 29 అంశాలను నిర్ధారించడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ అంశాలను యథాతథంగా అమలుచేసేందుకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలు చేయడం జరుగుతున్నది. మన రాష్ట్రంలో పంచాయితీరాజ్ వ్యవస్థ సామాన్య ప్రజలు రాజకీయాలలో క్రియాశీలకంగా పాల్గొనేందుకు ఒక బలమైన సాధనంగా ఉపయోగపడుతున్నది. మహిళలు, షెడ్యూల్డ్ కులాల, తెగలు, వెనుకబడిన తరగతులకు చట్టబద్ధంగా రాజకీయ ప్రవేశాన్ని కల్పించినందువల్ల ఈ వర్గాల సమస్యలు చాలా వరకు పరిష్కరించబడుతున్నాయి.

పంచాయితీరాజ్ వ్యవస్థలు స్థానిక పంచాయితీ సమస్యల, పరిష్కారం మొదలు శాశ్వత అభివృద్ధి కార్యక్రమాల వరకు ప్రజల అవసరాలను తీర్చడానికి దోహదపడుతున్నాయి. అయితే మన రాష్ట్రంలో ప్రతి దశలోను స్థానిక ప్రభుత్వాలకు సమాంతరంగా మరికొన్ని సంస్థలు ప్రభుత్వంచే నెలకొల్పబడి స్థానిక సంస్థల అధికారాలను హరించి వేస్తున్నాయన్న విమర్శనను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

జిల్లా స్థాయిలో జిల్లా ప్రజాపరిషత్ క్రియాశీల సంస్థ కాని రాష్ట్ర ప్రభుత్వం దీనికి సమాంతరంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థవంటి సంస్థలను పాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసుకున్నది. కాని వాస్తవంలో ఈ సంస్థలు జిల్లా పరిషత్ అధికారాలను లాగేసుకున్నాయి. జిల్లా పరిషత్ ద్వారా అమలు చేయాల్సిన కార్యక్రమాలను ఈ ఏజెన్సీలు అమలు చేస్తున్నాయి. కేంద్రం నుండి, ప్రపంచ బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థల నుండి గ్రామీణాభివృద్ధికి గాను వచ్చే నిధులను నేరుగా ఈ ఏజెన్సీలకు పంపడం, ఇందులో పూర్తిగా ప్రభుత్వ అధికారులు మాత్రమే ఉండటం వల్ల ప్రజల అవస రాలు, సమస్యల తీవ్రతను చెప్పే ప్రజా ప్రాతినిధ్యం లేనందున అధికా రులు తమ విచక్షణ ఆధారంగా నిధులను ఖర్చు చేయడం జరుగుతున్నది.

రాష్ట్రంలో మొదట పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి రెండూ ఒకే మంత్రిత్వ శాఖ పరిధిలో ఉండేవి. అందువల్ల గ్రామీణాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను పంచాయితీరాజ్ వ్యవస్థ అమలు చేసేది. కాని వివిధ కారణాల వల్ల గ్రామీణాభివృద్ధి విభాగాన్ని పంచాయితీరాజ్ నుంచి వేరుచేసి ప్రత్యేక మంత్రిత్వ శాఖను, అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఫలితంగా పంచాయితీరాజ్ వ్యవస్థ రాజకీయ అలంకరణగా ఉంది. నిధులు లేకపోవడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు కుంటుబడుతున్నాయి. గ్రామీణ పేదరిక నిర్మూలన లక్ష్యంగా రూపొందించిన ఇందిరా క్రాంతి పథకం. సాంఘీక భద్రతను చేకూర్చే పెన్షన్లు వంటివి పంచాయితీరాజ్ పరిధిలో లేకపోవడం శోచనీయం. ఎంపిల్యాడ్స్ వంటి పథకాలు కూడా జిల్లా కలెక్టర్ పరిధిలోనే ఉండడం వంటి అనేక అంశాలను పరిశీలిస్తే జిల్లా స్థాయిలోనే పంచాయితీరాజ్ పాలనను అభివృద్ధి కార్యక్రమాలను వేరుచేసినట్లు కనిపిస్తున్నది.

మండల స్థాయిలో నిజానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పంచాయితీరాజ్ వ్యవస్థలో మండల పరిషత్ ఎగ్జిక్యూటివ్ అధికారి అయినప్పటికి మండల పరిషత్ అధ్యక్షుడు ప్రతి కార్యక్రమాన్ని పర్యవేక్షించవచ్చు. ప్రభుత్వం మండల స్థాయిలో ఒక రాజకీయ వ్యవస్థను, ప్రభుత్వం యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామమే అయినప్పటికీ ఇదే స్థాయిలో సమాంతరంగా మరికొన్ని సంస్థలను కూడా ఏర్పాటు చేయడం వల్ల మండల పరిషత్ అధికారాలు తగ్గిపోయాయి. ఉదా.. ఇందిరా క్రాంతి పథకం అమలుకు గాను మండల స్థాయిలో మండల కో-ఆర్డినేటర్ నియామకం, మండల సమాఖ్యలు, మహిళా సమాఖ్యలు, వికలాంగుల సమాఖ్యల ఏర్పాటు వంటివి పంచాయితీరాజ్ వ్యవస్థ పరిధిలో లేవు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యక్రమాలను మండల, గ్రామ స్థాయిలో అమలు చేయడానికి కాంట్రాక్టు ప్రాతిపదికన ఏర్పాటు చేసిన యంత్రాంగం ఉండటం, ప్రభుత్వ ధనానికి ఎంత వరకు జవాబుదారితనం ఉన్నట్లని స్థానిక ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.

నిర్ణీత కాలంలో ఎన్నికలు జరగకపోవడం వల్ల స్థానిక సంస్థలు ప్రభుత్వ ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగడం మరో సమస్య. పంచాయితీరాజ్ చట్టం ప్రకారం ప్రతి 5 సం.కు ఒకసారి ఎన్నికలు తప్పనిసరిగా జరగాలి. కాని ఈ నిబంధనకు విరుద్ధంగా వివిధ కారణాల వల్ల ప్రత్యేక అధికారుల పాలనను కొనసాగిస్తుండటం వల్ల ప్రజాస్వామ్య వికేంద్రికరణ పై విమర్శలు తలెత్తుతున్నాయి. ప్రజా ప్రతినిధులు లేకపోవడం వల్ల స్థానిక సంస్థలు బలహీనపడుతున్నాయి. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళే నాయకత్వం లేకపోవడం, అధికారులు పని ఒత్తిడి వల్ల గ్రామాల్లో తిరిగి వారి సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించలేకపోతున్నారన్న విమర్శ కూడా కలదు.

పంచాయతీరాజ్ కు సమాంతరంగా వున్న సంస్థలు నిజానికి మొత్తం ప్రజలకు ప్రాతినిధ్యం వహించవు. ఉదా.. సాగునీటి సంఘాలు సాగునీటి సమస్యను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటాయి. అదేవిధంగా స్వయం సహాయక బృందాలు మహిళలకు మాత్రమే అవకాశాన్ని కల్పించడం, మరికొన్ని సంస్థలు కొంతకాలం మాత్రమే కొనసాగడం, ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఈ సంస్థలు మారడం, సరైన నియంత్రణ, పర్యవేక్షణ లేకపోవడం వల్ల జవాబుదారీతనం బాధ్యత లేకపోవడం, నిధుల కొరత వంటి కారణాల వల్ల ఈ సమాంతర సంస్థలు పంచాయితీరాజ్ వ్యవస్థకు ప్రత్యామ్నాయం అని ఖచ్చితంగా చెప్పలేం. అందువల్ల ప్రభుత్వం పంచాయితీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదే సమయంలో సమాంతర సంస్థలకు కూడా అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించడం శుభపరిణామమే అని చెప్పవచ్చు. 1. ఉదా.. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అనంతరం గ్రామ పంచాయితీలో మహిళా స్వయం సహాయక బృందాలు, గ్రామ సర్పంచ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన తాగునీటి శుద్ధి ప్లాంట్ విజయవంతమైంది. 2. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం గంగదేవిపల్లి దేశంలో పంచాయితీరాజ్ వ్యవస్థకు మార్గదర్శకంగా ఉంది. ఈ గ్రామ అభివృద్ధిలో గ్రామపంచాయితీ వ్యవస్థ, గ్రామంలోని అనేక సంఘాలు ఉమ్మడిగా పాల్గొంటున్నాయి. 3. అనంతపురం జిల్లా నల్లమడ మండలంలోని చిన్న రామన్నగిరి పల్లెలో నీటి వినియోగదారుల సంఘం, గ్రామ పంచాయితీ సంయుక్తంగా సాగునీటి అభివృద్ధిలో భాగస్వాములయ్యాయి. పంచాయతీ రాజ్ భావన ఒక మహోన్నత ఆశయ సాధనకు ఉద్దేశించింది. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు, గ్రామ స్వరాజ్యం సాధించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం కనపడుతుంది. అయితే పంచాయితీరాజ్ వ్యవస్థలోని లోపాలను సంస్కరించి నూతన విధానాలను ప్రవేశపెట్టి ప్రజల సమస్యలకు పరిష్కారాలను చూపాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. దీనికిగాను అవసరమయితే ఇతర సంస్థల సహకారం తీసుకోవడం మంచిదే కాని ఈ సంస్థలు మన ప్రజాస్వామ్య ప్రతిబింబమైన స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రభుత్వం, ప్రజాసంఘాలు ప్రజలు సంయుక్తంగా గ్రామీణాభివృద్ధిలో పాలు పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.



**డా. హరీష్.పి**
**డైరెక్టర్, పర్ఫెక్ట్ అకాడమీ**
**హైదరాబాద్**
**8985313100**

# కాకతీయుల అభివృద్ధి మోడల్
## వ్యవసాయమే ఆర్థిక వ్యవస్థకు పునాది

భారత చరిత్రలో అనేక రాజవంశాలు పాలించాయి. కానీ ప్రజల జీవన స్థితిగతులను కేంద్రంగా పెట్టుకుని పాలన సాగించిన రాజవంశాలు చాలా అరుదు. అలాంటి అరుదైన పాలనకు స్పష్టమైన ఉదాహరణ కాకతీయుల వంశం. క్రీ.శ. 1000 నుండి 1323 వరకు తెలంగాణ-ఆంధ్ర ప్రాంతాలను పాలించిన కాకతీయులు తమ పాలనలో వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ, ప్రజల జీవన విధానాలను ఒకే దారిలో సమన్వయం చేశారు. వారి రాజధాని ఓరుగల్లు కేవలం రాజకీయ కేంద్రంగా కాకుండా, ఆర్థిక స్వావలంబనకు ప్రతీకగా నిలిచింది.

**వ్యవసాయం - పాలనకు మూలస్తంభం :** కాకతీయుల పాలనలో వ్యవసాయం కేవలం ఉపాధి రంగం మాత్రమే కాదు, రాజ్య ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా నిలిచింది. వర్షాధార ప్రాంతమైన ఈ భూభాగంలో నీటి కొరత ప్రధాన సమస్యగా ఉండేది. దీనిని అధిగమించేందుకు కాకతీయులు చెరువుల నిర్మాణాన్ని రాజ్య విధానంగా అమలు చేశారు. నీరు ఉంటేనే భూమి బతుకుతుందన్న స్పష్టమైన అవగాహనతో వారు ముందుకు సాగారు.

**వేలాది చెరువులు - నీటి భద్రతకు పునాది :** చరిత్ర ఆధారాల ప్రకారం కాకతీయుల కాలంలో సుమారు 40 వేల నుండి 50 వేల వరకు చిన్నా పెద్ద చెరువులు తవ్వించబడ్డాయి. ప్రతి గ్రామానికి ఒక చెరువు ఉండాలనే లక్ష్యంతో ఈ నిర్మాణాలు జరిగాయి. పాకాల చెరువు, రామప్ప చెరువు వంటి మహత్తర జలాశయాలతో పాటు, గ్రామస్థాయిలోని చెరువులు వ్యవసాయానికి ప్రాణాధారంగా నిలిచాయి. వీటి వల్ల వర్షపు నీరు నిల్వ అయి, భూగర్భ జలాలు పెరిగాయి.

**వ్యవసాయ ఉత్పత్తిలో విప్లవాత్మక వృద్ధి :** చెరువుల వ్యవస్థ ఫలితంగా సాగుభూమి విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తి సుమారు 30 నుంచి 40 శాతం వరకు పెరిగినట్టు చరిత్రకారుల అంచనా. ఒకే పంటకు పరిమితమైన రైతులు రెండు పంటలు పండించే స్థితికి చేరుకున్నారు. వరి, జొన్న, సజ్జలతో పాటు పత్తి వంటి వాణిజ్య పంటల సాగు విస్తరించింది. ఇది గ్రామీణ సంపద సృష్టికి దారి తీసింది.

**రైతు కేంద్రంగా పన్నుల విధానం :** కాకతీయుల పాలనలో రైతుపై అధిక పన్నుల భారం లేకుండా చూసేవారు. పంట దిగుబడిని బట్టి పన్నులు నిర్ణయించడం, కరువు సమయాల్లో సడలింపులు ఇవ్వడం వంటి విధానాలు రైతులకు భద్రత కల్పించాయి. వ్యవసాయం లాభదాయకంగా మారడంతో గ్రామ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైంది. రైతు రాజ్యానికి భారంగా కాకుండా రాజ్యానికి బలం అయ్యాడు.

**వ్యవసాయం నుంచి పరిశ్రమల దాకా :** పత్తి ఉత్పత్తి పెరగడంతో వస్త్ర పరిశ్రమ విస్తరించింది. నూలు వడకడం, బట్టలు నేయడం వంటి పనులు గ్రామీణ స్థాయిలోనే జరిగాయి. మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు లభించాయి. అలాగే బంగారం, వెండి, రాగి వంటి లోహాలతో వ్యవసాయ పనిముట్లు, ఆభరణాలు తయారయ్యాయి. వ్యవసాయం పరిశ్రమలకు ముడిసరుకుగా మారగా, పరిశ్రమలు ఉపాధికి మార్గం అయ్యాయి.

**వాణిజ్యం - మిగులు ఉత్పత్తికి విస్తృత మార్గం :** వ్యవసాయంలో మిగులు ఉత్పత్తి రావడంతో అంతర్గత వాణిజ్యం ఊపందుకుంది. గ్రామ హాట్లు, పట్టణ మార్కెట్లు విస్తరించాయి. మోతుపల్లి వంటి నౌకాశ్రయాల ద్వారా విదేశీ వ్యాపారం కూడా జరిగింది. నాణేల వినియోగం వాణిజ్య లావాదేవీలను సులభతరం చేసింది. వ్యవసాయం, పరిశ్రమ, వాణిజ్యం ఒకదానితో ఒకటి ముడిపడి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయి.

**సమగ్ర విశ్లేషణ - నేటికీ మార్గదర్శకం :** కాకతీయుల పాలనను లోతుగా పరిశీలిస్తే వారు అభివృద్ధిని పై నుండి క్రిందికి తీసుకురాలేదని స్పష్టమవుతుంది. గ్రామం నుంచి రాజ్యం దాకా అభివృద్ధిని తీసుకెళ్లారు. చెరువుల నిర్మాణం ద్వారా వారు కేవలం సాగునీటిని కాదు, కరువుకు ఎదురొడ్డి నిలబడే శక్తిని సమాజానికి అందించారు. వ్యవసాయ ఉత్పత్తి పెరగడం వల్ల ఆహార భద్రత సాధ్యమైంది. ఆహార భద్రత వల్ల ప్రజల్లో భయం తగ్గి, సామాజిక శాంతి నెలకొంది.

వ్యవసాయం ఆధారంగా పరిశ్రమలు ఎదగడం వల్ల గ్రామీణ ప్రాంతాలు ఆర్థికంగా బలోపేతమయ్యాయి. పట్టణాలకు మాత్రమే పరిమితమైన అభివృద్ధి కాకుండా, గ్రామం కూడా సంపద సృష్టిలో భాగస్వామిగా మారింది. నేటి కాలంలో అభివృద్ధి అంటే కేవలం కాంక్రీటు నిర్మాణాలేనన్న భావనకు కాకతీయుల పాలన ఒక ప్రశ్నను విసురుతుంది. వ్యవసాయం, నీటి సంరక్షణను విస్మరించి నిజమైన అభివృద్ధి సాధ్యమా? అందుకే కాకతీయుల పాలనను చరిత్ర పుస్తకాల్లోని ఒక అధ్యాయంగా మాత్రమే చూడకూడదు. అది నేటి పాలకులకు, విధాన నిర్ణయకర్తలకు ఒక జీవంత పాఠం. వ్యవసాయ కేంద్రిత, ప్రజా సంక్షేమ ఆధారిత అభివృద్ధి మోడల్‌నే సుస్థిర భవిష్యత్తుకు మార్గమని కాకతీయులు శతాబ్దాల క్రితమే నిరూపించారు.

**డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
**పౌర సంబంధాల అధికారి, కేయూ**

## మెరైన్ కమాండోగా ఎంపికైన జక్కు చందుకు ఆకునూరు గ్రామస్తుల సన్మానం



**చేర్యాల, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** ఆకునూరు గ్రామానికి చెందిన జక్కు చందు మెరైన్ కమాండోగా ఎంపికైన సందర్భంగా గ్రామస్తుల సమక్షమంలో ఆకునూరు సర్పంచ్ కొమ్ము రవి, గ్రామ మాజీ సర్పంచ్ కరెడ్ల మాధవరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు, మాజీ సర్పంచ్ వెలగల రఘువీర్ , మాజీ ఎంపిటిసి పల్లె కనకయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు, బోయిని రాజు, జంబుల వెంకటు రెడ్డి వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామానికి యువత ఆదర్శంగా ఉండాలని, యువకులు మంచి మార్గంలో నడిచి, గ్రామానికి, ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. జక్కు చందు ఇండియన్ ఆర్మీలో సెలెక్ట్ అయినందుకు సంతోషంగా ఉందని, రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు.

## ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయం



**తాండూరు, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని మెథడిస్ట్ చర్చ్, మిరకల్ గాస్పల్ చర్చ్ మరియు రాజీవ్ కాలనీలో క్రైస్తవ సోదర, సోదరీమణులతో కలిసి క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పవిత్ర మాసంలో ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది క్రిస్టియన్ లు ఈ పండగ జరుపుకుంటున్నారు.ఏసు ప్రభువు ఎంతో మంచి సందేశాన్ని ప్రపంచానికి అందించారు. ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను, క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజన్నారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలి, అందరూ సంతోషంగా ఉండాలన్నారు. ఈ వేడుకలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్ పేయ్ జయంతి వేడుకలు



**మహేశ్వరం, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయ్ జయంతి వేడుకలను మహేశ్వరం మండలం బీజేపీ అధ్యక్షుడు యాదిష్ ఆధ్వర్యంలో గురువారం మహేశ్వరం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం మహేశ్వరం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు బీజేపీ నాయకులు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చ జాతీయ కార్యదర్శి బస్వ పాపయ్య గౌడ్ మాట్లాడుతూ...అటల్ బిహారీ వాజ్ పేయ్ గొప్ప నాయకుడన్నారు.నేటి రాజకీయ నాయకులందరూ అటల్ బిహారీ వాజ్ పేయ్ రాజకీయ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.బీజేపీ పార్టీ బలోపేతం కోసం వాజ్ పేయ్ నిరంతరం క ృషి చేసిన మహనీయుడన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, నాయకులు కుండే వెంకటేష్, అయిల్ల యాదయ్య గౌడ్,పోతర్ల సుదర్శన్ యాదవ్,శ్రావణ్,బుగ్గని యాదయ్య, బుగ్గని శంకర్, భరత్, ముయ్యాడ శివ కుమార్,గణేష్, సాయి,నాగేశ్వర్, యాదయ్య, నర్సింహ, పాండు, పలువురు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## చేర్యాలలో కాటమయ్య రక్షణ కవచం వాడకంపై శిక్షణ



**చేర్యాల, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** కాటమయ్య రక్షణ కవచం వాడకంపై గురువారం చేర్యాల పట్టణం లోని ఎల్లమ్మ గుడి ఆవరణలో చేర్యాల, కొమురవెల్లి మండలాల పరిధిలోని వివిధ గ్రామాల కల్లు గీత కార్మికులకు కేజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (కాటమయ్య రక్షణ కవచం రాష్ట్ర కో ఆర్డినేటర్) బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి పంపిణీ చేస్తున్న కాటమయ్య రక్షణ కవచంను తీసుకున్న ప్రతి కల్లు, గీత కార్మికుడు మోకులను విదిగా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. తాటి చెట్టు పై నుంచి జారినా కింద పడకుండా గీత కార్మికులకు ఎలాంటి ప్రాణ హాని ఉండదని, ప్రతి కల్లు గీత కార్మికుడు సేఫ్టీ కిట్లని వాడాలని కోరారు, ఈ శిక్షణ కార్యక్రమంలో అబ్కారీ ఎస్ఐ సువర్ణ , కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, జనగామ జిల్లా కాటమయ్య రక్షణ కవచం కో ఆర్డినేటర్ బాల్నే వెంకట మల్లయ్య, సిద్దిపేట జిల్లా కాటమయ్య రక్షణ కవచం (కోఆర్డినేటర్) బండకింది అరుణ్, ట్రైనర్స్ కుర్ర ఉప్పలయ్య,బాల్నే కార్తీక్, అనగొని నర్సింలు, ఆకుల కనకయ్య, పోతుగంటి లింగం, వడ్లకొండ వెంకటేష్, అబ్కారీ శాఖ సిబ్బంది పరిదు, శ్రీకాంత్, శ్రీలత, సాయి సంపత్, పర్శ రాములు,కేజీకేఎస్ నాయకులు గుడాల గణేష్, నేరెళ్ళ నరేష్, గడ్డమీది ఐలయ్య, వడ్లకొండ సంజీవులు, మంతపూరి నర్సయ్య, కొయ్యడ బాలయ్య, గడ్డమీది నరేష్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**నవాబుపేట్, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** గ్రామంలోని ఉన్న సమస్యలను పూర్తిగా తీర్చి దిద్దనమే లక్ష్యం అంటూ నూతన సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన గాజుల గూడెం నరసింహారెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ కొంపల్లి యాదవ రెడ్డి గురువారం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను శ్యామలంగా పూర్తి చేసిన ప్రభుత్వమే కాంగ్రెస్ పార్టీ నవాబుపేట్ మండల కేంద్రంలో ఉన్నటువంటి సిసి రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, సీసీ కెమెరాలు, తప్పకుండా సమస్యలు తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను తప్పకుండ నెరవేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నటువంటి మొట్టమొదటి ఇచ్చిన హామీ మహిళలకు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్లు కరెంటు ఉచితం,



రైతుబంధు, రైతు బీమా అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అందజేస్తుందని ఆయన అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నటువంటి నవాబుపేట్ గ్రామాన్ని సస్యశ్యామలంగా ఆదర్శ గ్రామాన్ని చేస్తానని తెలిపారు. గ్రామంలో సిసి రోడ్లు పూర్తిగా గత రెండు సంవత్సరాలలో చిట్టి గిద్ద పెట్రోల్ బంక్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు సిసి రోడ్లు, వీధిలైట్లు సంక్రాంతి వరకు నిర్మించేందుకు ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి చేయని పనులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పూర్తిగా తెలంగాణ రాష్ట్రాన్ని తశ్యామలంగా ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేరుస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామం ప్రత్యేక అధికారి జ్యోతి,పంచాయతీ కార్యదర్శి నవనీత, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, బి బ్లాక్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, నాయకులు సీనియర్ లీడర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఐ చర్చిలో భారతి సిమెంట్ ఆధ్వర్యంలో భక్తులకు పాల వితరణ



**మెదక్, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** ఆసియా ఖండంలోని రెండవ అతిపెద్ద చర్చ్ సీఎస్ఐ చర్చ్ లో క్రిస్మస్ సందర్భంగా భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివస్తుంటారు. భక్తుల కోసం భారతి సిమెంట్ ఆధ్వర్యంలో చర్చి ప్రాంగణంలో రామలింగేశ్వర ట్రేడర్స్ ఆధ్వర్యంలో ప్రొప్రైటర్ లింగమూర్తి సౌజన్యంతో ఉచితంగా పాల వితరణ చేపడుతున్నారు ఈ కార్యక్రమాన్ని గత 14 సంవత్సరాల నుండి భారతి సిమెంట్ కార్పొరేషన్ ద్వారా ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామని పి కొండల్ రెడ్డి అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్ మీడియాతో మాట్లాడుతూ . భక్తులు వేకువజామున చర్చికి రావడంతో భక్తుల కోసం చర్చి ప్రాంగణంలో పాలను భక్తులకు ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు క్రిస్మస్ రోజున ఉదయం నాలుగు గంటల నుండి పాల వితరణ కార్యక్రమం 10 గంటల వరకు జరుగుతుందనిన్నారు. కార్యక్రమానికి భక్తుల నుండి విశేష స్పందన వస్తుందని చాలా సంతోషంగా ఉందని అన్నారు.. క్రిస్మస్ రోజున సంగారెడ్డిజిల్లాతో పాటు అలాగే తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో వివిధ జిల్లాలో కూడా ఈ కార్యక్రమాన్ని చేపడతామని వెల్లడించారు. మొదటి ఆరాధన అనంతరం రెవరెండ్ శాంతయ్య భారతి సిమెంట్ కేకు ను కట్ చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా భారత్ సిమెంట్ నిర్వాహకులు మేరీ క్రిస్మస్ హ్యాపీ హ్యాపీ క్రిస్మస్ అంటూ భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పి కొండల్ రెడ్డి, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్ నాగేశ్వరరావు, బ్రాంచ్ హెడ్ గంగాధర్ రెడ్డి డిప్యూటీ మేనేజర్ సునీల్, మెదక్ మార్కెటింగ్ సునీల్ రెడ్డి తోపాటు భారతి సిమెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు



**యాచారం, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** యాచారం కేంద్రంలో గురువారం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి 101వ జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బిజెపి నాయకులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నడికుడి కృష్ణ మాట్లాడుతూ వాజ్పాయి నిస్వార్ధంగా దేశాభివ ృద్ధికి క ృషి చేశారని తెలిపారు. మాజీ ప్రధానిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఈశ్వర్ పటేల్, కొండాపురం నాగరాజు, విషంశెట్టి సంతోష్ గుప్తా, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలి

- మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నర్సింహా యాదవ్

**శామీర్‌పేట, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** నట్టల నివారణ మందులను గొర్రెల కాపరులు సద్వి నియోగం చేసుకోవాలని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహా యాదవ్ అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మున్సి పాలిటీ కేశవరంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘము (జిఎంపీఎస్) మండల అధ్యక్షుడు బొమ్మలపల్లి శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో గొర్రె లకు, మేకలకు నట్టల నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమానికి గొర్రెల మేకల పెంపకం దారుల సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి ఎక్కాల దేవి కొమురయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహా యాదవ్ లు విచ్చేసి మందు లను వేశారు. అనంతరం వారు మట్కాడుతూ.. నట్టల నివారణకు ప్రభుత్వం ఉచితంగా పంపిణి చేసే మందులను తప్పకుండ వాడాలన్నారు. గొర్రెలు, మేకలకు ప్రతి



ఆరు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులను వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపి మంద శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్, విశ్వకర్మ సంఘం ప్రెసిడెంట్ బాలకృష్ణ, జగన్ గూడా మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బండి జగన్నాథం, వెటర్నరీ డాక్టర్ వాసుదేవ రెడ్డి, ఎల్ఎస్ఏ బాలయ్య, ఆనంద రెడ్డి, గొర్రెల కాపరులు మహేష్, యాదయ్య, చంద్రయ్య, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యమ్మ గూడ గ్రామ అభివృద్ధికి కృషి



**మహేశ్వరం, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** మాణిక్యమ్మగూడ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని మాణిక్యమ్మ గూడ గ్రామ సర్పంచ్ జెన్నాపల్లి పద్మ కృష్ణ అన్నారు.గురువారం మాణిక్యమ్మ గూడ గ్రామంలోని 2,3,4 వార్డులలో నీటి కొరతను తీర్చడానికి 2 బోర్లు వేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పద్మ కృష్ణ మాట్లాడుతూ...గ్రామంలో ఉన్న నీటి సమస్యను,సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాణిక్యమ్మ గూడ ఉప సర్పంచ్ దేవరంపల్లి దయాకర్ రెడ్డి,పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ జెన్నాపల్లి యాదయ్య,సత్తయ్య, స్వరూప, లక్ష్మీ, శ్రీనివాస్ గౌడ్,యాదమ్మ,శ్రీనివాస్ రెడ్డి,చంద్రయ్య,వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## యేసు క్రీస్తు బోధనలు ఆదర్శనీయం



**పటాన్‌చెరు, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** శాంతి, సౌభ్రాత ృత్వం, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆదర్శనీయం, అనుసరణీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చిట్కుల్ పరిధిలోని బ్యులా, ఎంవీ చర్చిలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి వికలాంగులకు నిత్యావసర సరుకులు, వ ృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ మానవుడిగా ప్రజల మధ్యనే నడయాడి సమాజానికి శాంతి సందేశం అందించిన దయామయుడు యేసుక్రీస్తు అని కొనియాడారు.క్రీస్తు చూపిన శాంతి మార్గం సర్వ మానవాళికి సూార్తే దాయకమని, ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ప్రేమ, జాలి, దయా గుణాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో బ్యూలా చర్చి నిర్వాహకులు ప్రకాష్ రావు, రాజ్యలక్ష్మి, ఎంవీ చర్చి నిర్వాహకులు శ్రీమాన్, వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు రవి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి, రజక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు గోపాల్, రాజ్ కుమార్, గౌరి శంకర్, అనిల్, నిర్వాహకులు, క్రైస్తవ నాయకులు, సోదర, సోదరీమణులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు చేయూతనివ్వాలి



**శామీర్‌పేట్, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం బీజేపీ నాయకులు ఒక వృద్ధాశ్రమంలో పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేశారు. ఒక గొప్ప నాయకుడికి నివాళిగా ఒక సామజిక సేవా కార్యక్రమం చేశామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బోయిని శివ బీజేవైఎం మేడ్చల్ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్, దేశం పవన్ గౌడ్ సీనియర్ లీడర్, బిజెపి వంగ కిరణ్ రెడ్డి, అనిల్ రెడ్డి, కార్తీక్ రెడ్డి,దుర్గా ప్రసాద్,విష్ణు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**రాజోలి, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం రాజోలి మండలంలోని ఆయా గ్రామాల చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలను విద్యుత్ దీపాలు, పూలతో ఆకర్షణీయంగా అలంకరించారు. తూర్పు గార్లపాడు గ్రామంలో ఉదయం నుంచే భక్తులు చర్చికు తరలివచ్చి ఏసు క్రీస్తుకు ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం పాస్టర్ సులోమాన్ మాట్లాడుతూ..క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రజలందరూ



సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని, గ్రామాల్లో ఐక్యత, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఏసు దేవుడిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.

# మిర్జంపల్లి తండాలో క్రీడా సందడి

- శ్రీమోతి మాత టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్

**మొగుడంపల్లి, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** మొగుడంపల్లి మండల పరిధిలోని మిర్జంపల్లి తండాలో శ్రీ మోతి మాత ఆధ్వర్యంలో గ్రామస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను మొగుడంపల్లి మండల సర్పంచ్ రాజు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. గ్రామ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ టోర్నమెంట్‌లో విజేతకు రూ.41,111 నగదు బహుమతితో పాటు ట్రోఫీ, ద్వితీయ విజేతకు రూ.21,111 నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందజేయనున్నట్లు తెలిపారు. ప్రవేశ ఫీజు రూ.1,500గా నిర్ణయించారు.మ్యాచ్‌లు 8 ఓవర్లతో నిర్వహించబడతాయని, ప్రతి బౌలర్ రెండు ఓవర్లు మాత్రమే వేయాలని, ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు విధించారు. ఫైనల్ మ్యాచ్ 10 ఓవర్లతో నిర్వహించనున్నారు. అంపైర్ నిర్ణయమే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్, ఉత్తమ బ్యాట్స్‌మన్, ఉత్తమ బౌలర్‌కు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జాదవ్ సుభాష్, నాయక్ నెనావత్ హరిసింగ్, కర్బారి, అంగోత్ రూప్‌సింగ్, మాజీ సర్పంచ్‌లు బానోత్ గోపాల్, జాదవ్ నారాయణ, మాజీ ఉప సర్పంచ్ అంగోత్ చందర్, ఉప సర్పంచ్ ఖేతావత్ రమేష్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. టోర్నమెంట్



విజయవంతానికి స్పాన్సర్లు, నిర్వాహకులు విశేషంగా కృషి చేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# క్రిస్మస్ బందోబస్తును పరిశీలించిన జిల్లా ఎస్పీ



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** మెదక్ పట్టణంలోని ప్రసిద్ధ మెదక్ చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు స్వయంగా పరిశీలించారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు చర్చ్‌కు తరలివచ్చే అవకాశం ఉన్నందున, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చర్చ్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమీక్షించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. చర్చ్ ప్రాంగణం, ప్రధాన ప్రవేశ ద్వారాలు, పార్కింగ్ ప్రాంతాలు, పరిసర రహదారులపై నిరంతర నిఘా కొనసాగించాలని సిబ్బందికి సూచించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. అలాగే మహిళలు, పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పండుగ వాతావరణంలో ప్రజలు శాంతియుతంగా వేడుకలు నిర్వహించుకునేందుకు పోలీస్ శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రంగా నాయక్, సీఐలు రాజశేఖర్ రెడ్డి, మహేష్, సందీప్ రెడ్డి, కృష్ణమూర్తి, రంగ కృష్ణ, అలాగే ఎస్సైలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలు దేశానికి చిరస్మరణీయం



**మల్దకల్, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101 వజయంతిని గురువారం మండల కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు పండ్లను పంపిణీ చేశారు.జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూఅటల్ బిహారీ వాజ్‌పేయి భారత రాజకీయాల్లో ఒక అపూర్వమైన నాయకుడు అని కవి హృదయంతో రాజకీయాల్లోకి వచ్చి,దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహానేత అని కొనియాడారు. వాజ్‌పేయి ఆదర్శాలను అనుసరించి ప్రజాసేవలో ముందుకు సాగాలని,ఆయన చూపిన మార్గమే దేశానికి శ్రేయస్కరమని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అక్కల రమాదేవి,జిల్లా కార్యదర్శి దామ నాగరాజు,జిల్లా కార్యదర్శి తిమ్మన్న,జిల్లా కౌన్సిలర్ నెంబర్ రెడ్డప్ప,దామ వెంకటేశు,మల్దకల్,తిమ్మప్ప, తిమ్మప్ప,కిషోర్ రాంబాబు, వాసిరెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, జంగం రాజశరా, రంగస్వామి, విజయ గౌడు, శివశంకర్ గౌడ్,రవి యాదవ్,తాయప్ప,మహిళ మోర్చా భారతి తదితరులు పాల్గొన్నారు.

## వాజ్‌పేయ్ సేవలు చిరస్మరణీయం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్



**సంగారెడ్డి, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** దేశ రాజకీయాలలో అటల్ బిహారీ వాజ్ పాయ్ చేసిన సేవలు చిరస్మరణీయమని దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ పేర్కొన్నారు. వాజపేయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా బీరంగూడలో పట్టణ ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో అదెల్లి రవీందర్ పాల్గొని మాట్లాడారు. దేశానికి ప్రధానిగా వాజ పాయ్ చేసిన సేవలు చిరస్మరణీయమని భారత ప్రజల గుండెల్లో వాజ్ పాయ్ నిలిచిపోయారని ఆయన అన్నారు. ప్రధానిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని తెలిపారు. ప్రధానిగా వాజపేయి గ్రామాల్లో రోడ్లు వేయడానికి ప్రధాని సదక్ యోజన కార్యక్రమం, ప్రజల దాహార్తి తీర్చడానికి స్వజలదరా పతకం, నిరుపేదలకు ఆహారం అందించేందుకు అంత్యోదయ పతకాలు అమలు చేసి ప్రజలకు మేలు చేసిన ఘనత వాజ్ పాయ్ దే అన్నారు. అలాంటి మహానుభావునికి ఘనమైన నివాళులు అనిపించామని కొనియాడారు. ఈకార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, కార్యదర్శి రఘు పటేల్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి తులసి, రమాదేవి, సునీత, పాండురంగరావ్, మహందర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో రైతుల వ్యవసాయ భూములకు ముప్పు

- మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీతో పొలాల్లోకి నీరు
- రైతుల ఆవేదన



**హుస్నాబాద్, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహమ్మద్‌పూర్ గ్రామంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ గ్యాస్ కిట్ లీక్ కావడంతో రైతుల వ్యవసాయ భూములకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైప్‌లైన్ లీకేజీ కారణంగా దాదాపు పది మీటర్ల వరకు గుంత ఏర్పడి, అక్కడి నుంచి భారీగా నీరు బయటకు ప్రవహించి పొలాల్లోకి చేరింది. దీంతో నాట్లు వేసేందుకు సిద్ధం చేసిన పంట పొలాలు పూర్తిగా మునిగిపోయాయని రైతులు వాపోతున్నారు.
లీకేజీ వల్ల బయటకు వచ్చిన నీరు సమీపంలోని చెరువు నుంచి పొలాల వైపు వెళ్లడంతో మరిన్ని వ్యవసాయ భూములు మునిగే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ ఘటన జరిగి వారం రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు ఇప్పటికీ పట్టించుకోకపోవడంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "ఎవరైనా అధికారులు చెబితే చర్యలు తీసుకుంటాం" అంటూ మీనా మేషాలు లెక్కబెడుతున్నారని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.
అలాగే కాంట్రాక్టర్ కూడా నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తూ, రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకుని, మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీని వెంటనే రిపేర్ చేసి పంట పొలాలను కాపాడాలని రైతులు విజ్ఞప్తి చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీధర్‌తో పాటు రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నాపూర్‌లో పారిశుధ్య పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్



**శివ్వంపేట, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** మండల పరిధిలోని చెన్నాపూర్ సర్పంచ్ ఆకుల కొమురయ్య గ్రామంలో పలు అభివృద్ధి పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. నూతనంగా ఎన్నికైన బీ ఆర్ ఎస్ సర్పంచ్ కొమురయ్య గ్రామంలోని పలు విధులల్లో చెత్త చేదారాలను తొలగించి, మురికి కాలువలను శుభ్రం చేయించారు. పలు ప్రధాన కూడళ్ల వద్ద చెత్త కుప్పలను తొలగింప జేశారు. డోజర్ ట్రాక్టర్ సహాయం ఎత్తు వంపులను సరి చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొమురయ్య మాట్లాడుతూ నాపై విశ్వాసం ఉంచి నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, గ్రామ అభివృద్ధి విషయంలో రాజీ లేకుండా శ్రాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మళ్ల శ్రీలత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బోళ్ల భారతి భిక్షపతి, ఆకుల యాదగిరి, వెంకట్ రెడ్డి, సత్తిష్ యాదవ్, ఎరుకలి ఎల్లమ్మ సాయిలుతో పాటు నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎకరానికి 20వేల పంట నష్టపరిహారం అందించాలి

- 90 శాంతం సబ్సిడీపై పనిముట్లు అందించాలి
- చెరుకు టన్నుకు 6 వెలు గిట్టుబాటు ధర కల్పించాలి
- మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పృథ్విరాజ్



**సంగారెడ్డి, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** వివిధ పంటలు నష్టపోయిన రైతులు ఎకరానికి 20వేల నష్టపరిహారం అందించాలని మాజీ రా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ పేర్కొన్నారు. గురువారం సదాశివపేట పట్టణంలో ఆయన మాట్లాడుతూ... అకాల వర్షాలతో రాష్ట్రంలోని రైతులు పంట నష్టపోయి అయోమయంలో ఉన్నారని రైతులను ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వెలు వెంటనే అందించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వ్యవసాయ పనిముట్లపై 90 శాతం సబ్సిడీ ఇచ్చి రైతులకు ఆదుకోవాలన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ కు విత్తనాలపై సబ్సిడీ ఇవ్వాలని, చెరుకు పంటకు టన్నుకు 6 వెలు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన అన్నారు. ధరణి లో జరిగిన అవకతకలు వెంటనే పరిష్కరించి రైతులను ఆదుకోవాలన్నారు. జొన్నలు ఎకరానికి 20 కింటలు కొనుగోలు చేయాలి డిమాండ్ చేశారు. ఈనెల 23న జరిగిన రైతు దినోత్సవ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, జైపాల్, మానయ్య, కుమార్ , రవీందర్ పాల్గొన్నారు.

## చర్చి ప్రాంగణంలో డ్రగ్స్‌పై అవగాహన




**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** మెదక్ పట్టణంలోని ప్రసిద్ధ చర్చ్ ప్రాంగణంలో సాంటా వేషాన్ని ధరించి డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్న వ్యక్తిని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు కలుసుకుని మాట్లాడారు. ఈ సందర్భంగా డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహిస్తున్నారని జిల్లా ఎస్పీ అడగగా, తన ప్రాణ స్నేహితుడు మత్తు పదార్థాలకు బానిసై ప్రాణాలు కోల్పోయిన బాధాకర సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, అందుకే సమాజంలో ముఖ్యంగా యువతలో డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆ వ్యక్తి వివరించారు. డ్రగ్స్ వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం ఎలా నష్టపోతుందో ప్రజలకు తెలియజేయడమే తన ఉద్దేశమని ఆయన తెలిపారు. సాంటా వేషం ధరించడం ద్వారా పిల్లలు, యువత దృష్టిని ఆకర్షించి, వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి మత్తు పదార్థాల ప్రమాదాలను వివరించగలుగుతున్నానని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు అతని ప్రయత్నాన్ని అభినందిస్తూ, డ్రగ్స్ వ్యతిరేక ప్రచారం సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. అలాగే డ్రగ్స్ నిర్మూలనలో పోలీస్ శాఖతో పాటు ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ అన్నారు.

## అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

- తృటిలో తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం



**మక్తల్, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రహదారి పక్కనున్న పొలాల్లోకి దూసుకెళ్లి తృటిలో ఘోర రోడ్డు ప్రమాదం తప్పిన సంఘటన ఊట్కూర్ మండల పరిధిలోని చిన్నపొర్ల కొల్లూరు మద్యలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని కొల్లూరు గేట్ సమీపంలో మక్తల్ నుంచి నారాయణపేటకు వెళ్తుండగా ఒక్కసారిగా బస్ కమాన్ పట్టిలు తప్పాయి. దీంతో బస్సు పొలాల్లోకి దూసుకెళ్లింది. డ్రైవర్ కళ్ళప్ప చాక చక్యంగా వ్యవహరించడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఇందులో దాదాపు 20 మంది వరకు ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటన లో పలువురి కు చిన్న చిన్న గాయాలు అయినట్లు తెలుస్తోంది. పెద్ద ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## విద్యార్థులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** బాలానగర్ మండలం కేతి రెడ్డి పల్లి పెట్రోల్ పంపు వద్ద జరిగిన బస్సు బోల్తా పడిన ప్రమాదంలో గాయాల పాలైన షాద్ నగర్ బుగ్గా రెడ్డి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విద్యార్థులను మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం పరామర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వైద్యులతో మాట్లాడి వారికి చికిత్స అందించాలని కోరారు. మహబూబ్ నగర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్,ఆర్.టి.ఓ రఘులు దగ్గరుండి పర్యవేక్షించారు. విద్యార్థినిలకు షాద్‌నగర్ పట్టణంలో గల బుగ్గారెడ్డి ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స అందించి వారికి భోజనం చేయించి పండ్లు అందించి వారి స్వస్థలాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించి వారిని పంపించడం జరిగింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని డాక్టర్లతో నిర్ధారించుకున్న తర్వాత వారిని వారి స్వస్థలాలకు పంపించినట్లు రెవెన్యూ అదరపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు.ఆర్.టి.ఓ రఘు వారికి వాహనం ఏర్పాటు చేసి పంపించారు. బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి చౌరస్తా వద్ద సర్ఫ్ కంపెనీ సమీపంలో శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో స్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. నారాయణపేట జిల్లా మరికల్ గ్రామానికి చెందిన మణికంఠ ప్రైవేటు కళాశాల విద్యార్థులు, అదే గ్రామానికి చెందిన రిషి హై స్కూల్ బస్సులో హైదరాబాద్‌లోని జలవిహార్‌కు వెళుండగా ఈ ప్రమాదం జరిగింది. ముందుగా వెళ్తున్న వాహనాన్ని తప్పించబోయే క్రమంలో డ్రైవర్ అదుపు తప్పడంతో బస్సు రోడ్డుపై బోల్తా పడింది. బస్సులో మొత్తం 47 మంది విద్యార్థులు ఉండగా, పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్వల్పంగా గాయపడిన 6 గురు విద్యార్థులను వెంటనే షాద్ నగర్ బుగ్గారెడ్డి తరలించి చికిత్స అందించారు.

## గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

- పెద్ద దగడ సర్పంచ్ ఉడుతల భాస్కర్



**చిన్నంబావి, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్ద దగడ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన ఉడుతల భాస్కర్ మరుక్షణమే గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నారు. గ్రామంలో బస్ స్టాప్ దగ్గర నుండి గూడెం రోడ్డు వరకు ఇరువైపులా కంపచెట్లు పెరగడంతో బాటసారులు, వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతుండడంతో తన సొంత ఖర్చుతో జెసిబిని ఏర్పాటు చేసి కంపచెట్లను తొలగించడం జరిగింది. అదేవిధంగా గ్రామ వీధుల గుండా ఉన్న చెత్తను సైతం తీసివేయాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదేశించడం జరిగింది. తక్షణమే గ్రామ పురవీధులలో కంపచెట్లు ఉండడం వెంటనే తొలగించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నరేష్ యాదవ్, పరుశరం, మధు గౌడ్, యుగేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** నూతన సంవత్సర వేడుకలు శాంతి యుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ సూచించారు డిసెంబర్ 31,2025 అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నారాయణపేట జిల్లాలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగ కుండా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు చేపడు తున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించుకోవడం ప్రతి ఒక్కరి హక్కేనని, అయితే ఆ ఆనందం ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూ డదని పేర్కొన్నారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

### అనుమతి లేని వేడుకలు, ర్యాలీలపై నిషేధం

నూతన సంవత్సర వేడుకల పేరుతో జిల్లాలోని ప్రధాన కూడళ్లలో కేకులు కట్ చేయడం, బైక్ ర్యాలీలు నిర్వహించడం, అనుమతి లేకుండా పార్టీలను ఏర్పాటు చేయడం,డీజేలు భారీ సౌండ్ బాక్సులతో శబ్ద కాలుష్యం సృష్టించడం వంటి చర్యలు చట్టరీత్యా నిషేధించబ డినవని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ నిషేధాలను ఉల్లంఘించిన వారిపై పోలీస్ పరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు చట్టపరమైన శిక్షలు విధించబడతాయని హెచ్చరించారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.

### కుటుంబంతో కలిసి ఇంట్లోనే వేడుకలు

జిల్లా ప్రజలందరూ నూతన సంవత్సరాన్ని తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవంగా, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా పోలీసుల తరఫున విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని,తల్లిదండ్రులు తమ పిల్లలపై తగిన పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ప్రజల క్షేమమే పోలీసుల ప్రధాన



ధ్యేయమని, యువత క్షేమమే సమాజ భవిష్యత్తని భావించి ఈ సూచనలు జారీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, భద్రతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## మత సామరస్యాన్ని పాటించాలి

- క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపిన అరుణ్



**వీపనగండ్ల, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు కాంగ్రెస్ యువ నాయకులు జూపల్లి అరుణ్ పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని పండుగలను సమానంగా పాటిస్తూ మతసామరాసాన్ని పాటిస్తున్న దేశం భారతదేశం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకోవడం, క్రిస్మస్ పండగ సందర్భంగా ప్రజలకు కానుకలు అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నక్క విష్ణు, గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ, గ్రామ ఉపసర్పంచ్ బాలపీరు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముదిగొండ గోపి, కావలి మహేష్, యాదయ్య, బాలపీరు, కృష్ణయ్య, బాబు, పాల్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఏసుక్రీస్తు దీవెనలు గ్రామ ప్రజల పైన ఉంటూ అందరూ సుఖసంతోషాలతో ఉండాలని జూపల్లి అన్నారు.

# రాతి కట్టడాలతో నూతనత్వం

- చరిత్ర సృష్టించనున్న మేడారం...
- ఏడు వేలకు పైగా గిరిజన సంప్రదాయ చిత్రాలు
- విశాలమైన రోడ్ల విస్తరణ
- వందల కోట్లతో అభివృద్ధి పనులు
- సమ్మక్క సారలమ్మ మహా జాతరకు (జనవరి 28 నుంచి 31 వరకు) సిద్ధమవుతున్న అద్భుత తరుణం





**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** పచ్చని ప్రకృతి ఒడిలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతున్న సమ్మక్క సారలమ్మ మహాజాతర ఈసారి చరిత్ర సృష్టించనుంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా కనీ విని ఎరుగని విధంగా జాతర అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈసారి సుమారు 200 కోట్ల రూపాయల నిధులతో అత్యంత అద్భుతంగా సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంతం తో పాటు పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతర వద్ద పనులు ప్రారంభించినప్పటి నుండి అందరినీ ఆకర్షించే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రధానంగా సమ్మక్క సారమ్మ గద్దెల ప్రాంతాన్ని విస్తరించడం తోపాటు చరిత్రను సృష్టించేలా రాతి శిల్పాలతో అందంగా తీర్చిదిద్దడం జరుగుతుంది. అదేవిధంగా మొత్తం ప్రధాన ద్వారంతో పాటు 8 ద్వారాలను రాతి కట్టడాలతో ఏర్పాటు చేశారు. అదేవిధంగా అమ్మవారి గద్దెల చుట్టూ ప్రహరీని కూడా గ్రానైట్తో నిర్మాణం చేసి అందులో గిరిజన సంప్రదాయానికి అనుగుణంగా ఉండేటువంటి బొమ్మలను చిత్రీకరించారు. అలాగే ఆదివాసి గిరిజనుల దైవమైనటువంటి సమ్మక్క సారమ్మల చారిత్రక నేపథ్యాన్ని తెలిపే విధంగా ఆనాటి చిత్రాలను గిరిజనుల ఆచార వ్యవహారాలకు సంబంధించిన బొమ్మలను ఎంతో అందంగా రాళ్లపై ఏడు వేలకు పైగా చిత్రాలు చిత్రీకరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తోపాటు మరో మంత్రి అల్లూరి లక్ష్మణ్ తో పాటు ఎంపీ బలరాం నాయక్ జిల్లా ఉన్నతాధికారులు జాతర పనులు పర్యవేక్షిస్తూ అద్భుతంగా నిర్మాణ పనులు జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది. పదేపదే అధికారులతో రివ్యూ నిర్వహించి ఎక్కడా ఎలాంటి లోపం జరగకుండా ఒక అందమైన జాతర ప్రాంగణాన్ని తీర్చిదిద్దడంలో శ్రద్ధ తీసుకుంటున్నారు. మేడారం మహా జాతరలో జాతర ప్రాంగణంలో ఉన్నటువంటి ప్రాంతమే కాకుండా చుట్టుపక్కల ఉన్నటువంటి అనేక రోడ్లను విస్తరించి ఆధునికరించడం జరుగుతుంది. 90 రోజుల్లో పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడంలో భాగంగా పనులు ప్రారంభించిన 45 రోజుల్లోనే 80 శాతం అభివృద్ధి పనులు జరిగాయి. పనులు శాశ్వతంగా ఉండేలా మరో రెండు వందల సంవత్సరాలు చెప్పు చదరకుండా ఉండేవిధంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా జాతరకు వచ్చే సుమారు కోట్లాదిమంది భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కలిగే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈసారి మహా జాతరకు గతంలో కంటే ఎన్నడు కనివిని ఎరుగని విధంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. జాతర చుట్టు ఉన్న రోడ్ల, లైటింగ్ పనులు డిసెంబర్ 31వ తేదీ లోపు పూర్తిచేయాలని మిగతా పనులు జనవరి 5 లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు గుత్తేదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించిన సంగతి తెలిసిందే. అదేవిధంగా జాతర ప్రాంతం సుందరంగా తీర్చిదిద్దేందుకు గ్రాస్ ప్లాంటింగ్, రెవెన్యూ ప్లాంటేషన్ తోపాటు సెంటర్ లైటింగ్, సమ్మక్క సారక్క గద్దెల చుట్టూ గ్రిల్స్ ఏర్పాటను ముమ్మరంగా చేస్తున్నారు. సుమారు 400 మంది వర్కర్లు చత్తీస్గఢ్ ఒరిస్సా ఆంధ్ర ఆళ్లగడ్డ మొదలైన ప్రాంతాల నుంచి వచ్చిన వారు తమ పనులను పగలు రాత్రనకుండా నిర్విరామంగా చేయడం జరుగుతుంది. ఒక యజ్ఞం లా సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంతంలో పనులు జరుగుతున్నాయి. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా జాతరకు వచ్చే భక్తులు తమ కోరికలను సంతోషంగా తీర్చుకునేలా మేడారం సమ్మక్క సారమ్మ గద్దెల ప్రాంతంలో, చుట్టుపక్కల ప్రాంతాలలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. కోట్లాదిగా వచ్చే భక్తులకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు ఇబ్బంది కలగకుండా ఈసారి మరింత జాగ్రత్తగా అన్ని విధాల సౌకర్యవంతంగా సంబంధిత అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి జాతరకు వచ్చే భక్తులకు నచ్చే విధంగా ఆకర్షించే విధంగా ఆయా రోడ్ల వద్ద ప్రధాన ద్వారాలు వద్ద గిరిజన సాంప్రదాయానికి సంబంధించిన విగ్రహాలను బొమ్మలను ఏర్పాటు చేసి మరింత ఈసారి ఆకట్టుకునేలా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. వచ్చేనెల 28 నుండి 31 వరకు జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు గడప గడప నుండి తరలి రావాలని అధికారులు ప్రభుత్వం కోరుతుంది. కోట్లాది రూపాయలతో చేసిన అభివృద్ధిని తనివి తీర వీక్షించి అమ్మవారి దవెనలు పొందాలని ఆకాంక్షిస్తున్నారు.







## శాంతి సామరస్యానికి ప్రతీక క్రిస్మస్

- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
- తిమ్మరాయిన్ పహాడ్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి
- రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్టమస్ శు భాకాంక్షలు తెలిపిన మంత్రి దుద్దిల్ల

**చెన్నారావుపేట, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** శాంతి సామరస్యానికి ప్రతీక క్రిస్మస్ పండుగ అని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో తన మిత్రులైన పూదోట సురేష్ కుమార్, సుధీర్ కుమార్ ఇంటి వద్ద నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తో కలిసి బుధవారం రాత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజంలో క్రీస్తు బోధనలు మానవాళికి ఆచరణీయమన్నారు. అంతేకాక ఏసుక్రీస్తు అందరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ప్రజలందరి పై ఉండాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఐక్యతతో క్రిస్టియన్లు క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తన మిత్రులు ఏర్పాటు చేసిన విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, మాదారపు చరణ్, నరిశెట్టి సతీష్, పూదోట నవీన్ కుమార్, సునీల్ కుమార్, బోటర్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అసమానతలకు కారణం మను ధర్మశాస్త్రం



- అందుకే 1927 లోనే అంబేద్కర్ మనుస్మృతి దహనం!
- భారత రాజ్యాంగమే అన్ని వర్గాలకు రక్షణ కవచం!
- మను వాదుల కుట్రలను తిప్పి కొట్టాలి
- ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్

**ఆత్మకూర్, డిసెంబర్ 25 (జనంసాక్షి):** సమాజంలో దళితులకు, బీసీలకు, మహిళలకు ఎలాంటి హక్కులు లేకుండా చేసి అనేక అసమానతలకు మను ధర్మ శాస్త్రం ప్రధాన కారణంగా నిలిచిందని ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్), ఎమ్మార్పీఎస్ ఇతర సామాజిక,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా మాదాసి సురేష్ మాట్లాడుతూ అనేక సామాజిక రుగ్మతలకు మన ధర్మశాస్త్రం కారణం అయినందునే 1927 వ సంవత్సరం డిసెంబర్ 5వ తారీఖు రోజున మహారాష్ట్రలోని మహ గ్రామంలో మన ధర్మ శాస్త్రాన్ని దహనం చేశాడని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగమే అన్ని వర్గాలకు ఉత్తమమైనదని, అందరికీ రక్షణ కవచంగా నిలుస్తుందని స్పష్టం చేశారు. మనువాదుల కుట్రలను తిప్పి కొట్టి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మాదాసి ప్రభాకర్ మాదిగ, వివిధ ప్రజా సంఘాల నాయకులు మాదాసి సాంబయ్య, కొమ్ముల శేఖర్, మహిళా నాయకురాలు మాదాసి లలిత, ఆకుల శోభ,పున్నం సంధ్య,మంద రమా దేవి,జన్ను కోమల,మారెపల్లి లక్ష్మీ తదితరులు పాల్గోన్నారు.



## భూమి దానం చేసిన దాసరి అఖిల్ గౌడ్

**బెల్లంపల్లి, డిసెంబర్ 25, (జనంసాక్షి) :** బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామంలో డ్వాక్రా సంఘాల మహిళల సమావేశం మందిరం కోసం నిధులు మంజూరు కావడంతో, భూమి లేకపోవడంతో గ్రామానికి చెందిన మహిళా సంఘాలు నాయకురాళ్లుదాసరి అఖిల్ గౌడ్ ను అడగడంతో వెంటనే మహిళల అభివృద్ధి కోసం భవనం నిర్మాణం కోసం 180 గజాల భూమిని ఉచితంగా ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిలుముల శ్రీనివాస్, ఉప సర్పంచ్ గజెల్లి రాజకుమారులు డ్వాక్రా సంఘాల మహిళలతో కలిసి భూదాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భూమి దాత మాట్లాడుతూ మహిళా సహకార సంఘం మహిళలు అడగగానే భూమి ఇవ్వడం జరిగిందని, భవనం ఏర్పాటు చేసుకొని వారు దినదిన అభివృద్ధి చెందాలని, గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. భూదానానికి ముందుకు వచ్చిన అఖిల్ గౌడ్ ను గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు అందరు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామైక్య సంఘం సభ్యులు, వివోఏ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు నుంచి సర్పంచ్



**బెల్లంపల్లి, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** పాలేరు నుంచి సర్పంచ్ గా ఎన్నికైన చంద్రగిరి దుర్గ బాయి వెంకటి ఎన్నికై సంచలనం సృష్టించింది. బెల్లంపల్లి నియోజకవర్గం బిమిని మండలం లక్ష్మి పూర్ గ్రామపంచాయతీకి చెందిన చంద్రగిరి దుర్గబాయి వెంకటి దంపతులు అదే మండలానికి చెందిన ఒక ప్రజాప్రతినిధి వద్ద పాలేరుగా పని చేసేవారు. కాగా లక్ష్మి పూర్ గ్రామపంచాయతీకి రిజర్వేషన్ కలిసి రావడంతో సర్పంచ్ గా నామినేషన్ వేశారు. కాని ఇన్నాళ్లు వారు పని చేసిన యజమాని తమ పాలేరు సర్పంచ్ అయితే ఎక్కడ పని మానేస్తాడేమో అనే అనుమానంతో వీరికి మద్దతు తెలపకుండా వేరే వ్యక్తులను బరిలో దింపారు. అయినా వారు ధైర్యం సడలకుండా ప్రచారం చేసి గ్రామస్తుల మన్ననలు పొంది కామెర స్రవంతి శ్రీనివాస్ మీద 18 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి, మండల బడా నాయకులుగా చెప్పుకునే వారికి షాక్ ఇచ్చింది. పాలేరుగా పని చేసి సర్పంచ్ ఎన్నికైన చంద్రగిరి దుర్గబాయి వెంకటిని లక్ష్మి పూర్ అక్కున చేర్చుకొని ప్రథమ పౌరురాలిగా అందలం ఎక్కించారు.

## నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలి

- భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలి
- జంపన్న వాగు వద్ద ఉన్న స్నాన ఘట్టాలు పరిశుభ్రంగా ఉంచాలి
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క
- మేడారంలో జరుగుతున్న పనులపై క్షేత్ర స్థాయిలో పరిశీలన



**ములుగు ప్రతినిధి - ఎస్ఎస్ తాడ్వాయి, డిసెంబర్ 25(జనంసాక్షి) :** నిర్ణీత సమయంలో మేడారం మహా జాతర అభివృద్ధి పనులను పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. గురువారం ఎస్ఎస్ తాడ్వాయి మండలంలోని మేడారంలో జరుగుతున్న శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను, పార్కింగ్ స్థలాలను, బస్టాండ్ ప్రాంగణంలో జరుగుతున్న పనులను, విఐపి, వివిఐపి రోడ్లను శ్రీ రామ్ సాగర్ చెరువును, రోడ్ల విస్తరణ ను, జంపన్న వాగు దగ్గర ఉన్న స్నాన ఘట్టాలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రి సీతక్క మేడారం లోని ఐటిడిఏ గెస్ట్ హౌస్ లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జంపన్న వాగు పరిసరాలలో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. భక్తులు అధిక సంఖ్యలో వస్తున్న సందర్భంలో స్నాన ఘట్టాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా చూసుకోవాలని, కొంగలమడుగు ఏరియా నుండి జంపన్న వాగు వరకు రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా రోడ్ల విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమ్మక్క సారలమ్మ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, పనులలో ఇంకా వేగం పెంచాలని, లేబర్ ను అదనంగా తెప్పించి షిఫ్ట్ ల వారిగా 24 గంటలు అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను, గుత్తేదారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, సంబంధిత అధికారులు గుత్తేదారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుత పాలన అందించాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి
- అంగరంగ వైభవంగా ఆత్మకూర్ సర్పంచ్ ప్రమాణ స్వీకార మహోత్సవం



**ఆత్మకూరు, డిసెంబర్ 25 (జనం సాక్షి):** బాధ్యతాయుత పాలన అందించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి-రాజు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నమ్మకం విశ్వాసం పొందిన వ్యక్తులను మాత్రమే సర్పంచ్ గా రెండవసారి ప్రజలు ఎన్నుకొంటారన్నారు. ప్రజలకు బాధ్యతాయుతమైన పాలన అందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ప్రజాల ఆమోదం పొందిన నాయకులను అణచివేసే చర్యలు చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాయి అని అన్నారు.ఎన్నికల్లో ఆత్మకూరులో డబ్బులకు ప్రాధాన్యత ఇవ్వకుండా మంచి వ్యక్తికి ప్రాధాన్యత ఇచ్చినారు.ఎన్నికల్లో డబ్బులే ప్రాధాన్యత అని తగ్గిన రోజే ప్రజాస్వామ్యంలో అర్థం ఉంటుందని అన్నారు. నమ్మకం విశ్వాసం పొందిన వ్యక్తులకు మాత్రమే సర్పంచ్ గా రెండవసారి ప్రజలు ఎన్నుకొంటారని రాజుకు గ్రామ ప్రజలపై సంపూర్ణమైన విశ్వాసం ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ప్రజామోదం పొందిన నాయకులను అణచివేసే చర్యలు చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని, తాను రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఆత్మకూరు గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని, గ్రామంలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే ఆత్మకూరు గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ గా కృషి చేస్తానని, అలాగే ప్రాంతానికి ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ మంజూరైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, మార్కెట్ చైర్మన్ బీరం సునంద- సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, పరకాల యూత్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, ఉపసర్పంచ్ భాష బోయిన పైడిద, జిల్లా కాంగ్రెస్ నాయకులు మార్క రజినీకార్ గౌడ్, కక్కెర్ల రాజు గౌడ్, మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్,బరుపట్ల కీరిటి, అలువాల రవి, ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, సిఐ సంతోష్ పాల్గొన్నారు.

## కరుణాపురం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లాదర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామంలోని క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి సతీసమేతంగా పాల్గొన్నారు. అనంతరం పాస్టర్ సంగాల పాల్సన్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్టియన్స్ సోదరి సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, క్రైస్తవ సోదరులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ అనేది ఒక గొప్ప పండుగ దినమని, ఇది ప్రేమ, కరుణ, త్యాగం వంటి విలువలను గుర్తు చేసే పర్వదినమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నర్సంపేట మున్సిపాలిటీ పార్క్‌పై పట్టింపేదీ?

- నీరు పోయక ఎండిపోతున్న మొక్కలు
- పేరుకుపోతున్న చెత్తలు కుప్పలు



**నర్సంపేట, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** నర్సంపేట మున్సిపాలిటీ పార్కులోని మొక్కలకు నీరు పోయక ఎండిపోతున్నాయి. చెత్త కుప్పలు ఎక్కడికక్కడ పేరుకుపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. దీనితో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వల్లనే ఇలా జరుగుతుందని పలువురు పట్టణ ప్రజలు తమ ఆవేదనను వ్యక్త పరుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతిధులు నర్సంపేట మున్సిపాలిటీ పార్క్ ను అభివృద్ధి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# రైల్వే అండర్ పాస్ వంతెన దగ్గర నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం చేయాలి

**● టిడిపి మండల అధ్యక్షుడు మిర్జా ఫజల్ బేగ్**



**రామన్నపేట, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** రామన్నపేట - సిరిపురం మధ్యలో ఉన్న రైల్వే అండర్ పాస్ వంతెన దగ్గర వర్షాలు వచ్చినప్పుడల్లా నీరు నిల్వ ఉండి నెలల కొద్ది ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహ రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లగా రైల్వే అధికారులు స్పందించి మోటర్లు పెట్టి ఆ నీటిని తోడి తాత్కాలిక పరిష్కారం చేస్తున్నారు...కానీ ఇక్కడ రైల్వే అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మిర్జా ఫజల్ బేగ్ ఆ శాఖ అధికారులను కోరారు.వర్షాలు పడగానే సమస్య యధావిధిగా అవుతుందని అన్నారు. వర్షాలు పడ్డప్పుడు వర్షం నీరు పైనుండి కిందికి జారకుండా ఏదో ఒక ప్రయత్నం చేయాలని, మోటార్లు పెట్టి నీరు తీసిన మరలా నీరు ఊట వస్తున్నందున ఇక్కడ శాశ్వత మోటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంకా ఏమైనా పరిష్కార మార్గాలు ఉంటే వెంటనే ఇక్కడ ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, పట్టణ శాఖ అధ్యక్షులు దిండిగల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ ఐక్యతకు మానవత్వానికి ప్రతీక



**మొయినాబాద్, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** క్రిస్మస్ పండుగ ఐక్యతకు, మానవత్వానికి ప్రతీక అని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. మొయినాబాద్ మండలంలోని గ్రామాలలో గురువారం క్రిస్మస్ వేడుకలను చర్చి ప్రార్థన మందిరాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నక్కలపల్లి గ్రామంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో గౌరీ సతీష్ పాల్గొని యేసు క్రీస్తు జన్మదిన వేడుకల్లో కేక్ పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఆశ, సంతోషం ఉండాలని కోరుకున్న వ్యక్తి యేసుప్రభువు అని తెలిపారు. ప్రేమ, కరుణతో మానవాళిలో ఆనందం నింపిన యేసుక్రీస్తు జననం అందరికి ఆదర్శప్రాయం అని తెలిపారు. ఆ శాంతిదూత జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని మనందరం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య, ఉపసర్పంచ్ నిరంజన్ గౌడ్, బీఆర్ఎస్ మండల నాయకులు అంజయ్యగౌడ్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రేమ, కరుణ క్రీస్తు సందేశం

**● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**కోదాడ, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** లోక రక్షకుడు యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ సిసిఆర్ విద్యా నిలయంలో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ క్రీస్తు చూపిన శాంతి, ప్రేమ మార్గాలు విశ్వవ్యాప్తమని, మానవాళి ఐక్యతకు అవే దిక్సూచి అని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే సేవా దృక్పథాన్ని, క్రమశిక్షణను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. క్రైస్తవ విద్యా సంస్థలు సమాజానికి అందిస్తున్న విద్యా సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రజలందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ చైర్మన్ ఎర్నేని బాబు సుపీరియర్ సిస్టర్ నక్షత్రం, హెడ్మాస్టర్ ఆన్ జ్యోతి, రోస్ మేరీ, స్టెల్లా శౌరీలు, విజయ స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పటిష్ఠమైన పోలీసు భద్రత ఏర్పాటు చేయాలి



**దేవరకొండ, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** మదర్సా మిస్బ ఉల్ ఉలుమ్, మజ్లిస్ ఉల్ ఉలేమా, మరియు ఈద్గా కమిటీ దేవరకొండ ఆధ్వర్యంలో ఈనెల 27న శనివారం దేవరకొండ నగరంలో జరగనున్న హ్రజత్ ముఫ్తీ మహ్మద్ జావిద్ హుస్సేన్ ఖాస్మి యొక్క సంస్మరణ సభ (జల్సా) కు అనుమతి ఇవ్వాలని కోరుతూ,జల్సాకు పటిష్ఠమైన పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని దేవరకొండ ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్ స్థానిక పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌసింగ్ ఆఫీసర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27 న నగరంలోని స్థానిక రాయల్ ఫంక్షన్ హాల్లో జరగనున్న ముఫ్తి జావీద్ హుస్సేన్ యొక్క సంస్మరణ సభ (జల్సా) కు జాతీయ స్థాయి తో పాటు వివిధ రాష్ట్రలా నుండి జమియత్ నేతలు విచ్చేస్తున్నారని, అదేవిదంగా ఢిల్లీ నుండి ముస్లిం లా బోర్డ్ నుండి ప్రముఖ ప్రతినిధులు విచ్చేస్తున్నారని. నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు ఈ యొక్క సంస్మరణ సభ కు హాజరౌతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఈద్గా కమిటీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇలియాస్ పటేల్, మహ్మద్ ఖాజా మైనొద్దీన్, ఇల్యాస్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకగా దుప్పట్లు పంపిణీ



**మొయినాబాద్, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో క్రిస్మస్ కానుకగా క్రైస్తవ కుటుంబాలకు ఉలన్ దుప్పట్లను కానుకగా ఇచ్చారు.మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సురంగల్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి గ్రామంలోని మెథడిస్ట్ చర్చిలో గురువారం దుప్పట్లను పంపిణీ చేశారు. చర్చికి వచ్చే క్రైస్తవ కుటుంబాలతో పాటు ఇతరులకు కూడ దుప్పట్లను పంపిణీ చేశారు.చలితీవ్రత ఎక్కువగా ఉండటంతో క్రైస్తవ కుటుంబాలతో పాటు వృద్ధులకు కూడ సుమారుగా 100 ఉలన్ దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు పాస్టర్ విమల్, మెథడిస్ట్ చర్చి కార్యదర్శి టీ.చంద్రశేఖర్, సంఘం సభ్యులు కే.సామయ్య, ఆర్.కిష్టయ్య, కే.అంతయ్య, కే.ధన్రాజ్, కే.శ్రీకాంత్, కే.కన్నా, కే.శ్రీధర్, వై.రాంచందర్,వై.అనీల్ కుమార్, వై.శ్రీధర్, ఎన్.గోపాల్, ఎన్.రవిపాల్, వై బాల్ రాజ్,సుధాకర్, చంద్రశేఖర్,నాయకులు కే.విక్రంరెడ్డి, యాదగిరిచారి, తదితరులు పాల్గొన్నారు.

## గాగిల్లాపూర్‌లోని క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద



నిజాంపేట్, డిసెంబర్ 25 (జనం సాక్షి) : దుండిగల్ మున్సిపల్ పరిధిలో గాగిల్లాపూర్‌లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జయరాజ్, రంజిత్ రెడ్డి ల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై క్రిస్టమస్ వేడుకలు ప్రారంభించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని చర్చ్ గాగిల్లాపూర్ లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జయ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని సీనియర్ నాయకులు జయ రాజ్ కుటుంబసభ్యులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మరో కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో చర్చ్ గాగిల్లాపూర్ లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శంభీపూర్ కృష్ణ, మాజీ కౌన్సిలర్లు సుధాకర్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, మాజీ మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి యాదవ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్పను కొలిస్తే సంపూర్ణ అనుగ్రహం

- **అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలి**
- **అయ్యప్ప స్వాములకు పైలెట్ స్వయంగా ప్రసాద వితరణ**
- **మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**



**తాండూరు డిసెంబర్ 25 (జనంసాక్షి) :** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తాండూర్ పట్టణం పాత తాండూర్ లోని మణికంఠ ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి మహాపడి పూజా మహోత్సవంలో పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు పైలెట్ రోహిత్ రెడ్డి స్వయంగా ప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామిని కొలవాలని అప్పుడే అయ్యప్ప స్వామి అనుగ్రహం సంపూర్ణంగా లభిస్తుందని వెల్లడించారు. అనంతరం మణికంఠ ఆశ్రమం సాములు పైలెట్ రోహిత్ రెడ్డిని చాలువతో సత్కరించి ఆశీస్సులు అందించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు అయ్యప్ప స్వాములు పట్టణ ప్రజలు తదితరులు ఉన్నారు.

# జవహర్‌నగర్‌లో ఘనంగా అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలు



**జవహర్‌నగర్, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బిజెపి జవహర్ నగర్ పశ్చిమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శాఖ అధ్యక్షులు కళికోట కమలాకర్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అటల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని మాటలతో, ఆచరణతో బలోపేతం చేసిన మహోన్నత నేత అటల్ బిహారీ వాజ్‌పేయి అని అన్నారు. ప్రజాస్వామ్యం సంభాషణతోనే వర్ధిల్లుతుందన్న సిద్ధాంతాన్ని తన రాజకీయ జీవితం ద్వారా నిరూపించారని పేర్కొన్నారు. రాజకీయం అంటే అధికార పోటీ కాదని, అది ఒక సేవా యజ్ఞమని దేశానికి చాటి చెప్పిన నేతగా అటల్ చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రభుత్వాలు మారినా దేశం మాత్రం శాశ్వతంగా ఉండాలన్న ఆయన దృక్పథం, 'దేశమే ప్రథమం' అన్న సిద్ధాంతం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. అటల్ జయంతిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం ఈ రోజును సుపరిపాలన దినోత్సవంగా నిర్వహించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు మరాఠి బాబు, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు లిఖిత యాదవ్, బిజెపి తూర్పు శాఖ అధ్యక్షులు జోగారావు, సీనియర్ నాయకులు బల్లి చంద్రమౌళి, మాజీ అధ్యక్షులు అశోక్ గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్, మాజీ బీజేవైఎం అధ్యక్షులు రామ్ నాయక్ పాల్గొన్నారు. అలాగే జవహర్ నగర్ ప్రధాన కార్యదర్శులు వేపుల సన్నీ, ముచ్చర్ల యాదగిరి, ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మిరెడ్డి, కోశాధికారి కోమాకుల రాజు, మాజీ కార్యదర్శులు శ్రవణ్ కుమార్ పటేల్, ఘణపురం రాజశేఖర్ నేత, ఓబీసీ మోర్చా కార్యదర్శి మహేందర్ ముదిరాజ్, కిషన్ మోర్చా నాయకుడు కాషాపూర్ అనిల్, కార్యవర్గ సభ్యులు శివ శంకర్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల ఇండియా మిషన్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**చేర్యాల, డిసెంబర్ డిసెంబర్ 25 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణం ఇండియా మిషన్ కాంపౌండ్ ఆవరణలో దైవ సేవకులు ప్రభుదాస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. దైవ సేవకులు ప్రభుదాసు మాట్లాడుతూ.. యేసు ప్రభువు చూపిన కరుణ, దయ మార్గము మానవాళికి ఆదర్శమన్నారు. సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరి యాలని, ప్రతి ఒక్కరు తోటి వారికి సహాయము చేసే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. దైవ సేవకులు ప్రభుదాసు మరియు సంఘ పెద్దలచేతుల మీదిగా క్రిస్మస్ కేక్ కట్ చేయడం జరిగినది. ఒకరికి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బెన్నీ, ప్రకాష్, కర్రోళ్ల నవజీవన్, కర్రోళ్ల అన్నమ్మ, దానియేలు, ఆనంద్ పాల్, రాబర్ట్, సంఘ నాయకులు, స్త్రీలు,పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**రాజేంద్రనగర్, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మణికొండ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. క్రైస్తవ భక్తులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సానుభూతికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, ఏర్పుల కుమార్, శ్రవణ్ కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం శీతాకాలంలో చలి గాలితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు అరుణాచల శివ సేవ సత్సంగమ్ ఆధ్వర్యంలో ఉన్ని దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్సంగమ్ సభ్యులతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదల కోసం సత్సంగమ్ చేపట్టిన సేవా కార్యక్రమాన్ని రామకృష్ణ రెడ్డి అభినందించారు.

## న్యూ లైఫ్ మినిస్ట్రీస్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని న్యూ లైఫ్ మినిస్ట్రీస్ చర్చిలో న్యూ లైఫ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ రెవ డాక్టర్ సాంసన్ మామిడి గ్రేసమ్మ ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని అన్నారు.ఏసు బోధనల ద్వారా అందరూ సన్మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. ప్రేమ, కరుణ, సహనం, దాతృత్వం,త్యాగం, క్షమాగుణం ఏసుక్రీస్తు ప్రభువు అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు. ఈ వేడుకలలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పాల్గొని క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, మామిడి రంజిత్, రజిత, పౌల్, సలోమి, మరియమ్మ , ఫ్రాంకీ, సందీప్, శివకుమార్, పింకీ,సోనీ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




**భువనగిరి, డిసెంబర్ 25 (జనం సాక్షి) :** భువనగిరి పట్టణం టీచర్స్ కాలనీ వద్ద గల బెతేస్థా గాస్పల్ మినిస్ట్రీస్ వారి అనాథ పిల్లల ఆశ్రమంలో ఈరోజు సంస్థ ఫౌండర్ చైర్మన్ వల్లూరి జాన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సంస్థ నిర్వాహకులు అనాథ పిల్లలతో కలిసి క్రిస్మస్ కేకును కట్ చేసి వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని ప్రపంచ శాంతికి క్రీస్తు బోధనలు అనుసరణీయమని ఏసుక్రీస్తు చూపించిన మార్గంలో నడుస్తూ భువనగిరి పట్టణంలో గాస్పల్ మినిస్ట్రీస్ వారు ముఖ్యంగా ఫౌండర్ చైర్మన్ జాన్ ప్రసాద్ నేతృత్వంలో రెండు దశాబ్దాలుగా అనాథ పిల్లల ఆశ్రమం నిర్వహించడం వారికి నిస్వార్థ సేవ చేయడం అభినందనీయమని వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్, ఈరపాక నరసింహ, పడిగెల ప్రదీప్ ,రెవరెండ్ దినకర్, పాస్టర్ జాన్సన్,పాలడుగు శేఖర్, ఎండి మజర్ , వస్తూపుల సాయి పాల్గొన్నారు.






## అమెజాన్ ఐఎక్స్‌డీ ప్రోగ్రాంలో నిహార్ ఇన్ఫో

**వాషింగ్టన్:**సరఫరా వ్యవస్థను పటిష్టం చేసుకునే దిశగా అమెజాన్ ఇంటర్-స్టేట్ ఎక్స్‌ప్రెస్ డెలివరీ (ఐఎక్స్‌డీ) ప్రోగ్రాంలో చేరినట్లు ఈ-కామర్స్ సంస్థ నిహార్ ఇన్ఫో గ్లోబల్ ఎండీ దివ్యేష్ నిహార్ తెలిపారు.ఐఎక్స్‌డీ నిబంధనలకు అనుగుణంగా తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో జీఎస్‌టీ రిజిస్ట్రేషన్లు పొందినట్లు పేర్కొన్నారు.ఇప్పటివరకు కంపెనీ రెండు వేర్‌హౌస్‌లతో కార్యకలాపాలు సాగిస్తుండగా, ప్రోగ్రాంలో చేరడంతో సదరు రాష్ట్రాల్లోని 20కి పైగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లను ఉపయోగించుకోవడానికి వీలవుతుందని పేర్కొన్నారు.సమర్థవంతంగా నిల్వలను పాటించేందుకు, వ్యయాల భారాన్ని తగ్గించుకుని దేశవ్యాప్తంగా లాజిస్టిక్స్, పంపిణీ సామర్థ్యాలను పెంచుకునేందుకు, వేగవంతంగా డెలివరీలు చేసేందుకు ఇది తోడ్పడుతుందని వివరించారు. కంపెనీ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు మొదలైనవి ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లలో విక్రయిస్తోంది.

## ఆధార్ పాన్ లింక్

**- ఇంకొన్ని రోజులే గడువు**



**న్యూఢిల్లీ:**ఆధార్‌ను పాన్ కార్డుతో లింక్ చేయడానికి చివరి తేదీ దగ్గర పడు తుండటంతో, ప్రజలు రెండు గుర్తింపు కార్డులను లింక్ చేయడానికి తొందరపడుతున్నారు. 2025 డిసెంబర్ 31లోపు తమ పాన్ ఆధార్ కార్డులను లింక్ చేయని వారికి రూ.1000 ఆలస్య రుసుము విధించను న్నారు.ఆధార్‌తో పాన్ కార్డులు లింక్ చేసుకోనివారు.. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్‌ను ఫైల్ చేయలేరు. ట్యాక్స్ రిఫండ్‌ను అందుకోలేరు. అలాగే ఇతర బ్యాంకింగ్, షేర్ మార్కెట్ ట్రేడింగ్, ఇతర ఆర్థిక కార్యకలాపాల్లోనూ ఇబ్బం దులు తప్పవు. పన్ను ఎగవేతలను.. అక్రమాలను అరికట్టడానికి ఆధార్, పాన్ కార్డులను లింక్ చేసుకోవాలని ప్రభుత్వం ఎప్పుడో నిబంధన తెచ్చింది. కాబ ట్టి అందరూ తమ పాన్, ఆధార్ కార్డులను తప్పకుండా లింక్ చేసుకోవాలి.

**ఆన్‌లైన్‌లో పాన్-ఆధార్ లింక్ చేసుకోవడం ఎలా**

అధికారిక ఇన్‌కమ్ ట్యాక్స్ ఈ-ఫైలింగ్ వెబ్ సైట్ ఓపెన్ చేయండి.“లింక్ ఆధార్”పై క్లిక్ చేసి మీ పాన్, ఆధార్ నంబర్, మొబైల్ నంబరును నమోదు చేయండి.ఇప్పుడు మీ ఫోన్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేసి వివరాలను వెరిఫై చేయండి.లింకింగ్ పూర్తయిందో లేదో తెలుసుకోవడానికి, వెబ్‌సైట్లో ‘క్విక్ లింక్స్’కు వెళ్లి ఆధార్ స్టేటస్ లింక్‌పై క్లిక్ చేయండి.

## 2025 ఏఐదే

సరిగ్గా ఏడాది కిందట.. ఏఐని ఒక డిజిటల్ విజ్ఞాన సర్వస్వంలా చూశాం. ఏదైనా సమాచారం కావాలన్నా చాట్ జీపీటీని అడిగేవాళ్లం. కానీ 2025కు వచ్చేసరికి ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది.నిన్నటి వరకు మన ప్రశ్నలకు సమాధానాలిచ్చిన ఏఐ (జనరేటివ్ ఏఐ), నేడు మన పనులను చక్కబెట్టే ఏఐ ఏజెంట్‌గా రూపాంతరం చెందింది.




**జనంసాక్షి:**గతంలో ఏఐ కేవలం ఒక రియాక్టివ్ అసిస్టెంట్. అంటే మనం అడిగితేనే సమాధానం చెప్పేది. కానీ 2025 ఏఐ టూల్స్ ప్రోయాక్టివ్ పార్ట్‌నర్స్(మీరు ఒక చిన్న మాట చెబితే మీ అవసరాలను ఊహించి, మీ ప్రమేయం లేకుండానే పనులను పూర్తి చేసే ఒక తెలివైన భాగస్వామి)గా మారాయి.సాంకేతిక నిపుణులు 2025వ సంవత్సరాన్ని ఏఐ ఇయర్‌గా అభివర్ణిస్తున్నారు. 2024లో కేవలం మాటలకే పరిమితమైన కృత్రిమ మేధ (ఏఐ) 2025లో చేతల్లోకి వచ్చేసింది. కేవలం ప్రశ్నలకు సమాధానాలివ్వడమే కాకుండా మన పనులను స్వయంగా పూర్తి చేసే ఏఐ ఏజెంట్లు ఈ ఏడాది కీలకంగా మారాయి. జనవరి 2025 నుంచి డిసెంబర్ 2025 వరకు జనరేటివ్ ఏఐ రంగంలో కంపెనీలు తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు, టూల్స్ పై ప్రత్యేక కథనం.

**తొలి త్రైమాసికంలో..**

చైనాకు చెందిన డీప్‌సీక్ ఆర్1 మోడల్ విడుదల కావడంతో ఏఐ ప్రపంచం ఉలిక్కిపడింది. ఇది తక్కువ ఖర్చుతో అత్యుత్తమ ఆలోచనా సామర్థ్యం అందించడంతో ఓపెన్ సోర్స్ ఏఐ ఊపందుకుంది. ఇదే నెలలో ఓపెన్‌ఏఐ ఓ3-మినీని విడుదల చేసింది.ఆంత్రోపిక్ %జశ్రీఖబంవ 3.7 ూశీఅఅవ%ను, ఎలాన్ మస్క్ గ్రోక్ 3ని లాంచ్ చేశారు. వీటితో పాటు ఓపెన్‌ఏఐ కంప్యూటర్లను స్వయంగా ఆపరేట్ చేయగల %ూజూవతీఱశీ% అనే ఏజెంట్‌ను పరిచయం చేసింది. గూగుల్ తన అత్యంత వేగవంతమైన రోబోటిక్స్ కోసం ప్రత్యేకమైన ఏఐ మోడల్స్‌ను తెచ్చింది.

**రెండో త్రైమాసికంలో..**

ఏప్రిల్‌లో మెటా 4 మోడల్స్‌ను విడుదల చేసింది. ఇవి ఓపెన్ సోర్స్ రంగంలో సరికొత్త రికార్డులు సృష్టించాయి. మేలో ఆంత్రోపిక్ నుంచి 4 విడుదలయ్యింది. ఇది మనుషుల లాగా వరుసగా ఏడు గంటల పాటు స్వయంగా పని చేయగల సామర్థ్యాన్ని ప్రదర్శించి ఆశ్చర్యపరిచింది. జూన్‌లో గూగుల్ తన సెర్చ్ ఇంజిన్‌లో ఏఐ మోడ్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చింది.

**మూడో త్రైమాసికం**

జులైలో ఓపెన్‌ఏఐ తన ఆదాయంలో 1 బిలియన్ డాలర్ల మార్కును దాటి ఏఐ మార్కెట్ సత్తాను చాటింది. ఆగస్టులో అందరూ ఎంతో ఆత్రుతగా ఎదురుచూసిన జీపీటీ-5 విడుదలైంది. ఇది మునుపటి మోడల్స్ కంటే రెట్టింపు తెలివితేటలతో, కోడింగ్‌లో అద్భుతమైన ప్రతిభను కనబరిచింది. సెప్టెంబర్‌లో వీడియో జనరేషన్ రంగంలో ఓపెన్‌ఏఐ యాప్ అందరికీ అందుబాటులోకి వచ్చింది. గూగుల్ తన వీడియో మోడల్ %ఎవశీ% 2తో దీనికి పోటీనిచ్చింది.

**నాలుగో త్రైమాసికం**

అక్టోబర్‌లో ఓపెన్‌ఏఐ తన సంస్థాగత నిర్మాణాన్ని మార్చుకుని పూర్తి లాభాపేక్ష కలిగిన కంపెనీగా అవతరించింది. నవంబర్‌లో గూగుల్ %+వఎఱఅఱ% 3.0ని విడుదల చేసింది. ఇది ఆండ్రాయిడ్ ఫోన్లలో పర్సనల్ అసిస్టెంట్‌గా మారింది. డిసెంబర్‌లో అప్‌డేట్‌తో పాటు, గూగుల్ ట్రాన్స్‌లేట్‌లో అత్యంత కచ్చితమైన ఏఐ అనువాద ఫీచర్లు అందుబాటులోకి వచ్చాయి.

## బ్రాంచ్ లేని బ్యాంక్ అకౌంట్లు..

దేశంలో బ్యాంకింగ్ రంగం వేగంగా డిజిటల్ వైపు అడుగులు వేస్తోంది. బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లకుండానే, పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా ఖాతా తెరవగలిగే డిజిటల్ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలు ఇప్పుడు విస్తృతంగా అందుబాటులోకి వస్తున్నాయి.ఆధార్, పాన్కార్డులుఉంటేచాలువీడియో-కేవైసీ సహాయంతో ఇంటి నుంచే ఖాతా ప్రారంభించే సౌకర్యాన్ని పలు బ్యాంకులు కల్పిస్తున్నాయి. ప్రైవేట్, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ఈ డిజిటల్ సేవలను ప్రధానంగా అందిస్తున్నాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్ తన కొటక్ 811 డిజిటల్ సేవింగ్స్ ఖాతా ద్వారా జీరో బ్యాలెన్స్ సౌకర్యాన్ని అందిస్తోంది. అలాగే యాక్సిస్ బ్యాంక్, యెస్బ్యాంక్, ఐడీఎఫ్సీఫస్ట్బ్యాంక్, ఇండస్ఇండ్ బ్యాంక్వంటి బ్యాంకులు కూడా పేపర్‌లెస్, బ్రాంచ్‌లెస్ ఖాతాలను అందుబాటులోకి తెచ్చాయి.ఇదే విధంగా ఏయూస్మాల్ ఫైనాన్స్ బ్యాంక్వంటి బ్యాంకులు మొబైల్ యాప్ ఆధారంగా డిజిటల్ ఖాతా ప్రారంభించే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ఈ ఖాతాల ద్వారా యూపీఐ, ఐఎంపీఎస్, నెఫ్ట్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, వర్చువల్ డెబిట్ కార్డ్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటున్నాయి.అంతేకాకుండాఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్వంటి పేమెంట్స్ బ్యాంకులు కూడా డిజిటల్ సేవింగ్స్ ఖాతాలను అందిస్తున్నాయి. అయితే వీటిపై డిపాజిట్ పరిమితులు ఉండటంతో, వీటిని సంప్రదాయ బ్యాంక్ ఖాతాలకు పూర్తి ప్రత్యామ్నాయంగా పరిగణించలేము.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ అకౌంట్స్ కు డిజిటల్ సదుపాయాలను ప్రోత్సహిస్తూ, ఆర్థిక చేరికనుమరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటోంది.డిజిటల్ బ్యాంకింగ్ వల్ల గ్రామీణ ప్రాంతాలు, యువత, ఉద్యోగుల్లోబ్యాంకింగ్ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉంది. అదేసమయంలోఆన్‌లైన్ మోసాల పట్లకూడాకస్టమర్లు జాగ్రత్తలు వహించాలని బ్యాంకులు సూచిస్తున్నాయి.ప్రభుత్వ రంగ దిగ్గజం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ 115 వ్యవస్థాపక దినోత్సవాన్ని ముంబైలో జరుపుకొంది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక శాఖలో భాగమైన ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి ఎం నాగరాజు పాల్గొన్నారు.తొలి స్వదేశీ బ్యాంక్ అయిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దేశ బ్యాంకింగ్ వ్యవస్థను పటిష్ఠం చేయడంలో, సమ్మిళిత ఆర్థిక వృద్ధి సాధనలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. బ్యాంకు రుణాల్లో ఆర్ఏఎం (గ్రామీణ, వ్యవసాయ, చిన్న-మధ్య తరహా సంస్థలకు లోన్స్) వాటా 72 శాతంగా ఉండటం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.మరోవైపు, దేశవ్యాప్తంగా 4,556 శాఖలు, 21,492 టచ్ పాయింట్లతో విస్తృతంగా సేవలు అందిస్తున్నట్లు బ్యాంకు ఎండీ కల్యాణ్ కుమార్ తెలిపారు. వ్యాపార పరిమాణం రూ. 7,37,938 కోట్లకు చేరినట్లు వివరించారు.

### బజాజ్ పల్సర్ 150 బైక్..

## ‘కొత్త’గా వచ్చేసింది!

**ముంబై:**ప్రముఖ ద్విచక్రవాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో తమ పాపులర్ పల్సర్ 150 బైక్‌ను మరింత ఆకర్షణీయంగా అప్ డేట్ చేసింది. దాని మెకానికల్ సెటప్‌లో ఎలాంటి మార్పులు లేకుండా చిన్నపాటి డిజైన్, ఫీచర్ మెరుగుదలలను ప్రవేశపెట్టింది.ముఖ్యంగా పల్సర్ 150 ఇప్పుడు ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్లతో పాటు ఎల్ఈడీ హెడ్ ల్యాంప్‌తో వస్తోంది. కాగా బైక్‌లో ఇప్పుడున్న వేరియంట్‌లు అలాగే ఉంటాయి.బజాజ్ 2026 ద్వితీయార్థంలో పల్సర్ క్లాసిక్ శ్రేణిలో మార్పులు చేస్తుందని ఓవైపు ఊహాగానాలు నడుస్తుండగానే బజాజ్ ఆటో తన అత్యంత ఐకానిక్ మోటార్ సైకిళ్లలో ఒకటైన పల్సర్ 150ను రిఫ్రెష్ చేసింది. అప్‌డేటెడ్ పల్సర్ 150 శ్రేణి ధర రూ. 1.08 లక్షలు నుంచి ప్రారంభమవుతుంది. పల్సర్ 150 ఎస్‌డీ ధర రూ .1,08,772, పల్సర్ 150 ఎస్‌డీ యూజీ ధర రూ. 1,11,669లుగా ఉంది. ఇక టాప్-స్పెక్ అయిన పల్సర్ 150 టీడీ యూజీ ధర రూ. 1,15,481.



### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 6.75 | ₹ 6.77 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 1,27,650 | ₹ 1,39,250 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 2,45,000

# మళ్లీ పొగమంచు దెబ్బ

## 60కి పైగా ఇండిగో విమానాలు రద్దు



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కమ్ముకున్న దట్టమైన పొగమంచు, తక్కువ దృశ్యమానత కారణంగా దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగోకు భారీ అంతరాయాలు ఏర్పడుతున్నాయి.గురువారం ఒక్కరోజే వివిధ విమానాశ్రయాల నుండి ఏకంగా 67 విమానాలను ఇండిగో సంస్థ రద్దు చేసింది. బెంగళూరు, వారణాసి, అగర్తల, చండీగఢ్ తదితర నగరాల్లో వాతావరణం అనుకూలించకపోవడంతో కార్యకలాపాలు నిలిచిపోయాయి. డిసెంబర్ 10 నుండి పొగమంచు కారణంగా ఇండిగో తరచూ అంతరాయాలను ఎదుర్కొంటోంది.పొగమంచు పరిస్థితుల్లో విమానాల ల్యాండింగ్ కోసం పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) కఠినమైన నిబంధనలను అమలు చేస్తోంది. దీని ప్రకారం 50 మీటర్ల కంటే తక్కువ దృశ్యమానత ఉన్నప్పుడు కూడా ల్యాండ్ చేయగల అధునాతన విమానాలను, ప్రత్యేక శిక్షణ పొందిన పైలట్లను మాత్రమే విమానయాన సంస్థలు ఉపయోగించాలి. అయితే ఈ నిబంధనలను పాటించడంలో, వాతావరణ సవాళ్లను ఎదుర్కోవడంలో ఏర్పడిన వైఫల్యాలు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి. ప్రస్తుతం ఇండిగో కేవలం వాతావరణం వల్లే కాకుండా, అంతర్గత కార్యాచరణ లోపాలతోనూ సతమతమవుతోంది.ఇటీవల పైలట్ల విశ్రాంతి నిబంధనలు, సిబ్బంది కొరత కారణంగా తలెత్తిన గందరగోళాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం ఇండిగోపై కఠిన చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో సంస్థ శీతాకాలపు షెడ్యూల్‌ను 10 శాతం మేరకు కోత విధించి, రోజువారీ విమానాల సంఖ్యను 1,930కి పరిమితం చేసింది. డిసెంబర్ ఆరంభంలో ఒకే రోజు 1,600 విమానాలు రద్దు అయిన దరిమిలా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ వరుస వైఫల్యాల వెనుక ఉన్న మూల కారణాలను అన్వేషించేందుకు డీజీసీఏ ఇప్పటికే నలుగురు సభ్యుల ఉన్నత స్థాయి ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది, ఈ కమిటీ ఈ వారంలో తన నివేదికను సమర్పించనుంది.



## తగ్గిన ఎయిర్ పొల్యూషన్

**బీఎస్ 4 వాహనాలపై నిషేధం ఎత్తివేత!**


**న్యూఢిల్లీ:**ఢిల్లీలో వాయు కాలుష్యం ఎక్కువైన నేపథ్యంలో.. బీఎస్4 వాహనాలను నగరంలో ప్రవేశించకుండా నిషేధించారు. అయితే ఇప్పుడు ఆ ఆంక్షలను కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.నగరంలో గాలి నాణ్యత మెరుగుదలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.డిసెంబర్ 13న, ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 450 స్థాయిని దాటిన తర్వాత.. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ అమలులోకి వచ్చింది. ఈ సమయంలోనే రాజధానిలో కొన్ని నిర్దిష్ట వాహనాలపై తాత్కాలిక నిషేధం విధించారు. ఇప్పుడు గాని నాణ్యత మెరుగుపడటంతో.. ఈ నిషేధం తొలగించారు.బీఎస్ 6 వాహనాలు మాత్రమే నగరంలోకి ప్రవేశించాలనే నియమం అమలు చేసిన సమయంలో.. సుమారు 1.2 మిలియన్ వాహనాలను నిషేధించారు. అయితే ఇప్పుడు ఆంక్షలు నిషేధించబడినప్పటికీ..ఢిల్లీలో రిజిస్టర్ కానీ బీఎస్3, బీఎస్4 వాహనాలు నగరంలో ప్రవేశించకూడదు. నియమాలను అతిక్రమించిన వాహనదారులు భారీ జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

### బంగారం, వెండిలా..

## రాగి కూడా..

**దూసుకెళ్తున్న మెటల్ రేటు**

సాధారణంగా విలువైన లోహాలు అంటే చాలామందికి బంగారం, వెండి గుర్తుకొస్తాయి. దీంతో వీటికి డిమాండ్ ఎక్కువై.. రేటు కూడా పెరిగిపోయింది. ఇలాంటి సమయంలో రాగి ధరలు కూడా అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో కాపర్ రేటు 120 00 డాలర్లు దాటేసింది. 2025లో బంగారం, వెండి ధరలు వరుసగా 70 శాతం, 140 శాతం పెరిగాయి.



ఇదే సమయంలో రాగి రేటు ఏకంగా 35 శాతం పెరిగిపోయింది. 2009 తరువాత కాపర్ రేటు ఇంతలా పెరగడం బహుశా ఇదే మొదటిసారి. దీంతో నిపుణులు దీనిని కొత్త బంగారం లేదా కొత్త వెండి అని పిలుస్తున్నారు.

**రాగి ధరలు భారీగా పెరగడానికి కారణాలు**

మార్కెట్లో రాగి ధరలు భారీగా పెరగడానికి ప్రధాన కారణం..భౌగోళిక, రాజకీయ కారణాలు. రాగిని ఎక్కువగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో, డేటా సెంటర్లలో, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులలో వినియోగించడంఅమెరికా విధించిన సుంకాలు కూడా రాగి ధర పెరగడానికి ఓ కారణం అనే చెప్పాలి. సుంకాల కారణంగా.. రాగి రేటు భవిష్యత్తులో పెరుగుతుందేమో అని చాలామంది దీనిని నిల్వ చేసుకుంటున్నారు. దీంతో సరఫరా తగ్గిపోయి.. డిమాండ్ పెరుగుతోంది. డిమాండుకు తగిన సరఫరా లేకపోవడం వల్ల.. ధర పెరిగింది. రాగి ఉత్పత్తి తగ్గడం కూడా సరఫరా తగ్గడానికి కారణమైంది.

# గాల్లో తేలినట్టుందే..

## ఇండియాలోనూ ఎగిరే టాక్సీలు వచ్చేశాయ్

**న్యూఢిల్లీ:**ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుని గంటల తరబడి వేచి చూసే రోజులకు కాలం చెల్లనుందా.. అంటే అవుననే చెప్పాలి. గాల్లో ప్రయాణించే పక్షిలా.. నగరంలోని గగనతలంలో విహరిస్తూ గమ్యాన్ని నిమిషాల్లో చేరుకునే ఎయిర్ టాక్సీ కల సాకారం కాబోతోంది.బెంగళూరుకు చెందిన ‘సరళా ఏవియేషన్’ తమ అధునాతన ఎయిర్‌క్రాఫ్ట్‌తో భారత విమానయాన రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలికింది.బెంగళూరుకు చెందిన స్టార్టప్ ‘సరళా ఏవియేషన్’ అభివృద్ధి చేసిన ఎలక్ట్రిక్ వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ విమానం హాఫ్-స్కేల్ ప్రోటోటైప్ గ్రౌండ్ టెస్టింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపింది. నగరంలోని కంపెనీ టెస్ట్ ఫెసిలిటీలో జరిగిన ఈ పరీక్షలు దేశీయ ఎయిర్ టాక్సీ ప్రయాణాన్ని నిజం చేసే దిశగా నిలిచాయి.

ఈ విమానం ప్రత్యేకతలు

7.5 మీటర్ల భారీ రెక్కల విస్తీర్ణంతో రూపొంది ప్రస్తుతం భారతదేశంలో ఒక ప్రైవేట్ సంస్థ అభివృద్ధి చేసిన అతిపెద్ద, అధునాతన విమానంగా గుర్తింపు పొందింది. కేవలం 9 నెలల కాలంలోనే అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా దీన్ని సిద్ధం చేశారు. సాధారణ మోడల్స్ లాగా కాకుండా ఈ విమానాన్ని మొదటి నుంచే వాణిజ్య ధ్రువీకరణ పొందేలా డిజైన్ చేశారు. ఇది భవిష్యత్తులో రాబోయే 15 మీటర్ల రెక్కల విస్తీర్ణం కలిగిన పూర్తిస్థాయి విమానానికి పునాదిగా నిలుస్తుంది. ’ఈ విభాగంలో కేవలం మొదటి స్థానంలో ఉండటం కాదు, ఏవియేషన్ రంగంలో ఒక దిగ్గజంగా ఎదగడమే మా లక్ష్యం’ అని సరళా ఏవియేషన్ సహ వ్యవస్థాపకులు, సీటీఓ రాకేష్ గావ్కర్ పేర్కొన్నారు. కంపెనీ తన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ కింద తయారు చేసిన ఆరు సీట్ల ఎలక్ట్రిక్ ఫ్లయింగ్ టాక్సీతో ఎంతో మేలు జరుగుతుందని సంస్థ పేర్కొంది. ఇది బెంగళూరు, ముంబై, ఢిల్లీ, పుణె వంటి మెట్రో నగరాల్లో గంటల తరబడి ఉండే ట్రాఫిక్ ప్రయాణ సమయాన్ని నిమిషాల్లోకి తగ్గించనుందని చెప్పింది.

నిధుల సేకరణ

ఇప్పటికే ఈ సంస్థ తన కార్యకలాపాల కోసం సుమారు 13 మిలియన్ డాలర్ల (సుమారు రూ.108 కోట్లు) నిధులను సేకరించింది. దీనికి అదనంగా, భారత్ మొబిలిటీ ఎక్స్‌పోలో జాతీయ ప్రదర్శన కోసం ఒక పూర్తిస్థాయి స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను కూడా సిద్ధం చేసింది. 2024లోనే, కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్వహించే బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (ఃఎంఒ)తో సరళా ఏవియేషన్ ఒప్పందం కుదుర్చుకుంది. నగరంలోని ప్రధాన ప్రాంతాల నుంచి ఎయిర్‌పోర్ట్‌కు తక్కువ సమయంలో ప్రయాణించేలా వుఱూఱ సేవలను ప్రారంభించడమే ఈ భాగస్వామ్య ప్రధాన ఉద్దేశమని తెలిపింది.



తదుపరి దశ ఏమిటి?

గ్రౌండ్ టెస్టింగ్ విజయవంతం కావడంతో కంపెనీ ఇప్పుడు తన ఎయిర్ టాక్సీ ప్రోగ్రామ్‌లో అతి ముఖ్యమైన ధ్రువీకరణ దశలోకి ప్రవేశించింది. త్వరలోనే ఈ హాఫ్-స్కేల్ విమానం గాలిలోకి ఎగిరే అవకాశం ఉంది. ఇది విజయవంతమైతే భారత్ సొంత ఎయిర్ టాక్సీలను కలిగిన దేశాల జాబితాలో చేరుతుంది.

## బంగ్లాదేశ్ కోసం నా దగ్గర కొత్తప్లాన్

బంగ్లాదేశ్‌ను నిర్మించేందుకు తనవద్ద ప్లాన్ ఉందని వెల్లడించారు. కలిసికట్టుగా దానిని నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తన తల్లి, మాజీ ప్రధాని ఖలీదా జియా అనారోగ్యం గురించి ప్రస్తావించారు.“1971లో ఒకసారి.. మళ్లీ 2024 జులైలో మరోసారి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నాం. మెరుగైన బంగ్లాదేశ్ నిర్మించేందుకు, శాంతిని తీసుకొచ్చేందుకు బీఎన్‌పీ అవిశ్రాంతంగా పనిచేస్తుంది. ఈ ప్రయాణంలో అన్ని వర్గాలను కలుపుకొని వెళ్తాం. ఉస్మాన్ హాదీ (ఇటీవల హత్యకు గురైన విద్యార్థి నాయకుడు) ప్రజాస్వామ్య బంగ్లాదేశ్ కోసం కలలు కన్నాడు. అతడి కల కోసం బీఎన్‌పీ పనిచేస్తుంది” అని పుర్బాచల్‌లో జరిగిన సభలో ప్రసంగించారు. అలాగే మాజీ ప్రధాని హసీనా పాలనపై విమర్శలు గుప్పించారు. ఆమె పాలనలో ఎవరూ ఒక్క మాట కూడా మాట్లాడలేకపోయారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇన్నేళ్ల తర్వాత స్వదేశానికి వచ్చిన ఆయన్ను పార్టీ కార్యకర్తలు చుట్టుముట్టారు. భారీగా మద్దతుదారులు రావడంతో భద్రతా సిబ్బంది ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే, ప్రస్తుతం ఢాకాలో చికిత్స పొందుతోన్న తన తల్లి ఖలీదా జియా గురించి మాట్లాడుతూ.. తన మనసంతా ఆమె వద్దే ఉందని అన్నారు. ఈ ప్రసంగం అనంతరం తన తల్లిని చూసేందుకు ఆసుపత్రికి వెళ్లారు.

## కేవలం సమాచారం సేకరణ కోసమే..

యూట్యూబ్, ఎక్స్ వంటి ఇతర మాధ్యమాలకు కూడా ప్రస్తుతం కొనసాగుతున్నాయి.ఇక, తమ ఖాతాల్లో తప్పుదోవ పట్టించే పోస్టులు, నకిలీ సమాచారం ఉన్నట్లయితే వాటిని తక్షణమే సీనియర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆ మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. వీపీఎన్‌లు, నకిలీ వెబ్‌సైట్లు, వెబ్ ప్రాక్సీలు వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోను ఉపయోగించొద్దని సైనికులను మరోసారి హెచ్చరించారు. డిజిటల్ అవగాహన, దేశ భద్రత మధ్య సైనికులు సమతూకంగా ఉండాలని ఈ మార్గదర్శకాలతో గుర్తుచేశారు.

# కరీంనగర్ జిల్లా ఏఈఓల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

- ఐక్య పోరాటమే సమస్యలకు పరిష్కారం
- టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేపీసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 25(జనంసాక్షి):** కరీంనగర్‌లోని టీఎన్జీవోల సంఘ భవనంలో గురువారం రోజు కరీంనగర్ జిల్లా వ్యవసాయ విస్తరణా ధికారుల (ఏఈఓ) సంఘం ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడి ఏకగ్రీ వంగా ముగిశాయి. ఈ ఎన్నికలకు అగ్రికల్చర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు హరికృష్ణ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షకులుగా హాజరై ఏఈఓల సమస్యలు, ఐక్యత, సంఘ పటిష్టత పై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేపీసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఎన్జీవో సంఘం అన్ని అనుబంధ సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగేలా కృషి చేస్తుం దని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, సేవకులే నాయకులవుతారని నాయకుడి కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేదన్నారు. బాధ్యత తీసుకుని పనిచేస్తే మనమే నాయ కులమవుతామని పిలుపునిచ్చారు. సంఘం అంటే సమిష్టి కలయిక అని, ఐక్యంగా ఉంటేనే ఉద్యోగుల సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగులు యస్మా, రాజద్రోహం వంటి కేసులను లెక్కచేయకుండా సకలజనుల సమ్మెలో పాల్గొన్నారని గుర్తు చేశారు. రాష్ట్రం వచ్చిన తరువాత కూడా పీఆర్సీ, డీఏలు లేకపోవడం, రిటైర్ అయిన ఉద్యోగులకు హెల్త్ కార్డులు, దాచుకున్న డబ్బుల కోసం ధర్నాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటి పరిష్కారానికి ఉద్యోగులందరి ఐక్య పోరాటమే మార్గం అని, సంఘాన్ని విమర్శించడం కాదు – సంఘం కోసం మనం ఏం చేస్తున్నామన్న బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా రంగు రవి కుమార్, వెంకటస్వామి కార్యదర్శిగా, శ్రావణ్ కుమార్ ట్రెజరర్ గా, ఉదయ్ కుమార్ సహా అధ్యక్షులుగా, మహేందర్, సాయికుమార్, సుచరిత, ఉపాధ్యక్షు లుగా రాజు, నిఖిల్ సాయి, ప్రసన్న, రాజశేఖర్, అనంతరాజు, రాకేష్, రాంప్ర సాద్, శిరీష ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలోటి ఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, పూర్ణచందర్ రెడ్డి సత్యం సతీష్ శ్రీనివాస్ రాకేష్ ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

### దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే

# గ్రామీణ ప్రజల ఆర్థిక అభివృద్ధి జరగాలి

- కిసాన్ జాగరణ్ అధ్యక్షులు, మేళా నిర్వాహకులు పి. సుగుణాకర్ రావు
- కరీంనగర్ 'వాటర్ జంక్షన్'గా అభివృద్ధి చెందింది - మత్స్య సాగు వైపు రైతులు దృష్టి సారించాలి
- వ్యవసాయ అనుబంధ రంగాలతోనే రైతుకు అధిక ఆదాయం
- కిసాన్ గ్రామీణ మేళాలో వక్తల అభిప్రాయం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 25 (జనంసాక్షి):** కిసాన్ జాగరణ్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో నిర్వహిస్తున్న 'కిసాన్ గ్రామీణ మేళా' రెండవ రోజు కార్యక్రమాలు అత్యంత ఉత్సాహంగా, కొనసాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులు పాటించాల్సిన ఆధునిక సాగు పద్ధతులు, ఆదాయ వృద్ధి మార్గాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ జాగరణ్ అధ్యక్షులు, మేళా నిర్వాహకులు పి. సుగుణాకర్ రావు గారు మాట్లాడుతూ... ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎల్ఎండీ, మిడ్ మానేరు, ఎగువ మానేరు, కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులతో నేడు ఒక 'వాటర్ జంక్షన్ (జల కూడలి)' గా రూపాంతరం చెందిందని తెలిపారు. సమృద్ధిగా నీటి వనరులు ఉన్న ఈ ప్రాంతంలో రైతులు కేవలం వరి పంటకే పరిమితం కాకుండా, చేపలు, రొయ్యల పెంపకం వంటి లాభసాటి రంగాల వైపు దృష్టి సారించాలని సూచించారు. భవిష్యత్తులో ఇక్కడి నుంచే విదేశా లకు చేపలు, రొయ్యలు ఎగుమతి చేసే స్థాయికి రైతులు ఎదగాలని ఆకాంక్షిం చారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవ సాయ విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ ఎల్. జలపతి రావు మాట్లాడుతూ... రైతులు అధిక దిగుబడులు సాధించడమే కాకుండా పంట మార్పిడి విధానాలు అనుసరించాలన్నారు. ముఖ్యంగా ఎఫ్‌పీఓలు ద్వారా సంఘటితమై, పంటల ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ బాధ్యతల ను రైతులే స్వయంగా నిర్వహిం చినప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతు ందని స్పష్టం చేశారు. ప్రముఖ వ్యవసాయ నిపుణులు, స్వామినాథన్ శిష్యులు వెంకటేశ్వర్లు రైతాంగం ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలు, వాటికి సాధ్యమైన పరిష్కార మార్గాలపై సమ గ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించి రైతులకు అంకితమిచ్చారు. కరీంనగర్ డైరీ జనరల్ మేనేజర్ శంకర్ రెడ్డి పాడి పరిశ్రమ రైతులకు అండగా నిలు స్తుందో, కరీంనగర్ డైరీ పాత్రను వివరించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలో పేతమే దేశాభివృద్ధికి మూలాధారం వక్తలు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.

### అభాగ్యులకు అండగా 'కళ్లెపెల్లి స్వామి'

# ఆదిలాబాద్‌లో అర్ధరాత్రి దుప్పట్ల పంపిణీ



**ఆదిలాబాద్, డిసెంబర్ 25(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని ఉత్తర జిల్లా ఆదిలాబాద్‌ను చలి వణికి స్తోంది. గత కొద్ది రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో సామాన్య ప్రజలు గజగజలాడుతున్నారు. ముఖ్యంగా సరైన ఆశ్రయం లేని నిరుపేదలు, ఫుట్‌పాత్‌లపై నివసించే అభాగ్యులు చలికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఆదిలాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త కళ్లెపెల్లి స్వామి మానవత్వాన్ని చాటుకున్నారు. చలికి వణు కుతున్న వారిని గుర్తించి..గురువారం తెల్లవారు జామున జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాలతో పాటు కలెక్టరేట్ సమీపంలోని వీధుల్లో చలికి వణుకుతూ పడుకున్న నిరుపేదలను స్వామి గుర్తించారు. ఎవరూ లేని అనాథలు, వృద్ధులు ,బిచ్చగాళ్లకు ఆయన స్వయంగా నాణ్యమైన దుప్పట్లను (చెద్దర్లను) కప్పి ప్రాణాలకు రక్షణగా నిలిచారు .సేవలో తృప్తి ఉంది: ఈ సందర్భంగా కళ్లెపెల్లి స్వామి మాట్లాడుతూ.. "ప్రస్తుతం ఆదిలాబాద్‌లో చలి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది.

మనందరం ఇళ్లలో దుప్పట్లు కప్పు కున్నా చలిని తట్టుకోలే కపో తున్నాం. అలాంటిది రోడ్డు పక్కన పడు కునే పరిస్థితి చూసి చలించిపోయాను.

### ముచ్చింతల్ 1వ వార్డులో

# ఇంటి పన్ను చెల్లింపు



**రాజేంద్రనగర్, డిసెంబర్25 (జనంసాక్షి):** ముచ్చింతల్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో భాగ ంగా 1వ వార్డు సభ్యురాలు బానూరి రమాదేవి ప్రజల రుణం తీర్చలేనిదని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం, భానూరి శివ శంకర్, జొన్నాడ రాఘవేందర్‌ల ఆధ్వర్యంలో 1వ వార్డులోని ప్రతి ఇంటికి సంబంధించిన పాత, ప్రస్తుత ఆస్తి పన్నులను ఆమె తన సొంత నిధులతో చెల్లించి రసీదులను తన కుమారుడు భానూరి ప్రదీప్ పటేల్ తో కలిసి వార్డు ప్రజలకు అందజేశారు.

# ఏసు ప్రభువు బోధనలు ప్రపంచానికి మార్గం

- సీఎం రేవంత్ రెడ్డి క్రిస్మస్ కానుక
- ప్రార్థన మందిరాలకు రూ.30 వేల చొప్పున.. రూ.33 కోట్లు కేటాయింపు
- పెద్దపల్లి ఎమ్మెల్యే. చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** క్రిస్మస్ పండగను పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణ కేంద్రంలో ప్రగతినగర్ ఇండియా మిషన్ స్కూల్ వద్ద గల భేతేల్ ప్రార్థన మందిరం, శాంతినగర్ కెనాల్ కాలువ వద్ద గల న్యూ బిలివర్ ప్రార్థన మందిరం, కవునేంట్ ప్రార్థన మందిరం, అమర్ నగర్ లోని కలవేరి ప్రార్థన మందిరం మరియు పట్టణంలోని మొగల్పుర ప్రాంతంలోని సి.ఎస్.ఐ ప్రార్థన మందిరాలలో , సుల్తానాబాద్ పట్టణంలోని భేతేల్ గ్లోబల్ చర్చిలో జరి గినటువంటి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమ ణులందరికీ క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ప్రతి వ్యక్తి సన్మార్గంలో భక్తి భావనతో ప్రార్థనలు చేయాలని సూచించిన గౌరవ పెద్ద పల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణ రావు .

**ఈ సందర్భంగా మాట్లాడుతూ...**

ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ప్రత్యేకం వాటిని ప్రతి ఒక్కరూ ఆదర్శ ప్రాయంగా ఆచరించాలని సూచించారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమని తెలిపారు. ఈ పండుగను క్రైస్తవులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 7,000 చర్చిలకు పండుగ ఖర్చుల నిమిత్తం మొత్తం 33 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. ప్రతి చర్చికి 30 వేల రూపాయల చొప్పున నిధులను మంజూరు చేయడం జరిగిందని అని అన్నారు..ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవ సోదర సోదరీమణులు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరసేద్యం.. కవితా గానం



**బుక్ ఫెయిర్‌లో ఉర్రూతలూగించిన కవి సమ్మేళనం**

**హైదరాబాద్ డిసెంబర్ 25(జనంసాక్షి):** అక్షరాల నిధి.. పుస్తకాల కాణాచి అయిన 38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ గురువారం సాయంత్రం కవితా గానంతో ఉర్రూతలూగింది. ఎన్టీఆర్ స్టేడియంలోని అనిశెట్టి రజిత వేదికపై నిర్వహించిన కవి సమ్మేళనం సాహిత్యాభిమానులను మంత్రముగ్ధులను చేసింది. బుక్ ఫెయిర్ అధ్యక్షుడు, ప్రముఖ కవి యాకూబ్, ఉపాధ్య క్షుడు బాల్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్, పేర్ల రాములు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. రెండు సెషన్లుగా సాగిన ఈ సమ్మేళనంలో సుమారు 30 మంది కవులు పాల్గొని సమకాలీన అంశాలపై తమ కలాన్ని వినిపించారు.

**హృదయాలను తాకిన కవితలు**

సమ్మేళనంలో ఒక్కో కవిత ఒక్కో అనుభూతిని పంచింది. 'మా నాన్న ప్రవహించే.. దుఃఖ నది' శీర్షికతో సాగిన కవిత అందరినీ ఆలోచింప జేయగా.. 'దక్షిణ భారతదేశానికి బర్రె ఆవుతో సమానం' అంటూ ద్రవిడ దేశంలో బర్రె ప్రాముఖ్యతను చాటిన కవిత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేబుల్ టీవీ సంస్కృతిపై 'బలిపీఠం' పేరుతో ఒక వృద్ధ కవి వినిపించిన కవిత, టీవీ సీరియళ్లకు మహిళలు ఎలా బానిసలవుతున్నారో వ్యంగ్యంగా చెప్పడంతో సభికుల్లో నవ్వులు పూశాయి. 'కాలం పరిగెడుతోంది.. సంక్షోభంలో నేను', 'నీడ ఇంకా వేలాడుతోంది', 'తొవ్వ నేర్పిన కవిత్వం', 'గాజులు తొడుక్కున్నావా' వంటి కవితలు మనిషి అంతరంగ మథనాన్ని ఆవిష్కరించి శ్రోతల హృదయాలను తాకాయి.

**కవులకు సన్మానం**

ఈ సందర్భంగా కవులు మునాస వెంకట్, ఆనందచారి పాల్గొని కవి సమ్మేళనంలో పాల్గొన్న వారిని సన్మానించారు. తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి బాలచారి ముఖ్య అతిథిగా విచ్చేసి కవులకు అకాడమి తరపున నూతన సంవత్సర క్యాలెండర్లను అందజేశారు. కవిసమ్మేళనంలో హనీఫ్, స్వాతి శ్రీపాద, హిమజ, మేడిపల్లి రాజ్‌కుమార్, ఇబ్రహీం నిర్గన్, నిర్మలా రాణి తోట, ఎన్ లహరి, విఆర్ తూములూరి, రఘువీర్ ప్రతాప్, లావణ్య శైలేశ్వర్, తుమ్మల దేవరావు, గిరిధర్, సుంకర రమేష్జీ దేవేంద్ర, మోహన కృష్ణ, నక్క శ్రీనివాస్, టిఆర్ ల్ స్వామి, మేరెడ్డి రేఖ, అప్పు వెంకట నారాయణ పాల్గొని తమ కవితలను వినిపించారు.

# రాజీవ్ కాలనీలో కత్తిపోట్లు

**ప్రాణం భయంతో షాపులోకి దూరిన వ్యక్తి**

**గొడవను అడ్డుకోబోయిన తండ్రి కొడుకులకుపై దాడి**



**యాలాల్ డిసెంబర్ 25 (జనంసాక్షి) :** తాండూరు పట్టణ సమీపంలో గల రాజీవ్ కాలనీలో గురువారం రాత్రి ఇద్దరు వ్యక్తుల మధ్య మామూలు గొడవ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ మడలం ఖాన్జాపూర్ కు చెందిన గోపాల్ అనే వ్యక్తికి, ఇందిరమ్మ కాలనీకి చెందిన కిట్టు అనే వ్యక్తికి మధ్యన పాత కక్షలతో గొడవ జరిగింది. ఈ క్రమంలో గోపాల్ అనే వ్యక్తి కిట్టు పైన కత్తితో దాడికి ప్రయత్నించగా కిట్టు ప్రాణభయంతో తప్పించుకునే క్రమంలో అక్కడే కాలనీలో ఉన్న నూర్ అహ్మద్ కు చెందిన చికెన్ షాప్ లోకి దూరి షట్టర్ వేసుకున్నాడు. అక్కడే షాపు బయట ఉన్న నూర్ అహ్మద్ , అతని కుమారుడు అబ్దుల్ గొడవ ఎందుకు పడుతున్నారని గోపాల్ ను ప్రశ్నించుచున్న సమయంలో వారిపై విచక్షణారహితంగా కత్తితో దాడి చేశాడు అని అక్కడి ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ క్రమంలో స్థానికులు గాయపడిన తండ్రి కుమారులను అక్కడే ఉన్న ప్రభుత్వ ఆసపత్రికి తరలించగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న నూర్ అహ్మద్ ను డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు రిఫర్ చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి నిందితుడు గోపాల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు పోలీసులు తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణా - ప్రభుత్వ ఆదాయానికి గండి

- ప్రతి రోజు 30నుండి 50ట్రాక్టర్‌లతో తరలింపు
- నిదంధనలు పాటించని వ్యాపారులు



**కౌటాల డిసెంబర్ 25 (జనంసాక్షి):** తాటి పల్లి గ్రామ సమీపంలో గల పెన్ గంగా రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ ఇసుక దందా కొనసాగుతుంది. ఇసుకతో వ్యాపారులు లక్షల్లో సంపాదిస్తున్నారు. దాంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడటంతో పాటు సహజ వనరులు దెబ్బ తింటున్నాయి. నదుల్లో, వాగుల్లో భూ గర్భ జలాలు అడుగంటూ తున్నాయి. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. గృహ నిర్మాణాల పేరుతో ప్రధాన రహదారి పక్కనే సిమెంట్ ఇటుకల తయారీల కోసం ఇసుకను వాడుకుంటున్నారు.

**ఇష్టానుసారంగా ఇసుక దందా**

కౌటాల మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. అక్రమార్కులకు ఇసుక దందా వల్ల కాసుల పంట పండిస్తోంది. తాటిపల్లి గ్రామ సమీపంలోని పెన్ గంగా నది,ఘూరెపల్లి ప్రాణహిత నది, గుండాయి పెట్, డబ్బా వాగుల నుంచి ఇసుక పెద్దఎత్తున తరలుతోంది. ఆయా నది, వాగుల నుంచి ప్రతీరోజు 30 నుంచి 50 ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారు.వ్యాపారులు ఒక్కో ట్రాక్టర్ ఇసుకను రూ.1500 నుంచి రూ.2000 వరకు విక్రయిస్తున్నారు. ట్రాక్టర్ల రాకపోకలతో రోడ్లు అధ్వానంగా మారడంతో పాటు ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. అప్పుడప్పుడు తనిఖీలు చేస్తూ పట్టుబడిన ట్రాక్టర్లకు అధికారులు నామమాత్రంగా జరిమానా విధిస్తున్నారు.

**సంబంధిత అధికారులు పట్టించు కోవడం లేదనే ఆరోపణ**

ఇసుక రవాణా జరుగుతున్నా సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ల వేగానికి అడ్డూ అదుపు లేదు. కనీసం వెనకాల వచ్చే వాహనాలకు కూడా దారి ఇవ్వని పరిస్థితి ఉంది. ట్రాక్టర్ల మోతకు పరిసర గ్రామస్తులకు కంటిమీద కునుకు ఉండడం లేదు. అధికారులు స్పందించి ఇసుక తరలిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు. ఇసుక రవాణాపై నిఘా పెంచుతామని, అక్రమంగా ఇసుక తరలించే వారి పై చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.

**సిమెంట్ ఇటుకల తయారీ వద్ద భారీగా ఇసుక నిల్వ**

నదులు, వాగులు, ఒర్రెల నుంచి ఇసుక తరలించాలంటే అనుమతులు తప్పనిసరి. గృహ నిర్మాణాలకు, ప్రభుత్వ అభివృద్ధి పథకాలకు స్థానికంగా ఉన్న వాగులు, వంకల నుంచి ఇసుక తవ్వుకునేందుకు అనుమతులు ఇస్తారు. ప్రభుత్వానికి చలాన చెల్లించాల్సి ఉంటుంది. కానీ నిబంధనలు గాలికి వదిలేస్తున్నారు. ఇష్టారాజ్యంగా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నారు. వాగుల నుంచి తరలించిన ఇసుకను సిమెంట్ బ్రిక్స్ తయారీ కేంద్రాల వద్ద భారీగా నిల్వ చేస్తున్నారు. స్థానికులు, రైతులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్పా అధికారులు దాడులు చేయడం లేదు.

వందల ట్రాక్టర్లు నడుస్తున్నాయి.

**దత్తు పటేల్ ఆలయ కమిటీ చైర్మన్ తాటిపల్లి.**

తాటిపల్లి గ్రామ సమీపంలోని పెన్ గంగా నది నుంచి నిత్యం ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్నారు. ఇసుక తరలించడానికి నదిలోనే తాత్కాలికంగా రోడ్డు వేశారు. వందల ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తుండడంతో వాగులో పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. ఇసుక తరలిస్తుండడంతో వాగు మధ్యలో ఉన్న శ్రీ హనుమాన్ మందిరం ఆవరణ సైతం ఏటా కొంత కోతకు గురవుతోంది.. అధికారులు చర్యలు తీసుకోవాలి.

**కేసులు నమోదు చేస్తాం**

కౌటాల మండల కేంద్రంలో గల పెన్ గంగా, వాగులు,ఒర్రెల నుండి అక్రమంగా ఇసుక రవాణా చేయడం చట్ట విరుద్ధం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మాత్రమే అనుమతి ఇచ్చాము. మిగత వాళ్ళ పర్మిషన్ తీసుకోవాలి. రెవెన్యూ వారి పర్మిషన్ లేకుండా ఇసుక ట్రాక్టర్ పట్టు పడితే కేసులు నమోదు చేస్తామని కౌటాల మండల ఎమ్మార్వో ప్రమోద్ తెలిపారు.

# సైబర్ వలలో ప్రభుత్వ ఉద్యోగి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25 (జనంసాక్షి):** పోలీసులు పదేపదే సైబర్ నేరగాళ్ల బారిన పడవద్దని, మొబైల్ ఫోన్లో వస్తున్న యాప్‌లను ఇన్స్టాల్ చేయొద్దని ఎన్నిసార్లు చెప్పినా కూడా, విద్యావంతులు మాత్రం మోసపోతున్నారు.సైబర్ నేరగాళ్లు కాదేది మోసానికి అనర్హం అన్నట్లుగా ఘరానా సైబర్ నేరగాళ్ల వలలో పడి భారీ మొత్తంలో ఓ ప్రభుత్వ ఉద్యోగి డబ్బులు పోగొట్టుకున్న వైనం వేములవాడలో చోటు చేసు కుంది. వేములవాడకు చెందిన ట్రాన్స్కో ఉద్యోగి ఆవునూరు భాస్కర్ తన మొబైల్ ఫోన్లో ఏపీకె ఆప్ ఓపెన్ చేయడంతో తన ఖాతా నుండి ఏకంగా రూ.13 లక్షలు సైబర్ నేరగాళ్లు కాజేశారు.తన మొబైల్ ఫోన్కు వచ్చిన ఏపీకె ఫైల్ ఓపెన్ చేయడంతో సైబర్ నేరగాళ్ళు ఫోన్ హ్యాక్ చేసి తన బ్యాంకు ఖాతాలోని రూ 13 లక్షలు పోగొట్టుకున్న తను మోసపోయానని గుర్తించాడు. భాస్కర్ ప్రస్తుతం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి ట్రాన్స్ కో లైన్ మెన్‌గా పని చేస్తున్నారు. ఈ సంఘటనపై బాధితుడు జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా చదువుకున్న విద్యావంతులు అత్యాశకు పోకుండా పోలీసులు సూచిస్తున్న నియమాలు పాటిస్తే సైబర్ మోసగాళ్ల బారి నుండి బయటపడవచ్చు.

# నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 25 (జనంసాక్షి) :** క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని కుత్బుల్లా పూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ నియోజక వర్గంలోని పలు ప్రాంతాలలోని చర్చిలలో క్రైస్తవ సోదరులు ఏర్పాటుచేసిన వేడుకలకు ముఖ్యఅ తిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గాజుల రామారం డివిజన్ పరిధిలోని మహదేవపు రంలోని భారత్ ఫంక్షన్ హాల్లో ప్రేయర్ పవర్ చర్చ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే క్రిస్మస్ వేడుక ప్రేమ, కరుణా, త్యాగాలకు ప్రతీక గా నిలుస్తుం ది అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి,పలు చర్చిల పాస్టర్లు, టీఆర్ఎస్ నాయకులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

### పిచ్చికుక్క స్వైరం విహారం...

# 25 మందికి గాయాలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25 (జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో బుధవారం సాయంత్రము, గురువారం ఉదయం పిచ్చికుక్క దాడి చేయడంతో దాదాపు 25 మంది భక్తులకు,పట్టణ ప్రజలకు తీవ్ర గాయాల య్యాయి.ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా రాజన్న ఆలయం బారికేడ్లు వేయడం, సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ పెర గడంతో ఓ పిచ్చికుక్క స్వైర విహారం చేస్తూ దాదాపు 25 మందిని గాయ పరిచింది. బాధితులందరినీ వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. పట్టణంలో యదేచ్ఛగా కుక్కలు తిరుగుతూ కరుస్తున్నా కూడ సంబంధిత అధికారులు పట్టించు కోవడంని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పట్టణంలో తిరుగు తున్న కుక్కలతో పాటు,కోతుల బెడద నివారించాలని కోరుతున్నారు.

# ఖాళీ భూములపై కన్నేసిన భూ మాఫియా

- నగర శివారుల్లో అక్రమ కట్టడాల మోత
- ప్రభుత్వ, అసైన్డ్, చెరువు శిఖం భూములపై ఆక్రమణలు
- ప్రీకాస్ట్ గోడలు, రేకుల షెడ్లతో రాత్రికిరాత్రే కబ్జా
- చేతులెత్తేసిన రెవెన్యూ, ఇరిగేషన్, అటవీ యంత్రాంగం





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** నగర శివారుల్లో ఖాళీ జాగా కనిపిస్తే చాలు.. తగిన ధ్రువపత్రాలు సృష్టిచుకుని, తక్షణమే రేకుల షెడ్లు, ప్రీకాస్ట్ గోడలతో కబ్జా చేయటం పరిపాటిగా మారింది. తాజాగా కొందరు నేతల కన్ను గ్రామకంఠంతో పాటు బడుగు, బలహీన వర్గాల ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూములపై పడింది. 13 పురపాలికలు జీహెచ్ఎంసీలో విలీనం కావటం, మిగిలిన గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలుగా మారటంతో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. శివారుల్లో గ్రామకంఠంలో ఎక్కడెక్కడ మిగులు భూములున్నాయనే అంశంపై ఇప్పటి వరకు స్పష్టమైన లెక్కలు లేవు. రివిజన్ రిజిస్టర్‌లో నమోదైన గ్రామకంఠ భూములను ఎవరికి వారు మార్పులు చేర్పులు చేసుకుని హక్కుదారులుగా మారినట్లు తెలుస్తోంది. ఈ లోపాలను ఆసరాగా చేసుకుని భూదందా యథేచ్ఛగా సాగుతోంది.

**భూదందా ఇలా..**

ఘట్కేసర్ మున్సిపల్ సర్కిల్ కొర్రెములలోని సర్వే నెంబర్లు 739 నుంచి 749 వరకు 147 ఎకరాల్లో 1985లో ఏకశిలానగర్ పేరుతో లేఅవుట్ వేశారు. అందులోని 47 ఎకరాలను 2006లో వ్యవసాయ భూమిగా మార్చి లేఅవుట్ స్వరూపాన్నే మార్చారని ప్లాట్ల యజమానులు ఫిర్యాదు చేశారు. ఇదే లేఅవుట్‌లో రెండు బడా రియల్ ఎస్టేట్ సంస్థలు ప్రహరీలు నిర్మించి కొంత మేర కబ్జా చేశాయని ఆరోపిస్తున్నారు.

– కొర్రెములలోని సర్వే నెంబర్ 796లో 11.20 ఎకరాల భూమి ఉండగా, అందులో 7.20 ఎకరాల పరిధిలో ఓ కాలేజీని ఏర్పాటు చేసి, మిగిలిన నాలుగు ఎకరాలను కబ్జా నిర్మాణాలు సాగిస్తున్నారు. అల్వాల్ మండలం జొన్నబండలోని ఒక ఎన్‌క్లేవ్‌లో 900 గజాల పార్కు స్థలం కబ్జాకు గురై, 236 ప్లాట్లకు పార్కు లేకుండా పోయిందని స్థానికులు చెబుతున్నారు.

– దేవరయాంజల్‌లోని తురకోని కుంట శిఖం భూమిలో లారీలకు సంబంధించిన వెయ్‌బ్రిడ్జ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అన్నోజిగూడలోని సర్వే నెంబర్లు 9, 10లోని పదెకరాల లేఅవుట్‌లో ఒక ఎకరం విస్తీర్ణంలోని పార్కును ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు. అదే ప్రాంతంలోని సర్వే నెంబర్ 14లో రెండెకరాల ప్రభుత్వ భూమిని రియల్టర్లు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టగా, రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చి వదిలేశారనే విమర్శలు ఉన్నాయి.

– చౌదరిగూడలోని వెంకటాద్రి టౌన్‌షిప్ వద్ద సర్వే నెంబర్ 867/2లో అనుమతులు లేకుండా రెండు భవనాలు నిర్మిస్తున్నా మున్సిపల్, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముత్వెల్లిగూడలో ప్రధాన రోడ్డును తొమ్మిది అడుగులు ఆక్రమించి సెల్లార్‌తో పాటు భవన నిర్మాణం సాగుతున్నా ఫిర్యాదులకు స్పందన లేదు.

– బోడుప్పల్ పరిధిలోని సర్వే నెంబర్లు 63/1 నుంచి 63/29 వరకు ఉన్న 30 ఎకరాల ప్రభుత్వ భూమి క్రమంగా ఆక్రమణకు గురవుతోంది. వివిధ కాలనీల పేరుతో మధ్యదళారులు 60 నుంచి 80 గజాల ప్లాట్లను గజానికి రూ.10 వేల చొప్పున విక్రయిస్తున్నారు. బోడుప్పల్, కాప్రా, యప్రాల్, జవహర్‌నగర్, నాగారం, చీర్యాల, గాగిల్లాపూర్, డి.పోచంపల్లి వంటి ప్రాంతాల్లో ప్రభుత్వ, అసైన్డ్, చెరువు శిఖం, అటవీ భూములు భారీ స్థాయిలో కబ్జాకు గురవుతున్నాయి. నగర శివారుల్లో ప్రభుత్వ భూముల ఆక్రమణపై తరచూ ఫిర్యాదులు వస్తున్నా.. రెవెన్యూ, ఇరిగేషన్, అటవీ శాఖల యంత్రాంగం స్పందించకపోవడంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

# యేసు క్రీస్తు బోధనలు ఆదర్శనీయం





- నీలం మధు ముదిరాజ్
- వికలాంగులకు నిత్యావసర సరుకులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన నీలం

**పటాన్చెరు డిసెంబర్ 25 (జనంసాక్షి):** శాంతి, సౌభ్రాతృత్వం, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆదర్శనీయం, అనుసరణీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చిట్కుల్ పరిధిలోని బ్యులా, ఎంవీ చర్చిలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి వికలాంగులకు నిత్యావసర సరుకులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడిగా ప్రజల మధ్యనే నడయాడి సమాజానికి శాంతి సందేశం అందించిన దయామయుడు యేసుక్రీస్తు అని కొనియాడారు. క్రీస్తు చూపిన శాంతి మార్గం సర్వ మానవాళికి స్ఫూర్తి దాయకమని, ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ప్రేమ, జాలి, దయా గుణాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో బ్యూలా చర్చి నిర్వాహకులు ప్రకాష్ రావు, రాజ్యలక్ష్మి, ఎంవీ చర్చి నిర్వాహకులు శ్రీమాన్, వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు రవి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి, రజక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు గోపాల్, రాజ్ కుమార్, గౌరి శంకర్, నిర్వాహకులు, క్రైస్తవ నాయకులు, సోదరీ మణులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న విద్యార్థి



**బొంరాస్ పేట, డిసెంబర్ 25 (జనంసాక్షి):** మండల పరిధిలోని బాపల్లితండాకు చెందిన అభినవ్ చౌహాన్ 9వ తరగతి చదువుతున్న విద్యార్థి పాఠశాలకు సెలవులు కావడంతో ఉదయాన్నే పొలానికి వెళుతుండగా రోడ్డుపై మొబైల్ ఫోన్ దొరికింది.విషయాన్ని తండ్రి శివ నాయక్ కు చెప్పడంతో ఆయన వెంటనే దొరికిన మొబైల్ ఫోన్ ను స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై బాల వెంకటరమణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆనంద్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడి ఆత్మహత్య



**మహేశ్వరం,డిసెంబర్25( జనంసాక్షి):** ఆన్ లైన్ బెట్టింగ్ కు పాల్పడి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కందుకూరు పోలీసు స్టేషన్ పరిధిలోని దెబ్బడగూడ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది.కందుకూరు సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం... దెబ్బడగూడ గ్రామానికి చెందిన వాస్పూరి విక్రమ్(20) హైదారాబాద్ నారాయణగూడ బీజేఆర్ కాలేజీలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు.విక్రమ్ తన ఇంట్లో నుంచి సుమారు లక్ష రూపాయలు తీసుకొని ఫన్ ఇన్ ఎక్సేంజ్ అనే ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ లో పెట్టుబడి పెట్టాడు.బెట్టింగ్ లో పెట్టుబడి పెట్టిన మొత్తం డబ్బును కోల్పోయాడు.డబ్బు విషయంపై తల్లిదండ్రులు ప్రశ్నిస్తార న్నా భయంతో ఈ నెల 23 తేదీన సాయంత్రం పూట తన వ్యవసా య పొలము వద్దకు వెళ్లి పారా ఫోర్స్ అనే హెర్బి సైడ్ ను త్రాగాడు.విక్రమ్ అన్న శ్రీకాంత్ పొలానికి వెళ్లి చూడగా విక్రమ్ నేలపై పడిపోయి ఉన్నాడు.విక్రమ్ ని వెంటనే చికిత్స నిమిత్తం యశోద ఆసుపత్రికి తరలించారు.గురువారం తెల్లవారుజా మున విక్రమ్ మృతి చెందాడు.ఆన్ లైన్ బెట్టింగ్ లో డబ్బు నష్టం కారణం గానే,మానసిక ఒత్తిడితో విక్రమ్ మరణానికి కారణమైందన్నారు. తల్లిదండ్రులు,విద్యా సంస్థలు, యువత కార్యకలా పాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.ఆన్ లైన్ బెట్టింగ్ వల్ల కలిగే ప్రమాదాలపై యువతకు అవగాహన కల్పించాలన్నారు. యువత ఆన్ లైన్ బెట్టింగ్,జూద కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. చట్ట విరుద్ధమైన ఆన్ లైన్ బెట్టింగ్ కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## కవేలిగూడలో యువకుడి హత్య



**రాజేంద్రనగర్, డిసెంబర్ 25 (జనంసాక్షి):** శంషా బాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుని హత్య కలకలం రేపింది. ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రకారం డిసెంబర్ 25న ఉదయం 8 గంటల సమ యంలో కవేలిగూడ గ్రామంలో ఒక వ్యక్తి మృతి చెం దినట్టు సమాచారం అందింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేయగా, మొయినా బాద్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన జంపుల మహేష్ కుమార్ (24) బార్బర్ వృత్తి చేసే వాడు. గురువారం గుర్తు తెలియని వ్యక్తులు పదునై న ఆయుధంతో గొంతు కోసి హత్య చేసినట్టు ఫిర్యా దు నమోదైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఇన్స్పెక్టర్ తెలిపారు.

## న్యాయవాదుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా

**హైకోర్టు సీనియర్ న్యాయవాది వి.రఘునాథ్**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** జనవరి 30వ తేదీన జరిగే బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఎన్నికల్లో తనను గెలిపిస్తే న్యాయవాదుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని హైకోర్టు సీనియర్ న్యాయవాది మాజీ తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు, వి.రఘునాథ్ తెలిపారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎన్ను కో బడినటువంటి బార్ కౌన్సిల్ రెండు సంవత్సరాలకు ఎన్నుకోబడితే 8 సంవత్సరాలకు పొడిగిం చుకొని కాలయాపన చేసిందని న్యాయవా దులకు సరైన న్యాయం చేయలే దని ప్రధానంగా న్యాయవాదులు ఎదుర్కొం టున్న సమస్యల్లో హెల్త్ కార్డులు న్యాయ వాదుల రక్షణ కొరకై ప్రత్యేక చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు జరిగే విధంగా కృషి చేస్తానని న్యాయ వాదుల సమస్యలను పరిష్క రించ డంలో రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందా యని బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే భవిష్యత్తులో న్యాయవా దుల సమస్యలతో పాటు మౌలిక సదుపాయాల కోసం పాటు పడతానని సుప్రీంకోర్టు హైకోర్టు లోయర్ కోర్టు అనే తారతమ్యాలు లేకుండా న్యాయవ్యవస్థ అంతా ఒక్కటే అనే విధంగా పాటుపడతానని 41ఎ దుర్విని యోగానికి వ్యతిరేక ంగా న్యాయవాదుల గొంతుకాగా నిలబడతాననీ హామీ ఇస్తూ జనవరి 30వ తేదీన జరిగే ఎన్నికల్లో తనను అధిక మెజార్టీతో గెలిపిం చాల్సిందిగా కోరారు.

# యువతతోనే గ్రామాల అభివృద్ధి

**సర్దార్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దారెడ్డి కృష్ణారెడ్డి**



**మొయినాబాద్,డిసెంబర్25, (జనంసాక్షి):** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతతోనే సాధ్యమైన సర్దార్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దారెడ్డి కృష్ణా రెడ్డి, కేతిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ వడ్ల వెంకటయ్యచారిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతనంగా గెలు పొందిన సర్పంచ్ గోడుగు యాదయ్య యువ నాయకులను కలిసి సన్మానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని సూచించారు. యువత తప్పుడు ఆలో చన లేకుండా దురలవాట్లకు దూరంగా ఉంటూ గ్రామ అభివృద్ధిలో, గ్రామ పెద్దలతో కలిసి వని చేయాలన్నారు. అప్పుడే యువతకు మంచిపేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటారని సూచించారు. కేతిరెడ్డిపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోడుగు యాదయ్య సేవా కార్యక్రమా లతో పాటు కేతిరెడ్డిపల్లి, కంచమోనీగూడ గ్రామాల ప్రజలు ఆదరి ంచి అభిమానించి అధిక మెజార్టీతో మంచి వ్యక్తిని ఎన్నుకున్నార న్నారు. ప్రజల ఆశీర్వాదమే తనకు కొండంత బలంగా ఉందని నూతన సర్పంచ్ గోడుగు యాదయ్య పేర్కొన్నారు. ప్రజలు ఆదరిం చి అభిమానించి గెలిపించినందుకు మరింత సేవలు చేసేందుకు తనవంతు కృషిగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ రెడ్డి, పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



**హయత్ నగర్, డిసెంబర్ 25 (జనంసాక్షి):** మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్ బాపిస్టు చర్చిలో క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎల్.బి. నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఆ యేసు క్రీస్తు కృప ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు ఎల్లపుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పలువురు మహిళలకు జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరుపున క్రిస్మస్ కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, సీనియర్ మహిళా నాయకురాలు మల్లీశ్వరి రెడ్డి, డివిజన్ మహిళ అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి, వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, గుత్తా లక్ష్మారెడ్డి, కె.కె.ఎల్.గౌడ్, అనిల్, రుద్ర యాదగిరి, చర్చి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, దైవ సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం



- కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్‌లో 5 వ రోజు పత్రీజీ ధ్యాన మహాయాగం
- దివ్యచక్షువుతోనే ఆధ్యాత్మికత వస్తుంది-బ్రహ్మర్షి పత్రీజీ..క్రిస్మస్ సందేశం

**కడ్తాల్ డిసెంబర్ 25(జనంసాక్షి):** పత్రీజీ ధ్యానమహాయాగంలో బ్రహ్మర్షి పత్రీజీ క్రిస్మస్ సందేశం అందరినీ అకట్టుకుంది.ఈ సందేశంలో దివ్యచక్షువు గురించి వివరించారు.మన రెండు కళ్లు మూడోకన్నుగా మారకపోతే దేవుడి రాజ్యంలో ప్రవేశించలేమని ఏసు ప్రభు చెప్పారని తెలిపారు.మొదటి కన్ను భౌతిక చక్షువు,రెండో కన్ను మనో చక్షువు,మూడో కన్ను దివ్య చక్షువు అని వివరించారు.మనో చక్షువును శూన్యం చేయాలంటే శ్వాస మీద ధ్యాస పెట్టాలని సూచించారు.మొదటి చక్షువు నుంచి రెండో చక్షువులోకి పోవాలంటే కళ్లు రెండు మూసుకోవాలని,రెండో చక్షువు నుంచి మూడో చక్షువు కు పోవాలంటే శ్వాస మీద ధ్యాస పెట్టాలని సూచించారు.ఎప్పుడైతే మన రెండు కళ్లు మూసుకోని శ్వాస మీద ధ్యాస పెడితే అనతికాలంలోనే మూడో కన్ను లోకి ప్రవేశిస్తామని తెలియజేసారు.కింగ్ డమ్ ఆఫ్ గాడ్ మనలోనే ఉన్నాడని ఏసు ప్రభు చెప్పారని,ప్రాపంచిక విషయాలను పక్కకు పెడితేనే మనలోపలికి పోగలమని తెలిపారు.దివ్యచక్షువుతో ఆధ్యాత్మిక వస్తుందని,తాను దివ్య లోకాలకు చెందిన ఆత్మను అనే జ్ఞానం వస్తుందని స్పష్టం చేసారు.



**సంగీత నాథ ధ్యానం**

ప్రాతఃకాల సంగీత నాథ ధ్యానం ధ్యానులకు మంచి అనుభూతిని కల్గిస్తుంది.పత్రీజీ ధ్యాన మహాయాగంలో ఐదవ రోజు సంగీత కళకారుడు గణేష్ బృందం అద్భుతంగా సంగీత నాథ ధ్యానం నిర్వహించి ధ్యానులను పరవశింపజేసారు.ఈ అఖండ ధ్యానంలో పెద్ద సంఖ్యలో పిరమిడ్ మాస్టర్లు,ధ్యానులు పాల్గొని మూడుగంటల పాటు ఎంతో శ్రద్ధగా ధ్యాన సాధన చేసారు.ఈ సంగీత నాథ ధ్యానంలో బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు,బ్రహ్మవిద్వరిష్ఠ తటవర్తి రాజ్యలక్ష్మి, ధ్యానసప్తాహం ప్రాజెక్టు చైర్మన్ సంగీతబాబు, పరిణిత పత్రీ,సీనియర్ పిరమిడ్ మాస్టర్లు పాల్గొని ధ్యానులతో కలిసి నృత్యం చేసి సందడి చేసారు.

**పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం**

బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు రచించిన భగవంతుడికి ఇష్టుడు కావాలంటే పుస్తకాన్ని బ్రహ్మర్షి జక్కారాఘ వరావు ఆవిష్కరించారు.మానవుడిలోని చెడు తొలగాలంటే అనే పుస్తకాన్ని ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయ భాస్కర రెడ్డి ఆవిష్కరించారు.స్పిరిచ్యువల్ టాబ్లెట్స్ డాక్టర్ గోపాలకృష్ణ మేడమ్ బ్లవట్ స్కీ సందేశాలు అనే బుక్ ను,సీనియర్ పిరమిడ్ మాస్టర్ సాగర్ మాస్టర్ గా ఎదగాలంటే అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.వీటితో పాటు సూపర్ కిడ్స్ దివ్య మాతృత్వం,కోరికల వలన కలుగు నష్టా లు,స్పిరిచ్యువల్ ఇండియా,స్పిరిచ్యువల్ సైన్స్ బుక్స్ లను విడుదల చేసారు.అదేవిధంగా మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్టీ మాధవి చేతులమీదుగా మెడిటేషన్ స్టిక్కర్స్ ను ఆవిష్క రించారు. అనంతరం పుస్తకాల గురించి రచయితలు వివరించారు.

## గచ్చిబౌలిలో 'షైన్ స్టూడియో అండ్ వెల్‌నెస్ క్లినిక్' ఘన ప్రారంభం

- ఒకే చోట అన్ని రకాల బ్యూటీ, కాస్మెటిక్ చికిత్సలు
- ముఖ్య అతిథిగా దర్శకుడు తరుణ్ భాస్కర్ పాల్గొని శుభారంభం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25 (జనంసాక్షి) :** నగర ప్రజలకు ఆరోగ్యం, వ్యక్తిగత సంరక్షణ, అందం, జీవనశైలి మెరుగుదల సేవలను ఒకే చోట అందించాలనే లక్ష్యంతో గచ్చిబౌలి ప్రాంతంలో ఏర్పాటు చేసిన షైన్ స్టూడియో అండ్ వెల్‌నెస్ క్లినిక్ ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. వినాయక్ నగర్‌లోని డొమినోస్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ ఆధునిక వెల్‌నెస్ కేంద్రాన్ని ప్రముఖ సినీ దర్శకుడు, కథకుడు తరుణ్ భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ, వేగవంతమైన నగర జీవన విధానంలో ఆరోగ్యంతో పాటు వ్యక్తిగత సంరక్షణకు ప్రాధాన్యం పెరుగుతోం దని అన్నారు. అన్ని రకాల బ్యూటీ, కాస్మెటిక్ చికిత్సలను ఒకే చోట అందించేలా ఇలాంటి కేంద్రాలు ప్రారంభం కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కూడా), వరంగల్ మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ పాల్గొని క్లినిక్ నిర్వాహకులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ, ప్రజల జీవన ప్రమాణా లను మెరుగుపరిచేలా ఇలాంటి వెల్‌నెస్ కేంద్రాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. క్లినిక్ నిర్వాహకులు మాట్లా డుతూ, ఆధునిక సాంకేతికతతో పాటు అనుభవజ్ఞులైన నిపుణుల పర్యవేక్ష ణలో బ్యూటీ, కాస్మెటిక్, వెల్‌నెస్‌కు సంబంధించిన సమగ్ర సేవలను అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన ట్లు తెలిపారు. శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతతతో పాటు వ్యక్తిగత అందాన్ని పెంపొందించే విధంగా చికిత్సలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి నగరంలోని ప్రముఖులు, సినీ అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రారంభోత్సవం అనంతరం క్లినిక్‌లో అందుబాటులో ఉన్న వివిధ సేవలపై ప్రత్యేక పరిచయ కార్యక్ర మాన్ని కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా షైన్ స్టూడియో అండ్ వెల్‌నెస్ క్లినిక్ వ్యవస్థాపకులు డాక్టర్ వేణు యాదవ్ మాట్లాడుతూ, నాణ్యమైన చికిత్సలు, విశ్వసనీయ సేవలతో ప్రజల నమ్మకాన్ని సంపాదించడమే తమ లక్ష్యమని తెలిపారు. గచ్చి బౌలి ప్రాంతంలో కొత్తగా ప్రారంభమైన ఈ వెల్‌నెస్ కేంద్రానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు.

## బ్రతుకంతాబాల్యమే పుస్తకావిష్కరణ



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్25,(జనంసాక్షి) :** నిర్మల్‌లో విశ్రాంత ఎంపీడీవో చట్ల గజ్జారాం రచించిన "బ్రతుకంతా బాల్యమే" వచన కావ్యాన్ని గురువారం స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో ఘనంగా ఆవిష్కరించారు. డా.అప్పాల చక్రధారి అధ్యక్షతన డా.గోపు కిషన్ పుస్తకాన్ని ఆవిష్కరించగా, డా.దామెర రాములు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ కవి బొందిడి పురుషోత్తమరావు పుస్తక సమీక్ష నిర్వహించగా, జీవితంలోని వివిధ కోణాలను సరళమైన భాషలో ప్రతిబింబించిన కావ్యమని వక్తలు ప్రశంసించారు. ఇది చట్ల గజ్జారాం రచించిన మూడవ కావ్యమని, ఇంకా మరిన్ని రచనలు రావాలని ఆకాంక్షించారు. సభను డా. నేరెళ్ల హనుమంతు సమన్వయం చేశారు.ఈకార్యక్రమంలో ప్రముఖ కవులు పత్తి శివప్రసాద్, మునిమాడుగుల రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ, ఆప్యాయతతో జీవించాలి

- మధిర నియోజకవర్గంలోని బయ్యారం చర్చిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు



**మధిర (జనంసాక్షి) :** మానవులంతా ప్రేమ, ఆప్యాయతతో జీవించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. చారిత్రాత్మకమైన బయ్యారం చర్చి నిర్మించుకొని 125 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చర్చ్‌కు చేరుకున్న సోదర సోదరీమణులందరికీ, స్నేహితులకు, రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా బయ్యారం చర్చ్‌కు రావడం ఫాదర్ తో ప్రార్థనలు చేయించుకొని కేవలం మధిర నియోజకవర్గంలోని కుటుంబాలకే కాకుండా రాష్ట్రం మరియు దేశంలోని అన్ని కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రధానంగా మానవ మనుగడకు ప్రపంచవ్యాప్తంగా సహజీవనంతో జీవించేలా తద్వారా మానవ మనుగడకు మనం అంతా ప్రేమతో ఆప్యాయతతో బతికేలా ఉండాలని ప్రార్థించినట్టు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ప్రభువు ఆశీర్వాదాలు ఉండాలని మంచి జరగాలని, కుటుంబాలు బాగా ఎదిగి పిల్లలు మంచిగా చదువుకొని ఎదగాలని ఫాదర్‌తో ప్రార్థన చేయించుకుని ఇక్కడి నుంచి బయలుదేరుతామని కేవలం ప్రార్థనలు చేయించుకుని బయలుదేయటమే కాదు ప్రభువు ఏ సందేశాన్ని అయితే మానవాళికి అందించారూ ఇతరుల కోసం, వారి ఇబ్బందుల నుంచి బయటపడేయడం కోసం ఎలా జీవించాలో ప్రభువు జీవితం మనకు నేర్పిస్తుందని అన్నారు. ఒకరికి మరొకరు సహాయ సహకారాలతో జీవించేందుకు ప్రభువు ఆశీస్సులు మనందరిపై ఉండాలని ప్రభువును ప్రార్థిస్తున్నానని అన్నారు. ప్రజలందరి యోగక్షేమాల కోసం ఈ అధికారం ఉపయోగ పడే విధంగా మన ఆలోచనలు మనం మార్గం ఉండేటట్టుగా ప్రభువు మనల్ని నడిపించాలని ఆ ప్రభువును కోరుకుంటున్నానని తెలిపారు. ప్రభువు చూపించిన మార్గంలో పయనిస్తూ తోటి వారి కోసం పనిచేద్దామని మరోసారి ఎంతో చారిత్రాత్మకమైన ఈ బయ్యారం చర్చి నుంచి 125 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎంతో వైభవంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారని తెలుసుకొని ఆ వేడుకలు వైభవంగా జరగాలని ప్రపంచవ్యాప్తంగా శాంతి సందేశం వెళ్లేలా ఉత్సవాలు భారీగా ఉండాలని తాను కోరుకుంటున్నాను. బయ్యారంలో అభివృద్ధి కోసం కాకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం భగవంతుడు నిండుగా మనకు శక్తిని ఇవ్వాలని ఆయన శక్తితో వచ్చే అధికారం హోదాతో కూడా ప్రజా సంక్షేమ కోసం ఉపయోగ పడేట్టుగా మన ఆలోచనలు మన మార్గాన్ని నడిపించే విధంగా వారు ఆశీర్వదిస్తారని మనస్పూర్తిగా కోరుకుంటూ అందరికీ రాబోయే రోజుల్లో మంచి జరగాలని ఆకాంక్షించారు.

# పదునైన పంచులు పసునూరి సొంతం

- పాలకుల పలాయనవాదం మీద ఆయన అస్త్రం
- 'పసునూరి పంచ్' పుస్తకావిష్కరణ సభలో వక్తలు
- పుస్తకాన్ని విష్కరించిన సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి




**హైదరాబాద్ (జనంసాక్షి) :** పసునూరి రవీందర్ ప్రజల పక్షాన నిలబడి పదునైన పంచ్‌లు రాశాడని వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ చరిత్ర పరిశోధకులు డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన బుక్ ఫెయిర్‌లోని కొంపల్లి వెంకట్ గౌడ్ వేదిక మీద పసునూరి రవీందర్ రచించిన 'పసునూరి పంచ్' పుస్తక ఆవిష్కరణ సభ ఘనంగా జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'మనకు దిగంబర కవిత్వం తెలుసు. సమాజం భ్రష్టు పట్టినప్పుడు దిగంబర కవిత్వం వచ్చింది. ఈ పసునూరి పంచ్ లు అంతకంటే శక్తి వంతంగా ఉన్నాయి. పాలకుల పలాయనవాదం మీద ఎక్కు పెట్టిన అస్త్రం పసునూరి పంచ్. ఇది అందరూ చదవాలి. ఇలాంటి పంచ్ పుస్తకాలు మరెన్నో రావాలి' అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ 'భారతీయ జర్నలిజంలో పంచ్ లు రాసిన వాళ్ళు చాలా తక్కువగా ఉన్నారు. అక్బర్ అలహాబాదీ వంటి 1980లో ఇలాంటి పంచ్‌లు రాశారు. ఈ కాలానికి సరిగా సరిపోయే పంచ్‌లు రాశాడు పసునూరి రవీందర్. రోజువారి విషయాన్ని ప్రస్తావించి, ముక్తాయింపులో పంచ్‌తో ముగించి రాశాడు. ఈ కృషి రానున్న కాలంలో మరింత విస్తృతం కావాలి. కాలం మారుతున్నది. పసునూరి రాసిన పంచ్ లు ఇవాళ రాయలేని పరిస్థితులు వస్తున్నాయి' అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన జనంసాక్షి ఎడిటర్ ఎంఎం రహమాన్ ప్రసంగిస్తూ 'తెలంగాణ ఉద్యమకాలం నుండి అలుపెరుగని కృషి చేస్తున్న పస ఉన్న కలం పసునూరి రవీందర్. వర్తమాన రాజకీయాలను చాలా శక్తివంతంగా వ్యక్తీకరించాడు పసునూరి. నేతల ద్వంద్వ విలువలపై ఎక్కు పెట్టిన తీరు ప్రశంసనీయం. ఆయన పాలకుల తీరు చూసి మంచి పంచ్‌లు కొట్టాడు' అని పసునూరిని అభినందించారు. శాతవాహన విశ్వవిద్యాలయం కళాశాల ప్రిన్సిపాల్ సూరేపల్లి సుజాత మాట్లాడుతూ 'రాజకీయాల్లో, సమాజంలో అనేక దిగదుడుపు విలువలు ఉన్నాయి. అలాంటివి చూసినప్పుడు పసునూరి కేవలం నాలుగే నాలుగు వాక్యాల్లో పంచ్ పేల్చాడు. మహిళల దుస్థితిని కూడా పసునూరి చాలా పవర్ ఫుల్ గా చెప్పాడు. కులం మీద ఆధిపత్య కులాల దుర్మార్గాలను పంచ్ ల ఎండగట్టాడు' అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ట్రిపుల్ ఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రవణ్ కుమార్, కవి, రచయిత, ఫిల్మ్ మేకర్ వేణు నక్షత్రం, రవుఫ్, దుర్గం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ మాటలతో సీఎం కుర్చీ పరువు పోతోంది

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్




**హైదరాబాద్, డిసెంబర్25 (జనంసాక్షి) :** విలువలతో కూడిన రాజకీయాలు చెయ్యాలి. అలాంటి విలువలు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో లేవని.. రేవంత్ రెడ్డి బూతులతో పోటీపడుతున్నాడని ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి మాటలు చూస్తుంటే ముఖ్యమంత్రి కుర్చీ పరువు పోతుంది. రేవంత్ రెడ్డిలా మేము బూతులు మాట్లాడవచ్చు. కేసీఆర్ మాకు సంస్కారం నేర్పించారు. రియల్ ఎస్టేట్ రంగంలోమొత్తం బ్రోకర్ దందా జరుగుతుంది. కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రా ప్రాంతానికి తరలించుకొని పోతుంటే, జరుగుతున్న అన్యాయంపైన కేసీఆర్ మాట్లాడారు. కృష్ణార్జునులు అయిన కేటీఆర్, హరీష్ రావులనే కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేక పోతున్నారు. రేవంత్ రెడ్డి తీరు మార్చుకోవాలని హితవు పలికారు. కేసీఆర్ హయాంలో తెలంగాణను అభివృద్ధి చేసి చూపించాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అభివృద్ధి కుంటుపడింది. నల్లమల బిడ్డను అని చెప్పుకునే రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి అయిన తరువాత పాలమూరు జిల్లాకు ఏం చేశావో సమాధానం చెప్పు అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కాబోతున్నాడు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో చివరి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాసి పెట్టుకోండి. జేజమ్మ దిగి వచ్చిన బీఆర్ఎస్ పార్టీనీ ఏం చెయ్యలేరని ధీమా వ్యక్తం చేశారు.


# సీఎం భాష మార్చుకోవాలి

- రేవంత్ వ్యాఖ్యలపై గదీశ్వర్ రెడ్డి ఆగ్రహం




**సూర్యాపేట, డిసెంబర్25 (జనంసాక్షి) :** సమైక్యాంధ్రలో మాదిరిగానే జల దోపిడీ మొదలైందని మాజీ మంత్రి గుంటకండ్ల జరగదీశ్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో విచిత్ర పరిస్థితి నెలకొందని, కృష్ణ గోదావరి నీళ్ల దోపిడికి గురవుతూ హక్కులకు భంగం వాటిలోతోందని అన్నారు. ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, అదేందని అడిగిన వారిపై ఎదురుదాడికి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుభవం లేదని కేసీఆర్ ఏదైనా చెబితే పాజిటివ్‌గా తీసుకోకుండా ఎదురుదాడి చేస్తున్నారని జగదీశ్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ లక్ష మందితో సభపెడితే కృష్ణ జలాలపై శాసనసభలో తీర్మానం చేశారని చెప్పారు. బనకచర్లపై కూడా అంతే నిర్లక్ష్యంగా వ్యవహరిం చారని, ఎదిరించి ఉద్యమం చేపడతామంటే దిగి వచ్చారని అన్నారు. కృష్ణా నదికి చంద్రబాబు గండి కొట్టే ప్రయత్నం చేస్తున్నడని, ఇరిగేషన్ మంత్రి అవగాహన లోపంతో, తెలివి తక్కువ తనంతో 40 టీఎంసీలకు ఒప్పుకొని ఉత్తరం రాసిందని చెప్పారు. 90 టీఎంసీల నీటిని మహబూబ్‌నగర్ రంగారెడ్డిలకు అందించేందుకు గతంలో 27 వేల కోట్లు ఖర్చుపెట్టామని, మిగిలిన పది శాతం పనులు పూర్తి చేయకుండా 40 టీఎంసీలకు ఒప్పుకుని మహబూబ్‌నగర్ రంగారెడ్డి జిల్లాలకు అన్యాయం చేసింద్రని జగదీశ్ రెడ్డి అన్నారు. కేసీఆర్ గంటపాటు నీళ్లపై జరుగుతున్న అన్యాయాన్ని వివరించాడని, ఎవరిపై విమర్శ చేయలేదని చెప్పారు. చంద్రబాబు, నరేంద్ర మోడీ రాష్ట్రాన్ని కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నరని ఆరోపించారు. మోడీ, చంద్రబాబులు రేవంత్‌రెడ్డి అవసరమని, ప్రజలకు అవసరం లేదని జగదీశ్‌రెడ్డి అన్నారు. మోదీ, చంద్రబాబుల కోసం ప్రజల గొంతు ఎండబెడతామంటే ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్.. ప్రభుత్వం తోలు తీస్తా అన్నారని, స్ట్రీట్ ఫెలోస్ గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. రేవంత్ గురించి తాము కూడా నోటికొచ్చినట్లు మాట్లాడగలమని, కానీ ఆ భాషను తాము మాట్లాడమని అన్నారు. రేవంత్ రెడ్డిది కంపు నోరని, మురికి కాలువ కంపు కంటే అద్వాన్నమని విమర్శించారు. రేవంత్‌ది ఏ కోశాన కూడా కేసీఆర్ స్థాయి కాదని జగదీశ్‌రెడ్డి అన్నారు. రేవంత్ కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోడని, ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చే మాటలు మాట్లాడుతున్నడని విమర్శించారు. ముఖ్యమంత్రి సోయి తెచ్చుకొని మాట్లాడాలని, సాధారణ ఎన్నికలు వస్తే ప్రజలే రేవంత్ రెడ్డిని బండరాళ్లు కట్టి మున్సిపల్ చెత్త పారేసినట్లు మూసిలో పడవేస్తరని అన్నారు. కేసీఆర్‌కు సమాధానం చెప్పలేక బూతు మాటలు మాట్లాడుతుండని మండిపడ్డారు. కేసీఆర్ ప్రజల్లోకి వస్తుంటే భయం ఎందుకు..? దమ్ముంటే కేసీఆర్ ప్రశ్నకు సమాధానం చెప్పు అని సవాల్ చేశారు. నువ్వు, నీ పోలీసులు అధికారులతో ఎన్ని పన్నాగాలు పన్నినా టీఆర్ఎస్ సైనికులు అద్భుతమైన పోరాటంతో గెలుపొందారని జగదీశ్‌రెడ్డి అన్నారు. 'కేసీఆర్ నీ బండారం బయటపెడతాడని బూతులు మాట్లాడు తున్నవ్.. నువ్వు ఎంత దిగజారినా మేం ఆ స్థాయికి రాము' అని ఎద్దేవా చేశారు. దొంగ రాతలు రాస్తూ కుటుంబాలను ఇబ్బందులు పెడుతున్న మీకు ప్రజల చేతుల్లో శిక్ష పడుతుందని అన్నారు. రేవంత్‌రెడ్డీ కేసీఆర్ ముందు నీ కుప్పి గంతులు మానుకో అని హెచ్చరించారు.

## గ్రేటర్‌లో విలీనాలు...
# హైకోర్టు నోటీసులు




**హైదరాబాద్, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్ట సవరణకు సంబంధించిన వివాదంలో తెలంగాణ హైకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. పలు మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీన చేయడానికి జారీ చేసిన ఆర్డినెన్స్‌ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టి హైకోర్టు.. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. పిటీషన్‌లో ప్రధానంగా తుక్కుగూడ మున్సిపాలిటీని జీహెచ్ఎంసీలో విలీనం చేయడాన్ని సవాల్ చేస్తూ అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పిటీషనర్ అభిప్రాయాలు తీసుకోకుండా మరుసటి చర్యలు తీసుకున్నారన్నది ప్రధాన వాదన. దీనిపై ప్రభుత్వం తరఫున కౌంటర్‌ను దాఖలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది.

# నోటికేదొస్తే అది మాట్లాడకు రేవంత్‌రెడ్డి

- లేకుంటే ప్రజలే నిన్ను మార్చేస్తారు
- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య




**హైదరాబాద్, డిసెంబర్25 (జనంసాక్షి) :** సిఎం రేవంత్ రెడ్డి భాష మార్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హితవు పలికారు. బూతుల పురాణం మాట్లాడడమే సరిపోతుందని, కేసీఆర్ ప్రెస్ మీట్ పెట్టగానే రేవంత్ రెడ్డికి లాగు తడిచి పోయిందన్నారు.. అందుకే నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే వైన్స్ లు బంద్ చేయాలి. రేవంత్ రెడ్డి ఇంట్లో ఉండే బంధువులు మందు తాగడం లేదా అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ ఉన్నంత కాలం దేశంలో కాంగ్రెస్ పార్టీ ఖతం కావడం ఖాయం అన్నారు. రేవంత్ రెడ్డి ఉన్నంత కాలం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఖతం అవుతుందన్నరు. కేటీఆర్ కంటే అందగాడివా..? నువ్వు రేవంత్ రెడ్డీ... మేకపోతులా ఉండే నువ్వు కేటీఆర్ అందం గురించా మాట్లాడేది..? అని ప్రశ్నించారు. హరీష్ రావు ఆరడుగుల బుల్లెట్, హరీష్ రావు గురించా నువ్వు మాట్లాడేది. తెలంగాణ బాపు కేసీఆర్‌ను పట్టుకొని నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నావు. కేటీఆర్‌ను పట్టుకొని నీ అవ్వా అని మాట్లాడతవా. బూతులు తిట్టే వాడు మా ఊర్లో ఒకడు ఉన్నడు, వాడికి నీకు పోటీ పెడతాం. రేవంత్ రెడ్డి భాష చూస్తుంటే సొంత మనవడే భయపడేలా ఉన్నాడని చిరుమర్తి అన్నారు. పిట్టలదొర కంటే హీనంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు. కేసీఆర్‌కు నాలుగున్నర కోట్ల మంది దీవెనలు ఉన్నాయని గుర్తుంచుకో అంటూ హెచ్చరించారు.




# రైతు సమస్యల పరిష్కారంలో అచ్యుత రామయ్యది కీలకపాత్ర

- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు
- అచ్యుత రామయ్యకు 100వ పుట్టినరోజు శుభాకాంక్షలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రైతు సమస్యల పరిష్కారంలో అచ్యుత రామయ్యది కీలక పాత్ర అని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం మాజీ నాయకులు, సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర ఆడిట్ కమిటీ మాజీ సభ్యులు కామ్రేడ్ అన్నె అచ్యుతరామయ్య 100వ పుట్టినరోజు వేడుకలు బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వారి కుటుంబ సభ్యులు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ వేడుకకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు టి. జ్యోతి అధ్యక్షత వహించగా, అచ్యుతరామయ్య మనవడు విశ్వనాథ్‌సాయి నాయకులను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు బొకే అందజేసి మాట్లాడుతూ.. అచ్యుతరామయ్య తన జీవితంలో అత్యధిక భాగం ప్రజా సేవలో, ముఖ్యంగా రైతు సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో రైతుసంఘం నాయకుడిగా, ఆడిట్ కమిటీ సభ్యుడిగా, రాష్ట్రం విడిపోయాక కూడా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని, సిద్ధాంతం పట్ల విశ్వాసం, ఆచరణ నేటి తరానికి ఆదర్శమని, 100 ఏళ్ల వయసులో కూడా పార్టీ అభివృద్ధి కోసం ఆయన పడుతున్న తపన నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగయ్య, టి.సాగర్, పి.ప్రభాకర్, పి.భాస్కర్, ఎండి అబ్బాస్‌తో పాటు, ఆడిట్ కమిటీ కన్వీనర్ కెవిఎస్ఎన్ రాజు, వ్యవసాయ కార్మికసంఘం అఖిల భారత కార్యదర్శి బి వెంకట్, పార్టీ రాష్ట్ర కార్యాలయ సిబ్బంది, వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని పాల్గొని అచ్యుతరామయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. అచ్యుతరామయ్య పెద్ద కుమార్తె వనజ, అల్లుడు చంద్రశేఖర్, రెండో కుమార్తె పుట్టగుండ శారద, మూడవ కుమార్తె ఉమ, అల్లుడు హరి, మనవరాలు సౌమ్యతో పాటు ఇతర బంధుమిత్రులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక దందా చేస్తే కఠిన చర్యలు

- మంత్రి వివేక్ వెంకటస్వామి హెచ్చరిక



**మంచిర్యాల, డిసెంబర్25 (జనంసాక్షి) :** అక్రమంగా ఇసుక దందా చేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి వివేక్ వెంకటస్వామి హెచ్చరించారు. గురువారం ఆయన చెన్నూరు నియోజకవర్గంలో పర్యటించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పలు చర్చ్‌లలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మంచి మద్దతు ఇచ్చారని అన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో దాదాపు అన్ని స్థానాలను కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులు గెలిచారన్నారు. కొన్ని చోట్ల డబ్బు ఆశ చూపి పదవులు దక్కించకున్నారని విమర్శించారు. ఇసుక దందా చేసి అక్రమంగా సంపాదించిన డబ్బులతో కొందరు పంచాయతీ ఎన్నికల్లో గెలుపొం దారని.. వాళ్లది అసలు గెలుపే కాదని అన్నారు. కొందరు కాంగ్రెస్ నాయకులు బయటి వాళ్లకు సహకరిం చారని.. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అంతర్జాతీయ సైబర్ క్రైమ్ ముఠా గుట్టురట్టు

**అమరావతి, డిసెంబర్ 25 (జనంసాక్షి) :** అంతర్జాతీయ సైబర్ క్రైమ్ గ్యాంగ్ ముఠా కేసులో ఏపీ సీఐడీ కీలక పురోగతి సాధించింది. కంబోడియా నుంచి సైబర్ క్రైమ్ నేరాలకు పాల్పడిన వారిని గుర్తించి 1400 సిమ్ కార్డ్స్ ను స్వాధీనం చేసుకున్నారు. డైరెక్టరేట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్ సహకారంతో భారీ క్రైమ్ నెట్ వర్క్ ను ఏపీ సీఐడీ ఛేదించింది. అయితే, వియత్నాం దేశానికి చెందిన హో హుడే యువకుడిని వెస్ట్ బెంగాల్ లో సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. సైబర్ క్రైమ్ నేరాలకు వినియోగిస్తున్న 1400 సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. కంబోడియా నుంచి వైజాగ్, వెస్ట్ బెంగాల్, ఒరిస్సా కేంద్రంగా సైబర్ క్రైమ్ నేరాలకు సిమ్ బాక్స్ లు ఆపరేట్ చేస్తున్నారు నేరగాళ్లు. ఇక, సిమ్ బాక్స్ ల ద్వారా సైబర్ క్రైమ్ నేరాలకు పాల్పడుతున్న భారీ నెట్ వర్క్ ను సీఐడీ గుర్తించింది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370